
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:172 హైదరాబాద్, మంగళవారం, 7 జనవరి 2025 పేజీలు: 12 వెల: 1.00



## చర్లపల్లి టెర్మినల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

హైదరాబాద్: చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. సాంకేతికత, అత్యాధునిక సౌకర్యాలతో రూ.413 కోట్లతో దీన్ని నిర్మించారు. కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి , బండి సంజయ్‌హాజరయ్యారు. గత ఏడాది డిసెంబరు 28న ఈ టెర్మినల్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరిగాయి. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో ఆ కార్యక్రమం వాయిదా పడింది.

కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్లకు పైగా పరిధి విస్తరించిందని చెప్పారు. జమ్మూ కశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయని పేర్కొన్నారు.

దశాబ్ద కాలంలో రైల్వే కొత్త రూపు సంతరించుకుంది

“ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. రైల్వే రంగంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఆధునికీకరణతో పాటు ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరుస్తున్నాం. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వంటి హైస్పీడ్ రైళ్లు పరుగులు పెడుతున్నాయి. వీటిలో స్లీపర్ వంటి సౌకర్యాలను కల్పించనున్నాం. కొత్త రైల్వే ట్రాక్‌లతో పాటు అండర్ బ్రిడ్జి నిర్మాణాలు వేగవంతం చేస్తున్నాం. చర్లపల్లి టెర్మినల్ ద్వారా సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుంది. దేశవ్యాప్తంగా హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. దేశంలో 35 శాతం విద్యుదీకరణ పూర్తయింది. వందేభారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు తెచ్చాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్త రూపు సంతరించుకుంది. రైల్వేల ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది.” అని మోదీ చెప్పారు.

కేంద్రం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుంది: సీఎం రేవంత్‌రెడ్డి

చర్లపల్లి టెర్మినల్ ప్రారంభించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రానికి డ్రైపోర్టు ఇవ్వాలని, ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. మెట్రో రైలు విస్తరణకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## ఆరాంఘర్- జూపార్క్ పైవంతెనను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: ఆరాంఘర్- జూపార్కు పైవంతెనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. నగరం నుంచి బెంగళూరు హైవేకు ఉన్న ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు జూపార్కు నుంచి ఆరాంఘర్ వరకు 4.08 కిలోమీటర్ల పొడవునా దాదాపు రూ.800 కోట్లతో ఈ పైవంతెనను బల్దియా నిర్మించింది. గతేడాది డిసెంబరులో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేసినా కొన్ని కారణాల వల్ల నిలిచిపోయింది. దీంతో కొన్ని రోజుల క్రితం ‘ఈనాడు’లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఫ్లైఓవర్ ప్రారంభానికి ముందుకొచ్చింది.

హైదరాబాద్‌లో రోజురోజుకూ ట్రాఫిక్ రద్దీ పెరుగుతోంది. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో వాహనదారులు తీవ్రఇబ్బంది పడటమే కాకుండా కోట్లాది రూపాయల ఇంధనం, విలువైన సమయం వృథా అవుతోంది. నగరంలోని ముఖ్యప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు జీహెచ్ఎంసీ వ్యూహాత్మకరహదారుల అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా పైవంతెనలు, ఆర్వోబీలను నిర్మిస్తూ ట్రాఫిక్ ఇక్కట్లను దూరంచేస్తోంది. ఎస్ఆర్‌డీపీలోలో భాగంగా సుమారు రూ.800 కోట్లతో చేపట్టిన జూపార్క్- ఆరాంఘర్ పైవంతెన పీవీ ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్ తర్వాత నగరంలో రెండో అతిపెద్ద వంతెన.

## ప్రశాంత్ కిషోర్‌కు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ

పాట్నా: జన్ సురాజ్ చీఫ్ ప్రశాంత్ కిషోర్‌కు పాట్నా సివిల్ కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించింది. దీనికి ముందు కోర్టు బెయిలు మంజూరు చేసినప్పటికీ ష్యూరిటీ బాండ్ ఇచ్చేందుకు ఆయన నిరాకరించారు. దీంతో ఆయనను జ్యుడిషియల్ కస్టడీలోకి



తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) పరీక్షలు రద్దు చేయాలనే డిమాండ్‌పై పీకే చేపట్టిన నిరాహార దీక్షను పాట్నా పోలీసులు సోమవారం తెల్లవారుజామున భగ్నం చేశారు. ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదైనందున అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరిచారు.

కోర్టు తనకు బెయిలు మంజూరు చేసినప్పటికీ, ఎలాంటి తప్పిదాలు చేయరాదని ఆ ఆదేశాల్లో రాసి ఉందని, దీంతో బెయిల్ ఆర్డర్‌ను తోసిపుచ్చానని, జైలుకు వెళ్లేందుకు అంగీకరించానని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. “ఉదయం 5 నుంచి 11 గంటల వరకూ నన్ను పోలీసు వ్యానులోనే ఉంచి వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లారు. పదేపదే అడిగినప్పటికీ ఎక్కడికి తీసుకువెళ్తున్నారో చెప్పలేదు. ఫత్వా కమ్యూనిటీ సెంటర్‌కు తీసుకువెళ్లారు. వైద్యపరీక్షలు చేయించి వైద్యుల నుంచి సర్టిఫికెట్ తీసుకోవాలని అనుకున్నారు. నేనేమీ నేరపూరిత చర్యలకు పాల్పడలేదు. అందుకే వైద్య పరీక్షలకు నిరాకరించాను. ఈ విషయాన్నే డాక్టర్లకు చెప్పాను. వైద్యులకు పోలీసులు నచ్చచెప్పేందుకు ప్రయత్నించారు. అయితే చట్టవిరుద్ధమైన సర్టిఫికెట్ ఇచ్చేందుకు వైద్యులు నిరాకరించారు. మెడికల్ టెస్టుకు నిరాకరించడంతో నా స్టేట్‌మెంట్‌ను వాళ్లు రికార్డు చేసుకున్నారు” అని ప్రశాంత్ కిషోర్ తెలిపారు.

నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు

దీనికి ముందు, గాంధీమైదాన్‌లో సోమవారం ఉదయం నాటకీయ పరిణామాల మధ్య ప్రశాంత్ కిషోర్‌ను పాట్నా పోలీసులు అరెస్టు చేశారు. ఆంక్షలున్న ప్రదేశంలో ప్రదర్శనలకు అనుమతి లేనందునే కిషోర్‌ను, ఆయన మద్దతుదారులను దీక్షా స్థలి నుంచి తరలించినట్టు పోలీసులు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ పరీక్షలు రద్దు చేయాలనే డిమాండ్‌పై జనవరి 2 నుంచి జన్ కిషోర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. కిషోర్ దీక్షా శిబిరం నుంచి తొలగించేటప్పుడు ఆయనపై చేయి చేసుకున్నారని, కొట్టారని ఆయన మద్దతుదారులు చేసిన ఆరోపణను జిల్లా మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ సింగ్ తోసిపుచ్చారు. భద్రతా సిబ్బంది ఆయనపై చేయి చేసుకోలేదని, ఆయనను అరెస్టు చేయకుండా అడ్డుపడిన మద్దతుదారులను నిరసన స్థలి నుంచి ఖాళీ చేయించారని చెప్పారు. ఈ సందర్భంగా 43 మంది మద్దతుదారులను అరెస్టు చేసి మూడు ట్రాక్టర్లతో సహా 15 వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. బీపీఎస్సీ పరీక్షల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు ముందుందని, ఎవరైనా తమ వాదనలు చెప్పుకోవాలని అనుకుంటే అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని అన్నారు

## దేశంలో 3 హెచ్‌ఎంపీవీ కేసులు.. బెంగళూరు తర్వాత..

చైనాలో వ్యాప్తి చెందుతున్న వైరస్ కేసులు భారతదేశంలో ఇప్పటివరకు మూడు నమోదయ్యాయి. కర్ణాటకలో ఇద్దరు చిన్నారుల్లో హెచ్‌ఎంపీవీ ఇన్‌ఫెక్షన్ ఉన్నట్లు ఐసీఎంఆర్ గుర్తించిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇది కాకుండా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 2 నెలల చిన్నారికి కూడా ఈ వ్యాధి సోకింది. ఎనిమిది నెలల పసికందును జనవరి 3న బాప్టిస్ట్ ఆసుపత్రిలో చేర్చారు. ఆ తర్వాత పరీక్షల్లో చిన్నారికి %ఎవీూఎ% సోకినట్లు తేలింది. ప్రస్తుతం ఆ చిన్నారి ఆరోగ్యం మెరుగైందని చెబుతున్నారు. రోగులిద్దరూ అంతర్జాతీయ ప్రయాణం ఏమి చేయలేదని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.



పిల్లలిద్దరూ రొటీన్ చెకప్ కోసం ఆసుపత్రికి వచ్చారు. పరీక్షలు చేయగా, రిపోర్ట్ పాజిటివ్ వచ్చింది. చిన్నారుల శాంపిల్స్‌ను ప్రైవేట్ ఆస్పత్రికి పంపించామని కర్ణాటక ఆరోగ్య శాఖ ప్రకటించినా ప్రభుత్వ ల్యాబ్‌లో పరీక్షలు జరగలేదు. ద్వారా ఇన్ఫ్లుఎంజా వంటి వ్యాధులు, శ్వాసకోశ వ్యాధుల కోసం భారతదేశం బలమైన నిఘా వ్యవస్థను కలిగి ఉందని ప్రభుత్వం తెలిపింది. రెండు ఏజెన్సీల డేటా ఇన్ఫ్లుఎంజా, శ్వాసకోశ కేసులలో ఎలాంటి అసాధారణ పెరుగుదల నమోదు కాలేదు. ఈ నేపథ్యంలో పరీక్షలను నిర్వహించే ల్యాబ్‌ల సంఖ్యను పెంచుతుంది. ఇది కాకుండా %ఎవీూఎ% కేసులపై నిఘాను కూడా పెంచారు.

వైరస్ పట్ల అప్రమత్తం..


అయితే ప్రస్తుతం చైనాలో వ్యాపిస్తున్న %ఎవీూఎ% అదే జాతి ఇదేనా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. మరోవైపు మహారాష్ట్ర ప్రభుత్వం కూడా హెచ్చరికలు జారీ చేసింది. %ఎవీూఎ%కి సంబంధించి ఆరోగ్య శాఖ ఒక సలహా జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనేది ఇప్పుడు తెలుసుకుందాం. ఈ క్రమంలో %ఎవీూఎ% సంక్రమణ ఇప్పటికే భారతదేశంతో సహా అనేక దేశాలలో వ్యాపిస్తోందని, వివిధ దేశాలలో సంబంధిత శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదయ్యాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా వైరస్ వ్యాధిగ్రస్తుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

వైరస్ విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలు

1. తుమ్మేటప్పుడు, దగ్గుతున్నప్పుడు రుమాలు, గుడ్డ ఉపయోగించడం
2. దగ్గు, జలుబుతో బాధపడేవారు బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలి
3. ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్ ఉపయోగించండి
4. కరచాలనం చేయకూడదు
5. ఒకే రుమాలను అనేక మంది ఉపయోగించవద్దు
6. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం ఆపండి
7. ఇన్ఫెక్షన్ వస్తే సొంతంగా మందులు తీసుకోవాలి

## ఢిల్లీ ఓటర్ల తుది జాబితాను విడుదల చేసిన ఈసీ

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఓటర్ల తుది జాబితా)ను ఢిల్లీ ఎన్నికల కమిషన్ సోమవారంనాడు విడుదల చేసింది. అప్‌డేట్ చేసిన జాబితా ప్రకారం దేశ రాజధానిలో 1,55,24,858 మంది రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు. వీరిలో 84,49,645 మంది పురుష ఓటర్లు, 71,73,952 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఓటర్ల జాబిజాలో లేనివారు 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లేదని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఎంత మంది కొత్త ఓటర్లను చేర్చారు, ఎంతమంది పేర్లను తొలగించారనే వివరాలు తాజా ఓటర్ల తాబితాలో ఈసీ పొందుపరిచింది.



కాగా, మాజీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల పోటీ చేస్తున్న అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున ఓటర్లను తొలిగించారని ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ చేసిన ఆరోపణలను న్యూఢిల్లీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్ గత శనివారంనాడు తోసిపుచ్చారు. ఓట్ల తొలగింపును కోరిన అప్లికెంట్ల వివరాలను డీఈఓ ఇవ్వలేదని, ఉద్దేశపూర్వకంగానే ఓటర్ల పేర్లను డీఈఓ తొలగించారని ఎంపీ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని చెప్పారు. ఎన్నికల జాబితా నుంచి పేర్లు తొలగించడం పూర్తిగా ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారమే ఉంటుందని తెలిపారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరిలో జరగాల్సి ఉన్నాయి. అయితే ఇంతవరకూ ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించలేదు. ఢిల్లీలో వరుసగా 15 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేదు. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు ఆప్ 62 సీట్లు గెలుచుకోగా, బీజేపీ 8 సీట్లు దక్కించుకుంది.

# భారత్ లో తగ్గిన పేదరికం...

భారత్ అభివృద్ధి చెందుతున్న భారత్ కాదు.. ఇప్పుడు అభివృద్ధి చెందిన భారత్. కొన్నేళ్లపాటు భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగానే గుర్తింపు పొందింది. గతంలో ఎన్‌సీఏఈఆర్ ఓ నివేదిక విడుదల చేసింది. తాజాగా ఎస్‌బీఐ కూడా ఈమేరకు నివేదిక సమర్పించింది.దశాబ్దాల కాలంలో భారత్ పేద దేశంగా గుర్తింపు పొందింది. ఇప్పటికీ పిల్లలు భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగానే పరిగణిస్తున్నారు. నాలుగేళ క్రితం ప్రపంచాన్ని వణికించిన కరోనా కారణంగా చాలా మంది జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ ఇండియాఇర్వహించిన సర్వేలో భారత్‌లో పేదరికం గణనీయంగా తగ్గిపోయింది. మేరకు నివేదిక తాజాగాడుదల చేసింది. 2024లో దేశంలో పేదరిక రేటు 5 శాతం కంటే దిగువకు పడిపోవడంతో, ఎస్‌బిఐ అధ్యయనం కూడా దేశంలో తీవ్రమైన పేదరికం కనిష్టస్థాయికి తగ్గినట్లు స్పష్టం చేసింది. ఇది "సమగ్ర స్థాయిలో" భారతదేశంలో పేదరికం రేట్లు ఇప్పుడు 4-4.5 శాతం పరిధిలో ఉండవచ్చు. భావిస్తున్నాం. దీంతో దాదాపు తీవ్రమైన పేదరికం అత్యల్ప స్థాయిలో ఉంది అని అధ్యయనం పేర్కొంది.కుటుంబాల వినిమయ వ్యయం సర్వే (హెచ్‌సిఇఎస్) నివేదిక ఆధారంగా గత కొన్నేళ్లలో గ్రామీణ, పట్టణ పేదరిక స్థాయిలలో గణనీయమైన తేడాలు వచ్చాయని ఎస్‌బిఐ సర్వే హైలెట్ చేసింది. సర్వే ప్రకార గ్రామీణ పేదరికం 2024 ఆర్థిక సంవత్సరంలో 4.86 శాతంగా అంచనా వేయగా, ఇది 2023 ఆర్థిక సంవత్సరంలో 7.2 శాతంగా, 2012 ఆర్థిక సంవత్సరంలో 25.7 శాతం కంటే గణనీయంగా తగ్గింది. గడిచిన 12 ఏళ్ల క్రితం భారత్‌లో పేదరికం 21.2 శాతంగా ఉందని.. అది 2022?24 నాటిక ఏకంగా 12.7 శాతం మేర పడిపోయి 4.86 శాతానికి తగ్గినట్లు తెలిపింది. 2022? 24 లో దేశంలో పేదరికం 4.86 శాతంగా నమోదైనట్లు తెలిపింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వే ప్రకారం.. ఈ వేవ్ 3 సహా వేవ్ 1, వేవ్ 2 సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు సర్వే తెలిపింది. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం దేశంలో 2004?05 మధ్య పేదరికం 38.6 శాతంగా ఉంది. ఇక 2011? 12 నాటికి అది 21.2 శాతానికి పడిపోయింది. తర్వాత పలు సవాళ్లు ఎదురయ్యాయి. కోవిడ్ విజృంభించడం, ప్రజల జీవన విధానంపై ప్రభావం చూపింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా గ్రామీణ వ్యసాయంపై కరోనా ప్రభావంత అంతగా లేదు. దీంతో పేదరిక 2022?24 నాటికి 4.86 శాతానికి తగ్గిందని వెల్లడించింది.ఇక ఇటీవల నీతి ఆయోగ్ నిర్వహించిన సర్వే కూడా దేశంలో పేదరికం 5 శాతం తగ్గినట్లు తెలిపింది. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ నిర్వహించిన వినియోగదారు వ్యయ సర్వే తెలిపింది. పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుందని పేర్కొంది. పట్టణ గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా మారుతున్నాయని పేర్కొంది. ఇండియా హ్యూమన్ డెవలప్‌మెంట్ సర్వే (ఐహెచ్‌డీఎస్) ఇటీవల పూర్తి చేసిన వేవ్ 3 సహా వేవ్ 1, వేవ్ 2 సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు సర్వే తెలిపింది. ఐహెచ్‌డీఎస్ నివేదిక ప్రకారం దేశంలో 2004- 05 మధ్య పేదరికం 38.6 శాతంగా ఉంది. అది 2011- 12 వచ్చే నాటికి 21.2 శాతానికి పడిపోయింది. ఆ తర్వాత పలు సవాళు ఎదురయ్యాయి. కోవిడ్ మహమ్మారి విజృంభించి ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపింది. అయితే అలాంటి సవాళు ఎదురైనా 2011-12 నుంచి చూసుకుంటే 2022- 24 వచ్చే నాటికి దేశంలో పేదరికం 8.5 శాతానికి పరిమితమైనట్లు నివేదిక తెలిపింది.అలాగే నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీసుల లెక్కల ప్రకారం కుటుంబ వినియోగ ఖర్చు 2011?12తో పోలిస్తే దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాల్లో రూ.447గా నిర్ణయించగా, పట్టణ ప్రాంతాల్లో రూ.579గా నిర్ణయించారు. 2004?05 మధ్య ఈ రేఖను రాష్ట్రాల వారీగా మార్చారు. 2011?12 నాటి ప్రణాళిక సంఘం ఈ విలువను రూ.860, రూ.1000 గా మార్చింది.గ్రామీణ పేదరికం తగ్గడానికి ఎస్‌బీఐ కొన్ని కారణాలను తెలిపింది. పేదలకు ప్రభుత్వం మద్దతు తెలిపింది. అదే విధంగా డీబీటీ, ప్రభుత్వ మద్దతు ధరల్లో మార్పు, మౌలిక సదుపాయాలు, జీవనోపాధి, రైతుల ఆదాయం పెంచడం వంటి కారణాలతో గ్రామీణ పేదరికం తగ్గినట్లు వివరించింది. ప్రభుత్వాలు కూడా పేదలకు సంక్షేమం కోసం పని చేస్తుండడం, విరివిగా రుణాలు అందిస్తుండడం కారణంగా కూడా పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని వెల్లడించింది. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ నిర్వహించిన వినియోగదారు వ్యయ సర్వే తెలిపింది. పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుందని పేర్కొంది. పట్టణ గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా మారుతున్నాయని పేర్కొంది. అలాగే నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీసుల లెక్కల ప్రకారం కుటుంబ వినియోగ ఖర్చు 2011-12తో పోలిస్తే దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాల్లో రూ.447గా నిర్ణయించగా, పట్టణ ప్రాంతాల్లో రూ.579గా నిర్ణయించారు. 2004-05 మధ్య ఈ రేఖను రాష్ట్రాల వారీగా మార్చారు. 2011-12 నాటి ప్రణాళిక సంఘం ఈ విలువను రూ.860, రూ.1000 గా మార్చింది. మరో వైపు దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని.. అటువంటి గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు విస్మరించాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని.. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఎక్కువయ్యాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిందని ప్రధాని వాపోయారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉన్నదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు.దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశాభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు.

# దేశంలో రైల్వే స్టేషన్ల రూపురేఖలు మారిపోయాయి కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్ జనవరి 6^నేను కార్పొరేటర్ గా వున్నప్పుడు పార్టీ వేరైనా మా అన్న మంత్రి శ్రీధర్ బాబు నాకు ఎంతో సహకరించారు. పార్టీ వేరు కాబట్టి పొగిడితే ఇబ్బంది వస్తదేమోనని ఆగుతున్నానని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్ స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడారు. ఇక ఈ కార్యక్రమానికి వస్తే

సరిగ్గా పదేళ్ల క్రితం ఏ రైల్వే స్టేషన్ గుర్తుకొచ్చినా కంపు కొట్టే టాయిలెట్లు, అశుద్ధంతో నిండిపోయిన రైల్వే ట్రాక్ లు, కనీస సౌకర్యాల్లేక ఇబ్బంది పడుతున్న జనం, ఎప్పుడు ట్రైన్ వస్తుందో తెలియక టెన్షన్ పడుతున్న ప్రయాణీకులే కన్పించే వాళ్లు. వందేళ్ల నాటి రైల్వే స్టేషన్లు కూడా కనీస అభివృద్ధికి నోచుకోక, కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణం లేక బ్రిటీష్ కాలం, నిజాం కాలం నాటి రైల్వే స్టేషన్లన్నీ శిథిలావస్థలో కన్పించేవి.

కానీ మన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పుణ్యమా? అని దేశంలో రైల్వే స్టేషన్ల, రైల్వేల రూపురేఖలే మారిపోయినయ్. ముఖ్యంగా తెలంగాణలో రైల్వే లేన్ల నిర్మానం, రైల్వే స్టేషన్ల రూపురేఖలే మరుతున్నయ్. గత పదేళ్లలోనే ఏకంగా 32 వేల కోట్ల రూపాయలకు పైగా తెలంగాణలోని రైల్వేల అభివృద్ధికి ఖర్చు చేశారు. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 5 వేల 336 వేల కోట్లు తెలంగాణలో రైల్వేలకు కేటాయించారు. రాష్ట్ర చరిత్రలో బహుశా ఇంత పెద్ద మొత్తంలో నిధులను కూడా ఎన్నడూ కేటాయించలేదు. దటీజ్ మోదీ. మొన్నా మధ్య సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను చూసి ఆశ్చర్యపోయా. 720 కోట్లతో సికింద్రాబాద్ స్టేషన్ ను వరల్డ్ క్లాస్ సేవలందించేలా అద్భుతంగా నిర్మిస్తున్నరు. అట్లాగే 350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ రూపు రేఖలు మారుస్తున్నరు.

ఇవే గాకుండా అమృత్ భారత్, పథకం కింద రాష్ట్రంలోని దాదాపు 40 రైల్వే రైల్వే స్టేషన్లను దాదాపు 2 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నరు. మా కరీంనగర్ రైల్వే స్టేషన్ కు వెళితే ఆ స్టేషన్ రూపురేఖలే మారిపోయినయ్. అద్భుతంగా ఆధునీకరిస్తున్నరు. అట్లాగే మన రాష్ట్రం నుండే 5 వందే భారత్ ట్రెయిన్లు నడుస్తున్నయ్. ఈ ట్రైన్లలో వెళ్లే వారు తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు వెళుతూ, అద్భుతమైన సౌకర్యాలను ఆస్వాదిస్తున్నారు.

ఇయాళ మన వందేభారత్ ట్రెయిన్లను చూసి ఇట్లాంటి వరల్డ్ క్లాస్ స్థాయి రైల్వే స్టేషన్లను చూసి ఔరా శభాష్ అంటూ మాట్లాడుకునే పరిస్థితి వచ్చిందంటే అది మోదీ చలువే.

చర్లపల్లి టెర్మినల్ కోసం ఎన్వీ ఎస్ ఎస్ ప్రభాకర్ చేసిన కృషి గుర్తుకొస్తోంది.

హైదరాబాద్ లో రోజు రోజుకూ పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీ, గూడ్స్ ట్రైన్ల రద్దీ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్లపల్లిలో నూతన రైల్వే టెర్మినల్ సేవలు అందు బాటులోకి తీసుకువస్తుండటం చాలా ఆనందంగా ఉంది. ఈ రైల్వే స్టేషన్ నిర్మాణాన్ని, అందిస్తున్న సేవలను చూస్తుంటే ఎయిర్ పోర్ట్ సేవలను తలపిస్తోంది. దాదాపు 430 కోట్ల రూపాయల తో నిర్మించిన ఈ రైల్వే టెర్మినల్ అద్భుతంగా ఉంది. నాకు తెలిసి స్వాతంత్ర్యం వచ్చాక తెలంగాణలో కొత్తగా నిర్మించిన మొట్టమొదటి రైల్వే టెర్మినల్ కూడా ఇదేనేమో.

ఈ చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మందికి పైగా ప్రయాణికులకు ట్రాఫిక్ భారం తగ్గే అవకాశముంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఈ కొత్త టెర్మినల్ రాక తో సికింద్రబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్ లపై ఒత్తిడి చాలా మేరకు తగ్గనుంది. బాగుంది. ఈ టెర్మినల్ లో ప్రయాణికుల కోసం అత్యాధునిక సేవలతో నిర్మించిన ఏసీ వెయిటింగ్ హాళ్లు, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లను చూస్తుంటే ముచ్చటేస్తోంది.

ఇవన్నీ ఎందుకంటే, ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితేనే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడతుంది. అమెరికాలాంటి దేశంలో కూడా మొదట ఈ మూడు రంగాలను అభివృద్ధి చేసిన తరువాతే ఆ దేశం ఆర్థికంగా పరుగులు పెట్టి అగ్రదేశంగా మారింది. దురుదృష్టమేందంటే. ఈ మూడు రంగాలు గతంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైనయ్. బీజేపీ తొలిసారి అధికారంలోకి వచ్చాక వాజ్ పేయి ఆధ్వర్యంలో స్వర్ణ చతుర్భుజీ పేరుతో జాతీయ రహదారుల విస్తరణకు శ్రీకారం చుడితే మన ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో రోడ్లు, రైల్వే, ఏవియేషన్ రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టి మౌలిక సదుపాయలు కల్పించేందుకు అత్యధిక నిధులను ఖర్చు చేస్తూ అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తున్నారరని అన్నారు.

# బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతు రుణ మాఫి వుందా:మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ జనవరి 6తెలంగాణ ప్రభుత్వం 4 వ తేది జరిగిన క్యాబినెట్ లో తెలంగాణ రైతులకు ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా భూమిలేని పేదలకు 12 వేలు జనవరి 26 నుండి అమలు చేయాలని నిర్ణయించింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రాధాన్యత ఉన్న పథకాలు కల్పిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

సోమవారం అయన హుస్నాబాద్ లో మీడియాతో మాట్లాడారు.



మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం. ఇప్పటి వరకు 125 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 కీ గ్యాస్ అందిస్తున్నాం. లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేశాం.40 శాతం డైట్ చార్జీలు పెంచాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. నిన్న రైతు భరోసా ఇస్తామని ప్రకటించాం దానిని 12 వేలకు పెంచాం. భూమి లేని పేదలకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వాలని నిర్ణయించాం. 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తాం. బీజేపీ,బి ఆర్ఎస్ కలిసి ఒకే ఎజెండా తో రాజకీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి. రైతు సంఘం నాయకుడు దల్జీర్ సింగ్ 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు మీ నిర్వహకం వల్లే కదా, రైతు వ్యతిరేక చట్టాలు తెస్తున్నారు. మీరు పాలిస్తున్న రాష్ట్రాల్లో సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నారా.? 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశారా. గత ప్రభుత్వం 40 వేల కోట్ల బకాయిలు పెండింగ్ లో పెట్టడం పెట్టింది. మీరు రైతులకు మద్దతు ధర ఇస్తామన్నారు.

రైతులకు పెన్షన్ ఇస్తామన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్, కేటీఆర్ ఒకే స్వరం తో మాట్లాడుతున్నారు. పిఎం కిసాన్ సమ్మాన్ యోజన కింద అప్లై మళ్ళీ చేసు కోవాలా. రైతులకు అవమనిస్తుంది మిరా. మేమా? ఐటీ కడుతున్న వాళ్ళకి లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు కిసాన్ సమ్మాన్ మీరు ఇవ్వడం లేదు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇస్తామన్న ప్రతి హామీ అమలు చేశాం.

ఆర్థిక పరిస్థితుల పై అనేక సందర్భాల్లో శ్వేత పత్రం అడిగాం అప్పుడు ఏనాడు చెప్పలేదు. పైన పటారం లోనా లోటారం అన్న విధంగా వ్యవహరించారు. మీరు ఇచ్చిన హామీల పై ఒకసారి సమీక్ష చేసుకోండి మేము చర్చకు సిద్ధం ప్రభుత్వాన్ని బదనం చేయడానికి చూస్తున్నారని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుంది. గల్ఫ్ బాధితులకు చరిత్రలో మొదటి సారి 5 లక్షలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల విషయంలో పక్షపాత ప్రభుత్వమే. మేము మాట తప్పమా లేదా ప్రజలు నిర్ణయిస్తారు. గుట్టలకు రోడ్లు రాళ్ళు వ్యవసాయ యోగ్యం లేని భూములకు రైతు భరోసా ఇవ్వాలని చెప్తుందా బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చెప్పాలి. వ్యవసాయ యోగ్యమైన భూమికి సంవత్సరానికి 12 వేలు ఇస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం యూపీఏ ప్రభుత్వంలో 72 వేల కోట్ల రుణమాఫీ చేశాం నరేంద్ర మోడీ డ్రెస్సింగ్ మీద తప్ప దేశం కోసం ఏం నిర్ణయం తీసుకున్నారు. బీజేపీ ప్రభుత్వం కి రైతుల మీద ప్రేముంటే మేము ఇస్తున్న రైతు భరోసా కి మీరు 12 వేలు జమ చేయండి. తెలంగాణ నూతన రాష్ట్రం తెలంగాణ ప్రయోజనాలకు ఏం చేస్తారో చెప్పండి. రైతుల సంక్షేమానికి సంబంధించి అన్ని కార్యక్రమాలు తీసుకుంటాం.

మేము రైతుల కోసం చేస్తున్న సన్న వడ్లకు 500 బోనస్ భూమి లేని పేదలకు 12 వేలు రైతు రుణమాఫీ మీరు పాలిస్తున్న రాష్ట్రాల్లో ఎక్కడైనా అమలు చేశారా అని అన్నారు.

# డయాలిసిస్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్ జనవరి 6పేద ప్రజలకై కోటి రూపాయల ఖర్చుతో అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఎంసిహెచ్ కాలనీలో నూతన డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు డయాలసిస్ తో ఎంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించి ఈ సెంటర్ ను ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక రోజులో 20 మంది పేషెంట్స్ కు ఇక్కడ ట్రీట్మెంట్ చేయడం జరుగుతుందని అలాగే ఒక ఐరన్ ఇంజక్షన్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పేద ప్రజలు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నా లేకున్నా ఇక్కడకు వచ్చి మెరుగైన వైద్యాన్ని అందుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంబర్పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నేతలు

సంగారెడ్డి జనవరి 6 పాడి కౌశిక్ రెడ్డి కి నోటీసులు జారి చేస్తారనే నేపథ్యంలో కౌశిక్ రెడ్డి తనకు మద్దతుగా హుజూరాబాద్ కు చెందిన 19 మంది బిఆర్ఎస్ నాయకులు పిలిపించుకున్నారు. గచ్చిబౌలి లోని రియో - ఓయో హోటల్ లో బసచేసిన నాయకులను పోలీసులు అదుపులో తీసుకొని కొల్లూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు హుజూరాబాద్ నియోజక వర్గం చెందిన 19 మంది బిఆర్ఎస్ నాయకులు . కొల్లూరు పోలీస్ ల అదుపులో వున్నారు.

# నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

**కూటమి ప్రభుత్వం వచ్చాక 19 ఆర్టీసీ బస్సులను తీసుకొచ్చాం**

ఎమ్మిగనూరు జనవరి 6ఎమ్మిగనూరు పట్టణంలో గత ప్రభుత్వం ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోకు ఒక బస్సు కాదు.. ఒక టైరు కూడా తీసుకొచ్చిన పాపాన పోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రయాణికులకు ఇబ్బందికరంగా లేకుండా 6 నెలలలో నాలుగు సార్లు 19 కొత్త ఆర్టీసీ బస్సులను తీసుకొచ్చామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో 2 కొత్త బస్సులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా కూటమి ప్రభుత్వం త్వరలోనే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ప్రతి రహదారిలో బస్సులను తిరుగుతాయని స్పష్టం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ అమర్నాథ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ కేసులో ఇద్దరు అరెస్ట్

మేడ్చల్ జనవరి 6సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ కేసులోబీహార్‌కు చెందిన నంద కిశోర్, గోవింద్ కుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారుసీఎంఆర్ కాలేజీ చైర్మన్ చామకూర గోపాల్‌రెడ్డి పై కేసు నమోదు చేశారు. అమ్మాయిల హాస్టల్లోని బాత్రూమ్‌లలో తొంగి చూసినట్లు గుర్తించారు. దురుద్దేశపూర్వకంగా అమ్మాయిల బాత్రూమ్‌లలో కిశోర్, గోవింద్ ఈ నీచ పనికి పాల్పడ్డారు. ఈ క్రమంలో కిశోర్, గోవింద్‌తో పాటు ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు, కాలేజీ డైరెక్టర్ మాదిరెడ్డి జంగారెడ్డి, ప్రిన్సిపల్ అనంతనారాయణ, వార్డెన్ ప్రీతిరెడ్డి, క్యాంపస్ వార్డెన్ ధనలక్ష్మి పై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యార్థినులను ఉద్దేశించి కిశోర్, గోవింద్ అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో, విద్యార్థినుల ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించు కోకుండా వదిలిపెట్టింది. దీంతో, విద్యార్థినుల ఆందోళనలను పట్టించుకోనందుకు వారి పై కేసులు నమోదు చేశారు. విద్యార్థినుల వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించినందుకు యాజమాన్యంపై కేసులు పెట్టారు. కాగా ఈనెల 2వ తేదీన హాస్టల్ బాత్ రూమ్‌లలో సీక్రెట్ కెమెరాలు అమర్చినట్లు ఆరోపణలతో విద్యార్థినులు ఆందోళనకు దిగారు. తాము స్నానం చేస్తుండగా వీడియోలు రికార్డ్ చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. తమ ప్రైవసీ పై దాడి జరిగిందని ఆరోపిస్తూ, నిందితులను కఠినంగా శిక్షించాలని విద్యార్థినులు డిమాండ్ చేశారు. ఈ ఘటనకు కారకులను కఠినంగా శిక్షించాలని వారు తెలిపారు. విద్యార్థినులు ఆందోళన నేపథ్యంలో కాలేజ్ హాస్టల్ ఘటనలో వార్డెన్ ప్రీతి రెడ్డిని యాజమాన్యం సస్పెండ్ చేసింది.

# వైఎస్ఆర్సిపిలో పదవులు వరించిన వారికి సత్కారం

బద్వేలు జనవరి 6 వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధికార ప్రతినిధిగా బిజివేముల రామ సుబ్బారెడ్డి , జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా రమేష్ బాబు నియమితులైన సందర్భంగా బద్వేలు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నందు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలవాతో సత్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ వివిధ హోదాలలో నియమించి నందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# 18 కోట్లతో హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ అభివృద్ధికి శంఖు స్థాపన

హుస్నాబాద్ జనవరి 6: ,హుస్నాబాద్ మున్సిపాలిటీ లో భారీగా సీసీ రోడ్లు ,మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన భవిష్యత్ ప్రణాళికలను దృష్టిలో పెట్టుకొని హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో ముందుంచుతావ్యవసాయ రైతు సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యంజనవరి 26 నుండి పెరిగిన రైతు భరోసా ఉ భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ కానుక అమలు – మంత్రి పొన్నం ప్రభాకర్హుస్నాబాద్ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేయడానికి దాదాపు 26.60 కోట్లతో పలు అభివృద్ధి పనులకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపనలు చేశారు. 18 కోట్లతో హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ మరియు అభివృద్ధికి శంఖు స్థాపన చేశారు. 6 ,7,11,12,13,17,19 ,20 వార్డు లలో ప్రతి వార్డు కి 50 లక్షల చొప్పున సీసీ రోడ్ల నిర్మాణం , మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్వర్ణకార కమ్యూనిటీ మినీ స్పోర్ట్స్ హాల్ , అయ్యప్ప నగర్ లో యాదవ కమ్యూనిటీ రీడింగ్ రూం , మెదలయ్య వద్ద రజక కుట్టు యంత్ర శిక్షణ కేంద్రాలను శంఖు స్థాపన చేశారు.,బురుజు వద్ద 3 కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన రైతు బజార్ ను ప్రారంభించారు. కోటి రూపాయలతో వ్యవసాయ మార్కెట్ లో నిర్మించిన కవర్ షెడ్ గోదాం ను ప్రారంభించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతానికి తలమానికమైన ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి 18 కోట్లు టెండర్ అయి పనులు ప్రారంభం అయ్యేలా శంఖు స్థాపన చేసుకున్నమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భవిష్యత్ లో ఇతర ప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడికి వచ్చేలా ఎల్లమ్మ చెరువు అభివృద్ధి చేస్తామన్నారు. పక్కనే గౌరవెల్లి ప్రాజెక్టు హుస్నాబాద్ లో చుట్టూ కొండలు పర్యాటకానికి ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

హుస్నాబాద్ పట్టణంలో మరో రెండు కోట్లతో అంబేద్కర్ , గాంధీ ,అనబేరి ప్రభాకర్ ,కొండా లక్ష్మణ బాపూజీ విగ్రహాలను ఏర్పాటు చేసి జంక్షన్ లను 50 లక్షల చొప్పున కేటాయించుకొని సుందరీకరణ చేస్తున్నామని తెలిపారు.ప్రతి వార్డు కి 50 లక్షలతో అభివృద్ధి, ప్రతి కుల సంఘాలకు 45 లక్షలతో కమ్యూనిటీ హాల్ లు నిర్మిస్తున్నామని తెలిపారు.

# ఆంధ్రకు స్పెషల్ ట్రైన్స్...

హైదరాబాద్, జనవరి 6, సంక్రాంతి అంటేనే తెలుగు ప్రజలకు పెద్ద పండగ. ఉద్యోగ, ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఆ 3 రోజులూ తమ కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు సొంతూళ్లకు పయనమవుతారు. ఈ క్రమంలో రద్దీ దృష్ట్యా ద.మ రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. 52 అదనపు రైళ్లు నడపనున్నట్లు అధికారులు వెల్లడించారు. నగరంలోని సికింద్రాబాద్, కాచిగూడ, చర్లపల్లి రైల్వే స్టేషన్ల నుంచి కాకినాడ, నర్సాపూర్, తిరుపతి, శ్రీకాకుళం ప్రాంతాలకు ఈ సర్వీసులు నడపనున్నట్లు తెలిపారు. ఈ నెల 6 నుంచి 18వ తేదీ వరకూ ఆయా ప్రాంతాలకు ఇవి అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.



ఈ నెల 8, 9, 11, 12, 15, 16 తేదీల్లో చర్లపల్లి – తిరుపతి – చర్లపల్లి (02764/02763) మొత్తం 6 సర్వీసులు అందుబాటులో ఉంటాయి.

ఈ నెల 13న వికారాబాద్ – కాకినాడ టౌన్ (07037), ఈ నెల 14న కాకినాడ టౌన్ – చర్లపల్లి (07038).

ఈ నెల 9, 10, 16, 17 తేదీల్లో కాచిగూడ – తిరుపతి – కాచిగూడ మొత్తం 4 సర్వీసులు నడపనున్నారు.

ఈ నెల 11, 12, 18, 19 తేదీల్లో చర్లపల్లి – నర్సాపూర్ – చర్లపల్లి (07035/07036)

ఈ నెల 12, 19 తేదీల్లో కాకినాడ టౌన్ – సికింద్రాబాద్

ఈ నెల 7, 8, 9, 10, 13, 14, 15, 16, 17, 18 తేదీల్లో చర్లపల్లి – నర్సాపూర్ – చర్లపల్లి (07033/07034) మొత్తం 10 సర్వీసులు అందుబాటులో ఉంటాయి.

ఈ నెల 8, 9, 10, 11, 12, 13, 14, 15 చర్లపల్లి – కాకినాడ టౌన్ – చర్లపల్లి (07031/07032) మొత్తం 8 సర్వీసులు నడపనున్నారు.

ఈ నెల 6, 7, 13, 14 తేదీల్లో నాందేడ్ – కాకినాడ టౌన్ – నాందేడ్ (07487/07488).

ఈ నెల 9, 10, 12, 13, 14, 15 తేదీల్లో చర్లపల్లి – శ్రీకాకుళం రోడ్ – చర్లపల్లి (07025/07026) 6 సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి.

ఈ నెల 7, 8 తేదీల్లో కాచిగూడ – శ్రీకాకుళం రోడ్ – కాచిగూడ (07041/07042) రైళ్లు నడపనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## చైనాలో కొత్త వైరస్...

# తెలుగు రాష్ట్రాలు అలెర్ట్

హైదరాబాద్, జనవరి 6, చైనాలో పుట్టిన మరో కొత్త వైరస్ ప్రపంచాన్ని భయపెడుతోంది. ఇప్పటికే చైనాను గడగడలాడిస్తోంది. వైరస్‌తో ఇప్పటికే చైనాలో అనేక మంది ఆస్పత్రులపాలయ్యారు. మరణాలు కూడా సంభవిస్తున్నాయి. అయినా చైనా కనీసం విషయం బయటకు చెప్పడం లేదు. ఇప్పటికే 2019లో చైనాలోని వూహాన్ ల్యాబ్‌లో పుట్టిన కరోనా వైరస్ కారణంగా ప్రపంచ దేశాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆర్థికంగా నష్టపోయాయి. లక్షల మంది చనిపోయారు. కోట్ల మంది వైరస్ బారిన పడ్డారు. కొత్తగా పుట్టిన హ్యూమన్ మెటానిమో వైరస్ మరో కారోనాలా మారే అకాశం ఉండడంతో ప్రపంచ దేశాలు అలర్ట్ అవుతున్నాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కూడా ఇప్పటికే కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది ప్రజలకు కీలక హెచ్చరిక జారీ చేసింది. హెచ్ఎంపీవీ ఒక సాధారణ శ్వాసకోశ వైరస్. ఇది శీతాకాలంలో జలుబు, ఫ్లూ వంటి లక్షణాలకు కలిగిస్తుంది. చిన్న పిల్లలు, వృద్ధుల్లో వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

తెలంగాణలో కేసులు లేవు..

ఇదిలా ఉంటే.. తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదని రాష్ట్ర ఆరోగ్య శాఖ తెలిపింది. 2024, డిసెంబర్‌లో శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల డేటాను విశ్లేషించగా, 2023తో పోలిస్తే గణనీయమైన పెరుగుదల కనిపించలేదని పేర్కొంది. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లను నివారించేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ సూచించింది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

దగ్గుతున్నప్పుడు లేదా తుమ్ముతున్నప్పుడు నోటిని, ముక్కును రుమాలుతో లేదా టిష్యూతో మూసుకోవాలి.




సబ్బు లేదా ఆల్కాహాలిక్ ఆధారిత శానిటైజర్‌తో తరచూ చేతులు కడుక్కోవాలి.

గుంపులుగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండాలి.

జ్వరం, దగ్గు, తుమ్ములు వంటి లక్షణాలు ఉంటే.. బహిరంగ ప్రదేశాలకు వెళ్లడం నివారించాలి.

నీరు ఎక్కువగా తాగాలి. పోషకాహారం తీసుకోవాలి.

శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు తగ్గేందుకు గదులు బాగా గాలి పీల్చుకునేలా చూసుకోవాలి. అస్వస్థతకు గురైతే ఇంట్లోనే ఉండి ఇతరులను కలవొద్దు.

చేయకూడనివి..

చేతులు కలపడం..

టిష్యూ పేపర్ లేదా రుమాలును పునర్వినియోగం చేయడం.

అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సన్నిహితంగా ఉండొద్దు.

కళ్లు, ముక్కు, నోటిని తరచూ తాకొద్దు.

బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మరాదు.

డాక్టర్ సూచనల మేరకు ఇన్‌ఫెక్షన్లకు మందులు వాడాలి.

# మహాకుంభమేళకు అంతా సిద్ధం

లక్నో, జనవరి 6, మహా కుంభ మేళా 2025 హిందువులు దీనిని ఎంతో ఘనంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ సంవత్సరం 2025లో కుంభమేళా జనవరి 13వ తేది నుంచి ఫిబ్రవరి 26వ తేదీవరకు అలహాబాద్ (ప్రయాగ)లో జరగనుంది.



అయితే అసలు ఈ కుంభ మేళాను ఎందుకు నిర్వహిస్తారు అమృతాన్ని గెలుచుకునేందుకు దేవతలు, అసురల సముద్ర మథనం చేస్తారు. ఆ సమయంలో ప్రయాగ్ రాజ్, హరిద్వార్, నాసిక్, ఉజ్జయిని నదులపై అమరత్వాన్ని ఇచ్చే అమృతం పడిందని చెప్తారు. జ్యోతిష్యశాస్త్ర ప్రకారం, నక్షత్రాల స్థానం ప్రకారం.. కుంభ మేళా సమయంలో ఆ పవిత్ర నదుల నీరు అమృతంగా మారుతుందని భక్తులు భావిస్తారు. అందుకే ఈ కుంభ మేళా సమయంలో హిందువులు తమ పాపాలను పోగొట్టుకోవడానికి పవిత్ర నదుల వద్దకు వెళ్తూ ఉంటారు. కుంభ అంటే సంస్కృతంలో కుండ, కలశం అనే అర్థాలను ఇస్తుంది. అలాగే రాశుల్లో కూడా కుంభ రాశి ఒ ంటుంది. ఈ రాశిలోనే కుంభ మేళాను నిర్వహిస్తారు. మేళా అంటే జన సమూహం, కూటమి, జాతరను సూచిస్తుంది. పవిత్ర నదుల దగ్గర ఇలా కూటమిగా రావడాన్నే కుంభ మేళాగా పిలుస్తున్నారు. సాధారణంగా కుంభ మేళా అనేది ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు. అర్థ కుంభ మేళా అనేది ప్రతి ఆరు సంవత్సరాలకు చేస్తారు. హరిద్వార్, ప్రయాగలలో ఈ అర్థ కుంభ మేళా జరుగుతుంది. పూర్ణ కుంభ మేళా అనేది ప్రతి పన్నెండు సంవత్సరాలకు చేస్తారు. ప్రయాగ, హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌లో ఈ పూర్ణ కుంభ మేళా జరుగుతుంది. ఇలాంటి పూర్ణ కుంభ మేళాలు పన్నెండు పూర్తి అయిన తర్వాత అంటే నూట నలభై నాలుగు సంవత్సరాలకు ఓసారి మహా కుంభ మేళా జరుగుతుంది. ఇది అలహాబాద్లో నిర్వహిస్తారు. ఇప్పుడు జరిగేది మహా కుంభ మేళానే. దీనిని అలహాబాద్గా చెప్తోన్న ప్రయాగ్లో నిర్వహిస్తున్నారు. సూర్యుడు, బృహస్పతి గ్రహం స్థానాల ఆధారంగా కుంభ మేళాను నిర్వహిస్తారు. సూర్యుడు, బృహస్పతి సింహ రాశిలో ఉన్నప్పుడు కుంభ మేళాను నాసిక్లోని త్రయంబకేశ్వర్లో నిర్వహిస్తారు. సూర్యుడు మేష రాశిలో ఉన్నప్పుడు హరిద్వార్లో చేస్తారు. బృహస్పతి, సూర్యుడు వృశ్చిక రాశిలో ఉన్నప్పుడు ఉజ్జయినిలో నిర్వహిస్తారు. ఇలా ప్రతి స్థలంలోనూ కుంభ మేళా నిర్వహించే తేదీలను సూర్యుడు, బృహస్పతి స్థానాల ఆధారంగా లెక్కిస్తారు.2013లో అలహాబాద్లో జరిగిన కుంభ మేళాకు 30 మిలియన్లకు పైగా భక్తులు హాజరయ్యారు. ఇది గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పింది. ఈ ఏడాది సుమారు 40 కోట్ల మంది భక్తులు ప్రయాగ్ రాజ్కు వస్తారని కేంద్ర ప్రభుత్వం అంచనా వేస్తుంది. దానికి సంబంధించిన అంశాలపై దృష్టి సారిస్తుంది. భక్తులకు అసౌకర్యం కలగకుండా.. వసతులు కల్పించడం వంటి పనుల్లో నిమగ్నమైంది. మహా కుంభ మేళాను ఆధ్యాత్మిక మేల్కొల్పుగా చూస్తారు. ఇది మతసామరస్యాన్ని పెంచే వేడుకగా చెప్తారు. ఈ కుంభ మేళా సమయాల్లో పవిత్ర నదుల్లో స్నానం చేస్తారు. తమ పాపాలను కడిగి.. ఆధ్యాత్మికంగా వృద్ధి చెందుతారని భావిస్తారు. ఈ కుంభ మేళాల్లో సాధువులు, ఋషులు, ఆధ్యాత్మిక నాయకులు కూడా హాజరవుతారు. సాంస్కృతిక గొప్పతనానికి ప్రతీకగా ఈ కుంభ మేళా ప్రతిబింబిస్తుంది. ఈ మేళాలో నాగ సాధువులు నగ్నంగా.. సన్యాసులు బూడిద రాసుకుని కనిపిస్తారు. వివిధ ప్రాంతాలు, కులాలు, మతాల ప్రజల మధ్య సాంస్కృతిక మార్పిడిని ఇది సులభం చేస్తుంది.

# బిఆర్ఎస్, బిజెపిపై మంత్రి పొన్నం మండిపాటు

సిద్దిపేట జనవరి 6హుస్నాబాద్ లో మీడియా సమావేశంలో బిఆర్ఎస్, బిజెపిపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 4 వ తేది జరిగిన క్యాబినెట్ లో తెలంగాణ రైతులకు ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా, భూమిలేని పేదలకు 12 వేలు జనవరి 26 నుండి అమలు చేయాలని నిర్ణయించింది. ఆర్థిక ఇబ్బందులు ఉ న్నా అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి



గ్యాస్ అందిస్తున్నామని అన్నారు.

2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేశాం. 40 శాతం డైట్ చార్జీలు పెంచాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. నిన్న రైతు భరోసా ఇస్తామని ప్రకటించాం.. దానిని 12 వేలకు పెంచాం. భూమి లేని పేదలకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వాలని నిర్ణయించాం. 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డులు ఇవ్వలేదు. కొత్త రేషన్ కార్డులు ఇస్తాం. బీజేపీ, బీఆర్ఎసక కలిసి ఒకే ఎజెండా తో రాజకీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు.తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. రైతు సంఘం నాయకుడు దల్లీర్ సింగ్ 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు.. మీ నిర్వాకం వల్లే కదా. రైతు వ్యతిరేక చట్టాలు తెస్తున్నారు. మీరు పాలిస్తున్న రాష్ట్రాల్లో సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నారా...? 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశారా. కిషన్ రెడ్డి, బండి సంజయ్, కేటీఆర్ ఒకే స్వరం తో మాట్లాడుతున్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన కింద అప్లై మళ్ళీ చేసుకోవాలా. రైతులను అవమానిస్తుంది వీరా..చేయమా..? ఐటీ కడుతున్న వాళ్ళకి లేదు..ప్రభుత్వ ఉద్యోగులకు కిసాన్ సమ్మాన్ మీరు ఇవ్వడం లేదని అన్నారు.

రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇస్తామన్న ప్రతి హామీ అమలు చేశాం. బిఆర్ఎస్ హయాంలో ఆర్థిక పరిస్థితుల పై అనేక సందర్భాల్లో శ్వేత పత్రం అడిగాం..అప్పుడు ఏనాడు చెప్పలేదు.పైన పటారం లోనా లోటారం అన్న విధంగా వ్యవహరించారు. మీరు ఇచ్చిన హామీల పై ఒకసారి సమీక్ష చేసుకొంది మేము చర్చకు సిద్ధం. .ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి చూస్తున్నారు. మేము మాట తప్పమా లేదా ప్రజలు నిర్ణయిస్తారు. గుట్టలకు ,రోడ్లు ,రాళ్ళు ,వ్యవసాయ యోగ్యం లేని భూములకు రైతు భరోసా ఇవ్వాలని చెప్పండి, బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. యూపీఏ ప్రభుత్వంలో 72 వేల కోట్ల రుణమాఫీ చేశాం. నరేంద్ర మోదీ డ్రెస్సింగ్ మీద తప్ప దేశం కోసం ఏం నిర్ణయం తీసుకున్నారు. బీజేపీ ప్రభుత్వం కి రైతుల మీద ప్రేముంటే మేము ఇస్తున్న రైతు భరోసా కి మీరు 12 వేలు జమ చేయండి. తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ప్రయోజనాలకు ఏం చేస్తారో చెప్పండి. మేము రైతుల కోసం చేస్తున్న సన్న వడ్లకు 500 బోనస్ ,భూమి లేని పేదలకు 12 వేలు ,రైతు రుణమాఫీ మీరు పాలిస్తున్న రాష్ట్రాల్లో ఎక్కడైనా అమలు చేశారా అని ప్రశ్నించారు.

# నాగార్జున సాగర్, శ్రీ శైలం బ్యారేజ్ లు డ్యామేజ్ లు

నల్గొండ, కర్నూలు, జనవరి 6, ( రెండు తెలుగు రాష్ట్రాలను సస్యశ్యామలం చేస్తున్న నాగార్జునసాగర్ డ్యామ్ స్పిల్ వేలో పలుచోట్ల డ్యామేజీ అయింది. ఇలా గుంతలు పడడం కలవరం కలిగిస్తోంది. దీంతో స్పిల్ వే పటిష్ఠతపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల



విద్యుత్ కేంద్రంలో వాటర్ లీకేజీ ఆందోళన కలిగిస్తోంది. 1వ యూనిట్ డ్రాఫ్ట్ ట్యూబ్ జీరో ఫ్లోర్ నుంచి నీటి లీకేజీ జరుగుతోంది. గతేడాది సెప్టెంబరు 18న మొదటిసారి సన్నటి ధారగా లీకేజీ ప్రారంభమైంది. ఈ లీకేజీని అరికట్టకపోతే జీరో ఫ్లోర్ శ్లాబ్ పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ డ్యామ్‌ని కేంద్ర జలసంఘం, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు నిపుణుల బృందం పరిశీలించింది. సాగర్ డ్యామ్ ఇంజినీర్లు గతంలో ప్రతిపాదించిన సుమారు రూ. 160 కోట్ల రూపాయల పనులు, మరమ్మతులు ఎక్కడెక్కడ అవసరమవుతాయో ఆ టీమ్ పరిశీలించింది. ఈ పనుల్లో భాగంగా, డ్యామ్ స్పిల్ వే పటిష్ఠత, గ్యాలరీ, వాటర్ లీకేజీలకు సంబంధించిన జియోగ్రాఫికల్ విశ్లేషణ, మరమ్మతులు, డ్యామ్‌లో మట్టి పూడికతీతకు సంబంధించిన ప్రాథమిక అంచనాలను కేంద్ర జలవనరుల శాఖకు అందజేయనున్నారు. మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి సీనియర్ జాయింట్ కమిషనర్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని టీమ్ సాగర్‌లో పర్యటించింది. ఇదే బృందం శుక్రవారం నాడు శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించి, అక్కడి పరిస్థితులను కూడా అంచనా వేసింది.ఇక శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో వారం రోజులుగా నీరు లీకవుతుండడం ఆందోళనకరంగా మారింది. నెల రోజుల నుంచి నిరంతరాయంగా విద్యుత్ ఉత్పాదనతో పాటు, పంప్ మోడ్ పద్ధతిలో శ్రీశైలం డ్యామ్‌లోకి నీటి మళ్లింపు కొనసాగుతోంది. పంప్ మోడ్‌లో టర్బైన్ వేగంగా తిరుగుతుండటంతో.. డ్రాఫ్ట్ ట్యూబ్ జీరో ఫ్లోర్ శ్లాబ్ నుంచి నీటి చుక్కలు ధారలా పడుతుండటంతో జెన్‌కో అధికారులు అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అయితే.. సర్జ్ ఛాంబర్, పెన్‌స్టాక్ గేట్లను మూసి వేసి, టర్బైన్‌లో నిలువ నీటిని పూర్తిగా తొలగిస్తే తప్ప లీకేజీ అవుతున్న ప్రాంతాన్ని గుర్తించే పరిస్థితి లేదంటున్నారు అధికారులు. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాన్ని 24 ఏళ్ల క్రితం నిర్మించగా... నీటి లీకేజీని అరికట్టకపోతే జీరో ఫ్లోర్ శ్లాబ్ పడిపోయే ప్రమాదం ఉందని కొందరు ఇంజనీర్లు, మాజీ ఉద్యోగులు చెబుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించిన కేంద్ర బృందం..దీనికి ఓ పరిష్కారం సూచించనుంది. నాగార్జున సాగర్, శ్రీశైలం డ్యాముల భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలు పంపనుంది ఈ బృందం.

# పంచాయతీలతోపాటే మున్సిపల్ ఎన్నికలు..

హైదరాబాద్, జనవరి 6, (తెలంగాణలో పంచాయతీల కాలపరిమితి ముగిసి ఏడాది కావస్తోంది. మరోవైపు ఈనెల 26తో మున్సిపాలిటీల పదవీకాలం ముగియనుంది. దీంతో పంచాయతీ ఎన్నికలతోపాటే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే 11 నెలలుగా ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అభివృద్ధి కుంటుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు సవరించాలని నిర్ణయించింది. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది. సంక్రాంతి తర్వాత రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం ఉంది. అయితే జనవరి 26న మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు కూడా ముగియనుంది. దీంతో రాష్ట్రం ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలతోపాటే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఇస్పటికే సంక్రాంతి తర్వాత పంచాయతీ ఎన్నికల నోటిపికేషన్ ఇచ్చి.. ఫిబ్రవరిలో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. కులగణన వివరాలు ఇప్పటికే బీసీ డెడికేషన్ కమిషన్‌కు చేరడంతో త్వరలోనే రిపోర్ట్ ప్రభుత్వానికి ఇవ్వనుంది. దీని ప్రకారం రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభించే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్ల అంశం పెండింగ్‌లో ఉండడంతోనే ఎన్నికలు ఆలస్యం అవుతున్నాయి. మున్సిపల్ ఎన్నికలకు ఆ సమస్య లేదు. దీంతో పంచాయతీ ఎన్నికలతోపాటే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో ఇప్పటికే 141 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లు ఉన్నాయి. ఇటీవల కొత్తగా 12 మున్సిపాలిటీలు, రెండు(మహబూబ్‌నగర్, మంచిర్యాల) కార్పొరేషన్లను ప్రబుత్వం ఏర్పాటు చేసింది. దీనిపై రెండు రోజుల్లో గెజిట్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఇందులో 129 మున్సిపాలిటీల పదవీకాలం జనవరి 26న ముగుస్తుంది. మరో ఏడు మున్సిపాలిటీలు కార్పొరేషన్ల టర్మ్ మే వరకు ఉంది. జీహెచ్ఎంసీ పదవీకాలం ఫిబ్రవరి వరకు ఉంది. ఈ ఏడాది డిసెంబర్, లేదా వచ్చే ఏడాది జనవరిలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. గతంలో 138 మున్సిపాలిటీలకు ఎన్నికలు



జరిగాయి 5 మున్సిపాలిటీలు(పాల్వంచ, జహీరాబాద్, మణుగూరు, ఆసిఫాబాద్, మంమ(రి)కు ఎన్నికలు జరగలేదు.ప్రభుత్వం ఇటీవల 12 మున్సిపాలిటీలు, 2 కార్పొరేషన్లతోపాటు కరీంనగర్ కార్పొరేషన్ పరిధి పెంచింది. ఈ మేరకు అసెంబ్లీలో ప్రకటన చేసింది. 12 మున్సిపాలిటీల్లో కోహిర్, గుమ్మడిదల, గడ్డ పోతారం, ఇస్నాపూర్(సంగారెడ్డి జిల్లా), చేవెళ్ల, మెయినాబాద్(రంగారెడ్డి జిల్లా), మద్దూర్(కొడంగల్ నియోజకవర్గం), దేవకద్ర (మహబూబ్‌నగర్ జిల్లా), కేసముద్రం, స్టేషన్ ఘన్‌పూర్(వరంగల్ జిల్లా), అశ్వారావుపేట,(కొత్తగూడెం జిల్లా) ఏదులాలాపురం(ఖమం జిల్లా) ఉఆన్నయి. వీటిలో జనాభా, ఓటర్ల ప్రకారం ఈ ప్రాసెస్ పూర్తి కానున్నట్లు సమాచారం. మరోవైపు హైదరాబాద్ శివారులో ఉన్న 58 6గామ పంచాయతీలను సైతం శివారు మున్సిపాలిటీల్లో సర్కార్ విలీనం చేసింది. ఇక్కడ కూడా వార్డుల విభజన చేయనుంది. ఇవన్నీ నెల రోజుల్లో కొలిక్కి ఆరనున్నాయి. పంచాయతీ ఎన్నికలతోపాటు మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సమస్య ఉండదనే అభిప్రాయం కూడా ఉంది.లోకల్ బాడీల్లో బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు ప్రభుత్వం ఇటీవలే కుల గణన చేపట్టింది. ఇందుకు సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తయింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వారంలోగా నివేదిక అందే అవకాశం ఉందని సమాచారం. దీని ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం ఉంది. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది.

# హ్యామ్ విధానంలో రోడ్ల నిర్మాణం

హైదరాబాద్, జనవరి 6, హైదరాబాద్‌తోపాటు తెలంగాణ అభివృద్ధిలో గేమ్‌ఛేంజర్‌గా భావించే హైదరాబాద్ రీజినల్ రింగ్‌రోడ్డును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వాలు ప్రక్రియను వీలైనంత త్వరగా చేపట్టాలని చూస్తున్నాయి. ఇప్పటికే నార్త్‌కు సంబంధించిన టెండర్లకు సంబంధించిన నోటిఫికేషన్ కూడా రానే వచ్చింది. దీంతో ఈ ట్రిపుల్ ఆర్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ఇవ్వాల్సిన పరిహారం విషయంలో కూడా ఉదారంగా ఉంటాలంటూ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రతినిధులు రైతులు, ప్రజలతో మాట్లాడి అవగాహన కల్పించాలని వారి సమస్యలు అడిగి తెలుసుకోవాలని హితవుపలికారు. ఓవైపు ట్రిపుల్ ఆర్‌కు సంబంధించిన ప్రక్రియ



పూర్తి చేస్తూనే మరోవైపు దానికి అనుసంధానంగా ఉండే రోడ్ల నిర్మాణం, వాటికి అవసరమయ్యే భూసేకరణపై కూడా రేవంత్‌రెడ్డి ఫోకస్ పెట్టారు. హైదరాబాద్‌ను కలిపే 11 రోడ్లకు ఆంటంకం లేకుండా రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. హ్యామ్ విధానంలో ఆర్ అండ్ బీ పరిధిలో 12 వేల కిలోమీటర్లు, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 17,700 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాలని ఆదేశించారు. దీని కోసం పాత జిల్లాలను యూనిట్‌గా తీసుకోవాలన్నారు. హ్యామ్ అంటే... హైబ్రీడ్ యాన్యుటీ మోడల్‌ను హ్యామ్ అంటారు. ట్రిపుల్ విధానంలో ఇదో రకం అన్నమాట. అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ ద్వారా నిర్మించే వాటిని హ్యామ్ పద్దతిలో చేపడుతుంటారు. ముఖ్యంగా దేశంలోని జాతీయ రహదారులను ఈ హ్యామ్ విధానంలో నిర్మిస్తున్నారు. ఒక ప్రాజెక్టుకు సంబంధించిన మొత్తం ఖర్చులో 40 శాతం పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు ముందుగానే చెల్లిస్తారు. ఇవ్వాల్సిన మిగతా డబ్బులను విడతల వారీగా పనులు చేసిన తర్వాత ఇస్తారు. ఇలా హైబ్రీడ్ విధానంలో చెల్లింపులనే హ్యామ్ విధానం అంటారు.

ఇప్పటి వరకు భారత్‌లో అమలులో ఉన్న బీవోటి యాన్యుటీ, ఇఖఅ మోడల్‌ల మిశ్రమం. బీవోటి యాన్యుటీ విధానంలో ఓ ప్రాజెక్టును కాంట్రాక్టర్ పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించిన తర్వాత డబ్బులను విడతల వారీగా ఆరు నెలల్లో చెల్లిస్తారు. ఇఖఅ మోడల్‌లో ప్రభుత్వం నిర్మాణ ఖర్చు మాత్రమే భరిస్తుంది. టెక్నికల, సాంకేతిక సేవల ఖర్చు, యంత్రాల ఖర్చు మొత్తం కాంట్రాక్టర్ భరిస్తాడు. ప్రజాక్టు పూర్తి అయిన తర్వాత ప్రభుత్వం చెల్లింపులు చేస్తుంది. ఇందులో ప్రైవేటు వ్యక్తుల పాత్ర చాలా తక్కువగా ఉ ంటుంది. ఈ రెండింటిని మేళవించే హ్యామ్ విధానం తీసుకొచ్చారు. దీని ప్రకారం మొదటి ఐదేళ్లలో వార్షిక చెల్లింపులు ద్వారా ప్రభుత్వం ప్రాజెక్ట్ వ్యయంలో 40% వాటా చెల్లించేస్తుంది. డెవలపర్ పనితీరు ఆధారంగా మిగిలిన చెల్లింపు ప్రాజెక్టు తర్వాత చెల్లిస్తారు. మొదటి 40% చెల్లింపు ఐదు వాయిదాల్లో క్లియర్ చేస్తారు. మిగిలిన 60% ప్రాజెక్ట్ పూర్తైన తర్వాత మొత్తంగా ఇచ్చేస్తారు. ఈ విధానంలో ప్రభుత్వం 40% మాత్రమే చెల్లిస్తుంది కాబట్టి నిర్మాణ దశలో డెవలపర్ మిగిలిన మొత్తానికి సర్దుకోవాల్సి ఉంటుంది. డెవలపర్‌కు తర్వతా ఎలాంటి రైట్ ఉండవు. ఇక్కడ ప్రయోజనం ఏంటంటే డెవలపర్‌కు తగినంత నగదును ముందుగా ఇస్తుంది. ఎక్కువ ఆర్థిక నష్టాన్ని ప్రభుత్వం భరిస్తుంది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం లోకల్ రోడ్ల నిర్మాణానికి ఈ విధానాన్ని అనుసరించబోతున్నారు. మూడేళ్లలో ఆర్ అండ్ బీ, పంచాయతీ రోడ్ల నిర్మాణం పూర్తి కావాలని చెబుతున్న ప్రభుత్వం అందుకే సరైన విధానం హ్యామ్ పద్ధతి అని భావిస్తోంది. ఈ విధానంలో అమరావతిలో కొన్ని ప్రాజెక్టులు చేపట్టారు. తర్వాత జగన్ సర్కారు కూడా తాగునీటి సరఫరా ప్రాజెక్టును కూడా ఈ విధానంలో చేపట్టింది. అయితే కేంద్ర ప్రభుత్వం చేపట్టే జాతీయ రహదారులు తప్ప వేరే ఏ పెద్ద ప్రాజెక్టులు కూడా ఈ విధానంలో త్వరితగతిన పూర్తి కాలేదు. జాతీయ రహదారుల నిర్మాణానికి అనురిస్తున్న హ్యామ్ విధానాన్నే రాష్ట్ర రహదారులకు వర్తింపజేయాలని రేవంత్ సర్కారు భావిస్తోంది. వరదలకు పాడైన రోడ్లు, శిథిలావస్థకు చేరిన వంతెనలు, రిపేర్లకు అవసరమైన నగదు విడుదల చేసి కేంద్రం రావాల్సిన నిధులను కూడా సాధించుకోవాలని సూచించారు.

# బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎవరు..

హైదరాబాద్, జనవరి 6, తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కొత్త అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారు? ఈ నియామకం ఎప్పుడు జరుగుతుంది? అనేది ఆశావహులతో పాటు బీజేపీ సీనియర్ నేతలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉండగా మరోవైపు తెలంగాణ బీజేపీ



స్టేట్ ఇంఛార్జ్ సునీల్ బన్సల్ స్వయంగా రంగంలోకి దిగడం ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకుంది.ఈ క్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సునీల్ బన్సల్ ఆ పార్టీ నేతలతో భేటీ కానున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో పాటు బీజేపీ నేతలతో సునీల్ బన్సల్ వరుసగా భేటీ కావడం బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై ఆసక్తిని రేపుతోంది. తెలంగాణలో బీజేపీ గెలుపే లక్ష్యంగా జాతీయ నాయకత్వం ప్రణాళికలు రచిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని జాతీయ నాయకత్వం యోచిస్తోంది.ఆదివారం ఉదయం నుండి కూడా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్.. వరుసగా తెలంగాణ బీజేపీ నేతలతో సమావేశం అవుతున్నారు. జాతీయ నాయకత్వం స్వయంగా తెలంగాణపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. బూత్ కమిటీల నుండి రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక వరకు పూర్తిగా తమ కనుసన్నల్లోనే నియామకం జరిగే విధంగా ప్రణాళికలు రచించారు. ఇప్పటికే బూత్ కమిటీలు పూర్తవగా, మండల కమిటీలు దాదాపుగా అన్ని జిల్లాల్లో పూర్తి కావస్తోంది. జిల్లా కమిటీలు కూడా నియమించుకోనున్నారు.గత మూడు రోజులుగా జిల్లాలకు వెళ్లి రాష్ట్ర నాయకత్వం అక్కడ మండల కమిటీలను పూర్తి చేసింది. జిల్లా అధ్యక్షుల ఎంపికపైన కూడా కసరత్తు నడుస్తోంది. ఇదే అంశంపై సునీల్ బన్సల్ ఆయా జిల్లాల ముఖ్య నేతలతో సమావేశం అవుతున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎవరైతే బాగుంటుంది అనే అంశంపై అభిప్రాయాలు సేకరణ చేస్తున్నారు. ప్రతి జిల్లా నుంచి మూడు పేర్లు తీసుకుని, జిల్లా అధ్యక్షుడిగా ఒకరిని ఫైనల్ చేయనున్నారు.వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ.. అందుకు అనుగుణంగా సంస్థాత నిర్మాణం మొదలు పెట్టింది. ముఖ్యంగా 2025లో తీసుకునే నిర్ణయాలు వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో.. కచ్చితమైన నిర్ణయాలు తీసుకునేందుకు ప్రణాళికలు రచిస్తోంది బీజేపీ అగ్ర నాయకత్వం. చిన్న స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పదవులు భర్తీ చేయనుండగా.. వ్యక్తుల ఎంపికపై ప్రత్యేకంగా దృష్టి సారించారు సునీల్ బన్సల్. జిల్లా, మండల అధ్యక్షుల ఎంపికపైనా జాతీయ నాయకత్వం ఫోకస్ పెట్టిందంటే.. ఏ స్థాయిలో తెలంగాణ నాయకత్వంపై బీజేపీ హైకమాండ్ దృష్టి సారించిందో అర్థం చేసుకోవచ్చు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డ, సునీల్ బన్సల్, ఎన్నికల ఇంచార్జ్ అరవింద్ మీనన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారీలు.. పార్టీ నేతలతో సమావేశం అవుతున్నారు. జిల్లా అధ్యక్షుల ఎంపిక పూర్తి కాగానే, రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికపైనా దృష్టి సారించనున్నారు. ఇప్పటికే దానిపై అభిప్రాయ సేకరణ మొదలైనట్లు తెలుస్తోంది. ఈటల రాజేందర్, బండి సంజయ్, అరవింద్, రఘునందన్ రావు, రామచందర్ రావు, మనోహర్ రెడ్డి పేర్లు బీజేపీ అధ్యక్షుడి రేసులో వినిపిస్తున్నాయి.

# గెలిచినా గుర్తింపు ఏదీ...

హైదరాబాద్, జనవరి 6, ( పార్టీ అధికారంలో లేకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పరిస్థితి గమ్మత్తుగా మారింది. పేరుకే ఎమ్మెల్యే కానీ ప్రజలకు, కార్యకర్తలకు ఏ పని చేసి పెట్టలేని పరిస్థితుల్లో ఉన్నారట కారు పార్టీ ఎమ్మెల్యేలు. తమ నియోజకవర్గాల్లో..హస్తం పార్టీ నేతల హవా కొనసాగుతుండటాన్ని తట్టుకోలేకపోతున్నారట. అధికార యంత్రాంగం హస్తం పార్టీ నేతలకే ప్రయారిటీ ఇస్తుండటంపై కూడా మండిపడుతున్నారు.కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అయితే తమ హక్కుల కోసం న్యాయపోరాటం చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్, కోరుట్ల, కరీంనగర్, సిరిసిల్ల నియెజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. అయితే ఈ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల కంటే..ఓడిన కాంగ్రెస్ నేతల హవాను ఎక్కువ నడుస్తుందట.అధికారం చేతులు మారితే ఎలా ఉంటుందనేది ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాలే ఓ ఉ దాహరణగా కనిపిస్తోంది. దశాబ్దకాలం పాటు అధికారంలో ఉ న్నప్పుడు సిరిసిల్లలో కేటీఆర్ హవా కొనసాగింది. కానీ ఇప్పుడు సిరిసిల్లలో సీన్ మారిపోయిందట. కేటీఆర్ కనుసన్నల్లోనే నడిచిన సిరిసిల్ల రాజకీయాలను..కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ తమ గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారట.కేటీఆర్‌కు ప్రాధాన్యత లేకుండా చేసేందుకు నేతన్నలతో పాటుగా..కేటీఆర్ ఫాలోవర్స్‌ను తమ వైపు తిప్పుకునేందుకు ప్లాన్ చేస్తున్నారట. ఇక కరీంనగర్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లేకుండానే రివ్యూలు జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రోటోకాల్ పాటించడం లేదంటూ బీఆర్ఎస్ శ్రేణులు గరమ్ అవుతున్నాయి.ఇక హుజురాబాద్, కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ కుమార్ మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచారు. నియోజకవర్గంలో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని తాపత్రయపడుతున్న ఈ ఇద్దరు శాసనసభ్యులకు..కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్‌లు బ్రేకులు వేస్తున్నారట.హుజురాబాద్ నియెజకవర్గంలో కౌశిక్ రెడ్డిపై పోటీ చేసి ఓడిన కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు నియోజకవర్గ రాజకీయాలను తన గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారట. అధికార యంత్రాంగం కూడా ప్రణవ్ బాబు చెప్పిన పనులను వెంటనే చేస్తూ..ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆదేశాలను పట్టించుకోవడం లేదట. దీంతో తన మాట వినని అధికారులపై ఆగ్రహంతో ఊగిపోతున్నారట ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి.ఇటీవల కళ్యాణ లక్ష్మీ చెక్కుల వ్యవహారంలో తన హక్కులకు భంగం కలిగిస్తున్నారంటూ కోర్టును ఆశ్రయించారు. ప్రోటోకాల్ పాటించకపోతే ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తానంటూ ఎమ్మెల్యే కౌశిక్ హెచ్చరిస్తున్నా ఫలితం లేకుండా పోతుందట.ఇక కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమారా..? లేక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావా.. అన్నట్లుగా ఉ ందట పరిస్థితి. ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్ కంటే..పోటీ చేసి ఓడిన నర్సింగరావు హవానే కొనసాగుతుండటంతో బీఆర్ఎస్ క్యాడర్, లీడర్లకు ఏ మాత్రం మింగుడు పడటం లేదట. ఈ నియోజకవర్గాల్లో అటు ఎమ్మెల్యేలు, ఇటు హస్తం నేతల మధ్య అధికారులు నలిగిపోతున్నారట.కొందరు అధికారులు ఓవరాక్షన్ చేస్తుండటంతో భవిష్యత్‌లో వచ్చేది తమ ప్రభుత్వమేనంటూ హెచ్చరిస్తున్నారట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. పవర్ చేతులు మారితే..సీన్ ఎలా మారిపోతుందో కాంగ్రెస్ నేతల హవా చూస్తేనే అర్థమవుతుందన్న చర్చ జరుగుతోంది.

# 26 నుంచి కొత్త రేషన్ కార్డులు

వరంగల్, జనవరి 6, ( లంగాణ ప్రజలకు ఇదొక సువర్ణవకాశం. ఎన్నేళ్ల నుండో మీ ఎదురుచూపులకు ఫుల్ స్టాప్ పడనుంది. ఆ ఒక్కటి లేక మీరు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. అందుకే తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. మీరు అర్హులైతే ఈ విషయం తెలుసుకోండి. మిస్ మాత్రం కావద్దు. ఎందుకంటే మళ్లీ ఎప్పుడో ఈ అవకాశం రావచ్చు. సీఎం రేవంత్ రెడ్డి అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సిద్దమవుతున్నారు. ఏ పథకం వర్తించాలన్న ఈ ఒక్కటి ప్రామాణికం కాబట్టి, అర్హత ఉంటే చాలు దరఖాస్తు చేసుకోండి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ఏ పథకం వర్తించాలన్న, రేషన్ కార్డు తప్పనిసరని మనందరికీ తెలుసు. రేషన్ కార్డు ఉంటే నెలవారీ రేషన్ ఒక్కటే కాదు, పింఛన్ ఇలా ఒకటి కాదు ఎన్నో పథకాలతో లబ్ది పొందవచ్చు. అర్హత ఉండి కూడ రేషన్ కార్డు లేని వారు ఎందరో ఉన్నారు. వారి సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ సర్కార్, కీలక నిర్ణయం తీసుకుంది. అయితే మొన్నటి వరకు నూతన రేషన్ కార్డులు అందజేస్తారా లేదా అన్నది ప్రజలకు ఉన్న అనుమానం. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి గుడ్ న్యూస్ చెప్పేశారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రక్రియ మొదలవుతుందన్నారు. అర్హత ఉ న్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని సీఎం అన్నారు. సీఎం మాటతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే ఆయా జిల్లాల



కలెక్టర్ లు సంబంధిత అధికారుల ద్వార ఎన్ని కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు అవసరమో ఆరా తీశారు. అయితే ఈ నెల 15 నుండి రేషన్ కార్డుల మంజూరుకు దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరిస్తారని సమాచారం.ఏ పథకం వర్తించాలన్న రేషన్ కార్డు ప్రామాణికం కాబట్టి, అర్హులు ఎప్పటికప్పుడు రెవిన్యూ అధికారుల ద్వార సమాచారం తెలుసుకొని దరఖాస్తులు సమర్పించాల్సి ఉంది. ఎందుకంటే మళ్లీ మళ్లీ అవకాశం రాదు కాబట్టి, ప్రభుత్వం కల్పించిన బృహత్తర అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ కోరుతోంది. మరి మీరు అర్హులైతే దరఖాస్తు చేసేందుకు సిద్దం కండి!

# పాస్ బుక్ లేకుండా వేల కోట్ల రుణాలు మాయలు ఇంతింతకాదయా...

నల్గొండ, జనవరి 6, ( రుణమాఫీ.. సాగు చేసే రైతన్నకు ఎలాంటి కష్టం రాకూడదని ప్రభుత్వం తీసుకున్న సంచలన నిర్ణయం. ఎంతో మంది రైతుల జీవితాల్లో వెలుగునింపిన ఈ నిర్ణయాన్ని.. కొందరు తమకు అనుకూలంగా మలుచుకున్నారు. ఈ సంక్షేమ పథకాన్ని అడ్డుగా పెట్టుకొని లక్షలు వెనకేసుకున్నారు. రుణమాఫీ తర్వాత ప్రభుత్వం బ్యాంకర్ల నుంచి తెప్పించుకున్న డేటాను డీకోడ్ చేస్తే సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అసలు ఎలాంటి పాస్‌బుక్స్ లేకుండానే వేల కోట్ల క్రాప్ లోన్లను మంజూరు చేసినట్టు గుర్తించారు. ఏకంగా 9.68 లక్షల బ్యాంక్ అకౌంట్లకు సంబంధించి 13 వేల 419 కోట్ల క్రాప్ లోన్లను మంజూరు చేసినట్టు గుర్తించారు.గతేడాది రుణమాఫీ అమలు చేసిన ప్రభుత్వం.. క్రాప్ లోన్ల వివరాలు ఇవ్వాలని అప్పట్లో బ్యాంకర్లను కోరింది. అయితే ఇందులో పాసు పుస్తకాలు కూడా లేకుండా ఇచ్చిన క్రాప్‌లోన్లు ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. నకిలీ పాస్ బుక్స్ పెట్టి కొన్ని, ఫోర్జరీ సంతకాలతో తప్పుడు పాస్ బుక్స్ పెట్టి మరికొన్ని, అసలు పాస్ బుక్స్ కూడా లేకుండా ఇంకొన్ని రుణాలు పొందినట్టు ప్రాథమికంగా నిర్ధారించింది. అక్రమ ముఠాలతో పాటు కొందరు బ్యాంక్ అధికారులు కుమ్మక్కై లో వేల కోట్ల క్రాప్‌లోన్లను కొల్లగొట్టినట్టు గుర్తించింది. ఈ అక్రమ పంట రుణాలపై ప్రభుత్వం ఇంటర్నల్‌గా ఎంక్వైరీ చేయిస్తున్నట్టు సమాచారం. బ్యాంకులు కూడా ఏ మేనేజర్ ఉన్నప్పుడు ఆ క్రాప్లోన్లు మంజూరు చేశారనే దానిపై వివరాలు తీస్తున్నట్టు తెలిసింది.ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్న ధైర్యంతోనే అక్రమార్కులు బ్యాంకర్ల కలిసి ఈ తరహా దోపిడికి పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. లక్ష పంట రుణం తీసుకుంటే, అందులో 60:40 రేషియోలో అక్రమార్కులు, బ్యాంకర్లు పంచుకుంటున్నారు. ఇటీవల రుణమాఫీ సందర్భంగా ప్రభుత్వం లబ్ధి పొందిన రైతులకు మెసేజ్ పంపించడంతో క్రాప్ లోన్ తీసుకోకున్నా తమకు మెసేజ్ వచ్చిందని కొందరు చెప్పడంతో ఇలాంటి అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.'32 బ్యాంకులు, 3 వేల 992 బ్రాంచ్‌ల నుంచి పంట రుణాల వివరాలు సేకరిస్తే వేల కోట్లు ఉన్నట్టు తేలింది. అసలు పట్టాదారు పాసు పుస్తకం తనఖా పెట్టుకోకుండా, నేరుగా ఆన్‌లైన్లోనే వివరాలను యాక్సెస్ చేసి ఆ భూములకు పంట రుణాలు ఇచ్చే ఫెసిలిటీ అందుబాటులోకి వచ్చింది. ఇదే ఇప్పుడు కొందరు బ్యాంకర్ల పాలిట వరంగా మారింది.

# ప్రత్యేక పుస్తకాలతో కొలువుదీరిన పబ్లికేషన్స్ డివిజన్ స్టాల్

## విజయవాడ పుస్తక మహొత్సవంలో ప్రారంభించిన అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీ రాజేంద్ర చౌదరి.



విజయవాడ, జనవరి 06, (భారత శక్తి ):35వ విజయవాడ పుస్తక మహొత్సవంలో 132, 133 లో ఏర్పాటు చేసిన పబ్లికేషన్స్ డివిజన్ స్టాల్ ను కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీ రాజేంద్ర చౌధురి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పుస్తకాలతో ఏర్పాటు చేసిన విభాగాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ రాజేంద్ర చౌదరి మాట్లాడుతూ పబ్లికేషన్ డివిజన్ ఎంతో కాలంగా ఎన్నో అరుదైన పుస్తకాలని ప్రజలకు అందిస్తుందని, ముఖ్యంగా సివిల్ సర్వీసెస్ ఉద్యోగార్ధులకు ఉపయోగపడే ఎన్నో పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుల జీవితాలు, రాష్ట్రపతి భవన్ కు సంబంధించిన పుస్తకాలు, అదేవిధంగా రాష్ట్రపతి, ప్రధాన మంత్రుల ప్రసంగాలతో రూపుదిద్దుకున్న పుస్తకాలను ఇక్కడ ఏర్పాటు చేశామని, వీటి ద్వారా ముఖ్యంగా యువత ప్రయోజనం పొందాలని సూచించారు, ఈ కార్యక్రమంలో దూరదర్శన్, విజయవాడ ఉపసంచాలకులు శ్రీ కొండలరావు, ఆల్ ఇండియా రేడియో, విజయవాడ సహాయ సంచాలకులు శ్రీ సాయి వెంపాటి, పబ్లికేషన్స్ డివిజన్, హైదరాబాద్ సహాయ సంచాలకులు శ్రీ సిరాజుద్దీన్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఉమెన్స్ క్యాంపస్ హాస్టల్ వార్డెన్ ని సస్పెండ్ చేయాలి

## జిల్లా కలెక్టర్ కు ఎస్ ఎఫ్ ఐ నాయకుల వినతి



కరీంనగర్, జనవరి 6 (భారత శక్తి):ఎస్సీ ఉమెన్స్ కళాశాల హాస్టల్ వార్డెన్ ని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ వినతిపత్రం అందజేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తు చేసిన అనంతరం శ్రీకాంత్ మాటడుతూ జిల్లకేంద్రంలోని ముఖరంపుర లోగల ఉమెన్స్ కళాశాలలో నీ ఎస్సీ కళాశాల క్యాంపస్ హాస్టల్ వార్డెన్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నిబంధనలు పాటించకుండా విద్యార్థులకు సరిపడా భోజనం పెట్టకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. ప్రతిరోజు విద్యార్థినిలకు సరిపడా కూర వండకపోవడం వలన చివరిగా వస్తున్న విద్యార్థినిలకు దాదాపు పది మందికి కూడా సరిపోవడం లేదన్నారు.

అదేవిధంగా బాత్రూంలకి డోర్లు లేక అమ్మాయిలు ఇబ్బంది పడుతున్నారని, కనీసం పట్టించుకోవడం లేదనీ, ఫ్యాన్లు చెడిపోయి దాదాపు పది రోజులు గడుస్తున్నా, వాటికి మరమత్తులు చేయడం లేదనీ చెప్పారు. పైగా మాకు ఇబ్బంది అవుతుంది మేడం అని విద్యార్థినిలు అడుగుతే కింద హాల్లోకి వచ్చి పడుకోండి అని చెబుతున్న పరిస్థితి నెలకొందన్నారు. అమ్మాయిలకు ప్రతిరోజు మెనూ ప్రకారం వచ్చే అరటి పండ్లు కూడా సరిగా ఇవ్వడం లేదని, ఉదయం టిఫిన్ లో ప్రతి హాస్టల్ లో సాంబారు పెడితే కేవలం ఈ ఒక్క హాస్టల్లో మాత్రం చారు పెడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఇలా అమ్మాయిలను అనేక ఇబ్బందులు పెడుతున్న వార్డెన్ ను పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నగర కార్యదర్శి అసంపెల్లి వినయ్ సాగర్ , సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

# 15 వేలు ఇస్తమని రైతులను మోసం చేశారు:బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి



కరీంనగర్, జనవరి 6(భారత శక్తి):రైతులకు పెట్టుబడి సహాయాన్ని పెంచుతామని, రైతుభరోసా కింద ఏటా ఎకరానికి రూ.15,000 ఇస్తామని ఆశలు చూపి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రూ .12 వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని నిలువునా మోసం చేసిందని, కాంగ్రెస్ అంటేనే మోసానికి, నమ్మకద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్ లాంటిదని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కరీంనగర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విమర్శించారు. సోమవారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సభల్లో ప్రతి చోట రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "ఇప్పుడైతే 10 వేలు, మాకు ఓటేస్తే 15వేలు ఇస్తం" అని ఊరించిందని, కాంగ్రెస్ మేనిఫెస్టో , ఆరు గ్యారంటీల్లో ఈ పథకం వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. రైతాంగాన్ని అప్పుడు నమ్మించి ఓట్లు కొల్లగొట్టి గద్దెనెక్కారని ఆరోపించారు. ఇప్పుడు మాటలు మారుస్తూ రైతులను దారుణంగా వంచిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ఆశలను కాంగ్రెస్ అడియాసలు చేసిందని, రైతు భరోసాను రైతు గుండెకోతగా మార్చారన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి ప్రతి సీజన్లో రూ.7,500 చొప్పున ఇస్తామని చెప్పి, రూ.6 వేలకు కుదించారని విమర్శించారు. వాన కాలంలో ఎగ్గొట్టిన రైతు భరోసాను కూడా యాసంగితోపాటు కలిపి ఎకరానికి రూ.15 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ సగం మందికి ఎగ్గొట్టడం ద్వారా అదొక చిల్లర నాటకంగా మార్చేశారని.. బోనస్ ఇస్తామన్న హామీ ఉత్త బొగస్సె మిగిలిపోయిందన్నారు. పంటల బీమా పత్తా లేకుండా పోయిందని పేర్కొన్నారు.

# ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన రూ.7.98కోట్ల విలువ చేసే నిషేధిత మత్తు పదార్థాలు

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 06: నిజామాబాద్ డివిజన్ ప్రొహిబిషన్,ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి హన్మంతరావు ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని వివిధ స్టేషన్లలో ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం నమోదైన 71కేసుల్లో నిషేధిత మత్తు పదార్థాలైనటువంటి ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన రూ.7.98కోట్ల విలువ చేసే నిషేధిత మత్తు పదార్థాలను ధ్వంసం చేసినట్టు జిల్లా ఎక్సైజ్ అధికారి హన్మంత్ రావు తెలిపారు.

జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్ లో గల శ్రీ మెడికేర్ సర్వీసెస్ కెమికల్ ఫ్యాక్టరీలో సోమవారం 1285.25 కేజీల ఎండు గంజాయి, 32.585 కిలోల అల్ప్రా జోలం, 71.845 కిలోల డైజోఫామ్, 114 గంజాయి మొక్కలు కాల్చి వేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐలు విజయ్ కుమార్, మధుసూదన్ రావు, షాకిర్ అహ్మద్, సత్యనారాయణ, ఎస్సై విక్రమ్ కుమార్, నగేశ్, సిబ్బంది పాల్గొన్నారు.





# కలెక్టరేట్ లో సంచార చేపల వాహనంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్







(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 06: ఇందిరా మహిళా శక్తి (ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం) పథకం క్రింద మంజూరు అయిన యూనిట్ స్థాపించి ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో సంచార చేపల అమ్మకం వాహనం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద 10 లక్షల రూపాయలతో సంచార చేపల అమ్మకం వాహనం గాంధారి మండలం స్వయం సహాయక సంఘ సభ్యురాలు తేజావత్ లత కు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 4 లక్షలు సభ్యురాలు వాటా కాగా, 6 లక్షలు సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సంచార చేపల అమ్మకం వ్యాపారం నిమిత్తం నితం శిక్షణ లో 5 రోజుల పాటు సభ్యురాలికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ వ్యాపారంలో మంచి రుచి గల కొత్త వంటకాలు తయారు చేసి వ్యాపారం చేయాలని తెలిపారు. చేపల సరఫరాకోసం మత్స్య శాఖాధికారులు సహకారం పొందాలని, చేపల సరఫరా చేసే వారితో టై అప్ చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు తేజావత్ లత మాట్లాడుతూ, ఇంటిలో తయారు చేసే వంటకాల మాదిరిగా రసాయనాలు లేని వంటకాలు తయారు చేసి అమ్మకాలు చేపడతామని తెలిపారు. ఇతర ప్రాంతాల్లో అమ్మకాలు జరుపెవిధంగా సంచార వాహనాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. వ్యాపారంలో రాణించి మరికొందరికి ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మత్స్య శాఖాధికారి శ్రీపతి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి వృద్ధి అధికారి మురళీ కృష్ణ, గాంధారి మండల సమైఖ్య అధ్యక్షురాలు పుష్పరాణి, మహిళా సభ్యురాల్లు, ఎపిఎం, తదితరులు పాల్గొన్నారు.

# కేటిఆర్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఇక సహించబోం

## గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్లనే కేబుల్ బ్రిడ్జి మీద డైనమిక్ లైట్లు వెలగడం లేదు

## రూపాయి నిధులు తేని బండి సంజయ్ కుమార్ కు రైతు భరోసా పై భరోసా లేదట: సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఫైర్



కరీంనగర్, జనవరి, 6 (భారత శక్తి):కెటిఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం పై అనవసర ఆరోపణలు అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ఇక కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు చూస్తూ ఊరుకోరని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ పది సంవత్సరాలయినా చేయనోల్లు ఒకేసారి ఇరవైఒక్క వేల కోట్లు రుణమాఫీ చేసి ఇచ్చిన మాట ప్రకారం అయిదు వందలు బోనస్ ఇచ్చి రెండు పంటలకు కలిపి ఒకేసారి రైతు భరోసా ఇస్తుంటే ఓర్వలేక మాట్లాడుతున్న కెటిఆర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు వడగళ్ల వానకు నష్టపోయిన పంటలను పరిశీలించడానికి గంగాధర మండలం వచ్చి నష్ట పరిహారం ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వని ఇతనికి రైతుల గురించి మాట్లాడే అర్హత ఉందా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం నగరంలోని ఓ హొటల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసులో ఏవన్ ముద్దాయి గా ఉండి విచారణకు సహకరించకుండా పారిపోయాడని, చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని గుర్తుచేశారు. కరీంనగర్ పార్లమెంటులో పరిధిలో ఒక రూపాయి నిధులు తేని బండి సంజయ్ కుమార్ కు రైతు భరోసా పై భరోసా లేదనడం సిగ్గుచేటని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వడం వల్లే ఆగిపోయిన స్మార్ట్ సిటీ పనులు కొనసాగుతున్నాయని,మల్టీపర్పస్ పార్క్ పనులు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల పనులు, రాష్ట్ర ప్రభుత్వ వాటా కేంద్ర ప్రభుత్వ వాటా ఇవ్వడం వల్లే ఆగిపోయిన పనులు కొనసాగుతున్నాయని గుర్తుచేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఇవన్నీ జరుగుతున్నట్టు భ్రమలు కల్పిస్తున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. మానేర్ రివర్ ఫ్రంట్ పనులు కొనసాగుటకు రెండు వందల ముప్పై నాలుగు కోట్లు కాంట్రాక్టర్ తో ఒప్పందం కుదిరిందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొట్టుక పోయిన మానేర్ రివర్ ఫ్రంట్ చెక్ డ్యాంల నష్టపరిహారం కాంట్రాక్టర్ చెల్లించే విధంగా నివేదిక ప్రభుత్వానికి వెళ్లిందని త్వరలో కాంట్రాక్టర్ నుండి రికవరీ జరుగుతుందని నరేందర్ రెడ్డి చెప్పారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్లనే కేబుల్ బ్రిడ్జి మిద డైనమిక్ లైట్లు వెలగడం లేదని, దానిపై కొందరు బి ఆర్ ఎస్ నాయకుల తెలివి మోకాళ్ల వద్ద ఉన్నట్టు అవగాహన లేకుండా ఆరోపణలు చేస్తున్నారని, ఇక నుంచి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు.వేలం వేసి వదిలేసిన అంగారక టౌన్ షిప్ ను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని, సుడా నిధులతో అభివృద్ధి చేపడుతున్నామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ భూమాగౌడ్, నాయకులు ఆర్ష మల్లేశం, మెండి చంద్రశేఖర్, గంట శ్రీనివాస్, ఆకుల నర్సయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జీడి రమేష్, జక్కుల మల్లేశం, కొట్టె ప్రభాకర్, వాడే వెంకట్ రెడ్డి, మేరాజ్, అశ్రఫ్, శేహెన్షా, పెద్దిగారి తిరుపతి, సుదర్శన్, ఎల్లారెడ్డి, హనీఫ్, మహమ్మద్ భారీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందెములు నిర్వహించుట పాల్గొనుట చట్టరీత్యా నేరం: జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్



కడప జనవరి,6(భారత శక్తి ):కోడి పందెములు నిర్వహించుట, పాల్గొనుట చట్టరీత్యా నేరం అని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్నారు.సోమవారం స్థానిక కార్యాలయంలోని సభా భవనంలో ప్రజా వినుతుల పరిష్కార వేదిక నందు కోడి పందెములు నిర్వహించుట - పాల్గొనుట చట్టరీత్యా నేరం అనే గోడపత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ కోడి పందెములు నిర్వహించుట - పాల్గొనుట చట్టరీత్యా నేరం మని జీవ జంతు సంరక్షణ చట్టం సెక్షన్ 34/1960 మరియు సెక్షన్ 10/1974 ప్రకారం కోడి పందెములు నిర్వహించుట చట్టరీత్యా నేరం అన్నారు. అందులో పాల్గొన్నవారు గాని, ప్రోత్సహించిన వారు గాని ఏ స్థలములో నిర్వహిస్తారో వారికి కూడా వర్తిస్తుందన్నారు. కోడి పందెములు నిర్వహించినచో 144 సి ఆర్ పి సి ప్రకారం శిక్షార్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ శారదమ్మ, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు, జిల్లా పరిషత్తు సీఈవో ఓబులమ్మ, సంవర్ధక శాఖ అధికారులు వెంకట రమణయ్య, లీలా స్వర్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పీఎస్ఆర్ గార్డెన్స్ లో జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 6 (భారత శక్తి):జిల్లా గ్రామీణాభివృద్ధి - ఈజీ ఎం ఎం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా నేపథ్యంలో సోమవారం పీఎస్ఆర్ గార్డెన్స్ చల్వాయిలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్శిలించి, అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50 ప్రత్యేకమైన డైరెక్ట్ ప్లేస్మెంట్ ఇచ్చే కంపెనీలకు, ప్రత్యేకమైన స్టాల్స్ ను ఏర్పాటు చేసి, మరియు 30 శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించే స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలుపుతూ జాబ్ మేళాకు వచ్చే యువతకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తూ, వచ్చిన యువతకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.నేడు నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీ లలో ఉద్యోగం పొందే విధంగా, మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, డిపిఎం ఏ సతీష్ , ఏ పీఎం డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం బ్యూరో, భారత శక్తి, జనవరి 6:ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.సత్తుపల్లి మండలం గంగారం పి.హెచ్.సి. కు చెందిన ఎన్. మారేశ్వరి తాను కాంటిన్జెంట్ వర్కర్ గా పని చేస్తున్నానని, తనకు నెలకు 5 వేల రూపాయల జీతం ఉందని, గత 30 నెలలుగా హెచ్.డి.ఎస్. బడ్జెట్ లేదని వేతనం ఇవ్వడం లేదని, పెండింగ్ వేతనాలు ఇప్పిస్తూ ఫుల్ టైం లేదా పార్ట్ టైం కాంటిన్జెంట్ వర్కర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన ఆదూరి శిరిషా తాను నిరుపేద ఎస్సి కుటుంబానికి చెందిన మహిళ అని, గతంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కారేపల్లి మండలానికి చెందిన బాదావత్ రాము ఏన్కూరు మండలం గార్లోడ్డు గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నారాయణరావును పర్నా అనంత రామయ్య ట్రస్ట్ కు చేసిన అక్రమ డిప్యూటేషన్ ను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ కు రాస్తూ దేవాదాయ శాఖ దగ్గర నుంచి నివేదిక తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆంగ్లంలో సంభాషించేలా తయారు చేయాలి:జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం బ్యూరో, భారత శక్తి జనవరి 6: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి అనర్గళంగా ఆంగ్లంలో సంభాషించేలా తయారుచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి కొణిజెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని జిల్లాలో ముందస్తుగా 16 పాఠశాలల్లో ప్రారంభించి, తరువాత మరో 18 పాఠశాలలకు విస్తరించడం జరిగిందని, మొత్తం 61 మంది హైస్కూల్ టీచర్స్ కు ఒక రోజు వర్క్ షాప్ లో అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. రోజువారి జీవితంలో మాట్లాడే విధంగా పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాలలను సందర్శించే సమయంలో ఇంగ్లీషులో పరిజ్ఞానం ఉన్నప్పటికీ కొంతమంది విద్యార్థులు మాట్లాడేందుకు భయపడటం, సిగ్గు పడటం గమనించానని, దీనిని తొలగించేలా మనం పని చేయాలని అన్నారు. తరగతి గదిలో బ్యాక్ బెంచ్ లో కూర్చున్న విద్యార్థులను సైతం భాగస్వామ్యం చేయాలని, దానికి తగిన విధంగా వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ తరగతి గదులలో పిల్లలను అధికంగా భాగస్వామ్యం చేయాలని, వివిధ రకాల సందర్భాలను వారికి తెలియజేస్తూ పిల్లలతో అధికంగా మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. రోజువారి జీవితంలో జరిగే అంశాలను ఆంగ్లంలో తెలిపే విధంగా విద్యార్థులను తయారు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు ఆంగ్లం తెలిస్తే పోటీ ప్రపంచంలో ఇతరులతో కమ్యూనికేట్ చేయడం చాలా సులభం అవుతుందని అన్నారు. మనం చేపట్టే కార్యక్రమం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్వ్యూలలో చాలా ఉపయోగపడుతుందని, తక్కువ సమయంలో మన గురించి ఇతరులకు తెలిపేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని, ప్రతి విద్యార్థిపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ..... పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వీలుగా ఉపాధ్యాయులకు ఒక రోజు వర్క్ షాప్ ద్వారా శిక్షణ అందించడం జరిగిందని, ఇందులో ఉత్సాహంగా ఉపాధ్యాయులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వర్క్ షాప్ లో తెలుసుకున్న అంశాల గురించి ఫీడ్ బ్యాక్ అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వర్క్ షాప్ లో తెలిపిన పద్ధతులను ఉపయోగించాలని, విద్యార్థుల్లో విశ్వాసం పెంచి ధైర్యంగా ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, ఏ.ఏం.ఓ. రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి అబ్రహం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి, వి.కే.ఎన్ లెర్న్ వర్క్ షాప్ చీఫ్ మెంటర్స్ ఆస్ర , పవిత్ర దీక్షిత్, ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ జే జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ బెస్ట్ సెక్రటరీగా చుంచు రమేష్







ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 6 (భారత శక్తి): ములుగు లయన్స్ క్లబ్ కు అవార్డులు బెస్ట్ సెకండ్ సెక్రటరీగా ములుగు లయన్ సెక్రటరీ చుంచు రమేష్ అవార్డును అందుకున్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 ఎఫ్, రీజన్ వన్ పెద్దిస్ రీజన్ మీట్ కార్యక్రమం కె.ఎల్.ఎమ్ కన్వెన్షన్ చింతగట్టు హనుమకొండ నందు అంగరంగ వైభవంగా జరిగినది. పెద్ది రీసన్ మీట్లో మూడు జోన్లలో 12 లయన్స్ క్లబ్బులు పాల్గొన్నారు. క్లబ్ ల వారీగా వారి యొక్క సేవా కార్యక్రమాలు బ్యానర్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ రీజన్ మీట్ లో ములుగు లయన్స్ క్లబ్ చేసిన సేవా కార్యక్రమాలకు అనేక అవార్డులు వరించాయి. ఫస్ట్ బెస్ట్ స్కార్ప్ బుక్,సెకండ్ బెస్ట్ ఫోటో ఎగ్జిబిషన్,సెకండ్ బెస్ట్ నీడ్ బేసిక్ ఆక్టివిటీస్, అంగర్ రిలీఫ్ అవార్డులతో పాటు సెకండ్ బెస్ట్ సెక్రెటరీగా చుంచు రమేష్ ములుగు లయన్స్ క్లబ్ సెక్రటరీ రీజన్ మీట్ లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఏ.వి గురువారెడ్డి ఆర్థోపెటిక్ సర్జన్ కిమ్స్, షైన్ హాస్పిటల్ హైదరాబాద్ వారు మాట్లాడుతూ రూరల్ ఏజెన్సీ ప్రాంతాలలో ములుగు లయన్స్ క్లబ్ యొక్క సేవ కార్యక్రమాలు అవసరార్థులకు అందించడంలో ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పెద్ది రేవతి రీజన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ములుగు చుట్టుపక్కల గ్రామాలలో ములుగు లయన్ క్లబ్ యొక్క సేవ కార్యక్రమాలు చేపడుతూ అవగాహన సదస్సులు అంగర్ రిలీఫ్,కంటి పరీక్షలు డయాబెటిక్ పరీక్షలు, చలికాలంలో చలి దుప్పట్లు పంపిణి,స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సులు నోట్ బుక్స్ ఆల్ ఇన్ వన్ బుక్స్ స్కూల్ బ్యాగ్స్ పంపిణి చేస్తున్నారని క్లబ్ సభ్యులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో టి 20 ఎఫ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి మల్టిపుల్ కౌన్సిల్ సెక్రెటరీ ఎన్ వెంకటేశ్వరరావు, ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ కె చంద్రశేఖర్ ఆర్య, సెకండ్ వై డిస్ట్రిక్ట్ గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి, పిడిజీలు సుధాకర్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాసరావు,కన్నా పరశురాములు,ముచ్చ రాజిరెడ్డి 320%ట% జిల్లా క్యాబినెట్ మెంబర్లు ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు ప్రెసిడెంట్ లయన్ మెరుగు రమేష్ సెక్రెటరీ లయన్ చుంచు రమేష్ కోశాధికారి ఎస్ రవీందర్ రెడ్డి లయన్ కొండి సాంబశివ, లయన్ ఎస్ కమలాకర్ రావు, లయన్ డాక్టర్ పూజారి రఘు,లయన్ డి.శ్రీనివాన్,లయన్ ఆడిపు రాజు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు320 ఎఫ్, రీజన్ వన్ పెద్దిస్ రీజన్ మీట్ కార్యక్రమం కె.ఎల్.ఎమ్ కన్వెన్షన్ చింతగట్టు హనుమకొండ నందు అంగరంగ వైభవంగా జరిగినది. పెద్ది రీసన్ మీట్లో మూడు జోన్లలో 12 లయన్స్ క్లబ్బులు పాల్గొన్నారు. క్లబ్లవారీగా వారి యొక్క సేవా కార్యక్రమాలు బ్యానర్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ రీజన్ మీట్ లో ములుగు లయన్స్ క్లబ్ చేసిన సేవా కార్యక్రమాలకు అనేక అవార్డులు వరించాయి. ఫస్ట్ బెస్ట్ స్కార్ప్ బుక్,సెకండ్ బెస్ట్ ఫోటో ఎగ్జిబిషన్,సెకండ్ బెస్ట్ నీడ్ బేసిక్ ఆక్టివిటీస్, అంగర్ రిలీఫ్ అవార్డులతో పాటు సెకండ్ బెస్ట్ సెక్రెటరీగా చుంచు రమేష్ ములుగు లయన్స్ క్లబ్ సెక్రటరీ రీజన్ మీట్ లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఏ.వి గురువారెడ్డి ఆర్థోపెటిక్ సర్జన్ కిమ్స్, షైన్ హాస్పిటల్ హైదరాబాద్ వారు మాట్లాడుతూ రూరల్ ఏజెన్సీ ప్రాంతాలలో ములుగు లయన్స్ క్లబ్ యొక్క సేవ కార్యక్రమాలు అవసరార్థులకు అందించడంలో ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పెద్ది రేవతి రీజన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ములుగు చుట్టుపక్కల గ్రామాలలో ములుగు లయన్ క్లబ్ యొక్క సేవ కార్యక్రమాలు చేపడుతూ అవగాహన సదస్సులు అంగర్ రిలీఫ్,కంటి పరీక్షలు డయాబెటిక్ పరీక్షలు, చలికాలంలో చలి దుప్పట్లు పంపిణి,స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సులు నోట్ బుక్స్ ఆల్ ఇన్ వన్ బుక్స్ స్కూల్ బ్యాగ్స్ పంపిణి చేస్తున్నారని క్లబ్ సభ్యులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో టి 20 ఎఫ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి మల్టిపుల్ కౌన్సిల్ సెక్రెటరీ ఎన్ వెంకటేశ్వరరావు, ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ కె చంద్రశేఖర్ ఆర్య, సెకండ్ వై డిస్ట్రిక్ట్ గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి, పిడిజీలు సుధాకర్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాసరావు,కన్నా పరశురాములు,ముచ్చ రాజిరెడ్డి 320%ట% జిల్లా క్యాబినెట్ మెంబర్లు ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు ప్రెసిడెంట్ లయన్ మెరుగు రమేష్ సెక్రెటరీ లయన్ చుంచు రమేష్ కోశాధికారి ఎస్ రవీందర్ రెడ్డి లయన్ కొండి సాంబశివ, లయన్ ఎస్ కమలాకర్ రావు, లయన్ డాక్టర్ పూజారి రఘు,లయన్ డి.శ్రీనివాస్,లయన్ ఆడిపు రాజు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

# దేశ, రాష్ట్ర కాంగ్రెస్ నేతలను కలిసిన అల్ఫోర్స్ అధినేత





కరీంనగర్, జనవరి 6(భారత శక్తి):ఏఐసిసి కార్యదర్శి కుసుమ కుమార్, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావులను సోమవారం కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.. నిర్మల్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వారిని ప్రత్యేకంగా కలిసి పులబోకెను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైద్యానికి ఎల్ఓసి రూ. 2.00 లక్షల ఆర్థిక సహాయం అందించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 06: ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని తాండూర్ గ్రామానికి చెందిన దూదేకుల నసీర్ అనారోగ్యంతో బాధపడుతూ, ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యులు వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న దూదేకుల నసీర్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 2,00,000 రూపాయల ఎల్ఓసి అందించారు.కుటుంబ సభ్యులు ఆనందంతో ఎమ్మెల్యే మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందేజేసిన ఏఐవైఎఫ్ నాయకులు




కరీంనగర్, జనవరి 6 (భారత శక్తి):జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ విభాగం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి వినతి పత్రం అందేశారు. సోమవారం కేంద్రంలోని ఆడిటోరియంలో జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన అనంతరం యుగంధర్ మాట్లాడుతూప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ, క్రిటికల్ కేర్ వైద్యం లేకపోవడం మూలంగా రోగులు అత్యవసర సమయంలో చికిత్స కోసం వస్తున్న ప్రజలకు సరైన వైద్యం లేకపోవడంతో హైదరాబాద్, వరంగల్ జిల్లాలకు వెళ్ళడం జరుగుతుందన్నారు. క్రిటికల్ పొజిషన్లో వాహనాల్లో వెళుతున్న సందర్భంలో చాలామంది చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారని, ఉమ్మడి జిల్లాకు ప్రధాన కేంద్రమైన కరీంనగర్ లో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ వైద్య సౌకర్యం అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఉత్తర తెలంగాణకి తలమానికంగా ఉన్న కరీంనగర్లో క్రిటికల్ కేర్ వైద్య లేకపోవడం మూలంగా ప్రజలు నానా రకాల ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఆయన వెంట నగర కార్యదర్శి చెంచాల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పై సమగ్ర పరిశీలన చేపట్టిన ఎంపీడీవో

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 06:తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇంటిని నిర్మించి



ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల హామీల్లో భాగంగా అర్హులైన లబ్ధిదారులను గత కొన్ని రోజులుగా సర్వే నిర్వహించి గుర్తించడం జరిగినది.

అట్టి చేపట్టిన సర్వే ను సోమవారం బోనకల్ మండలం అభివృద్ధి అధికారిని ఆర్. రమాదేవి మండల పరిధిలోని పెద్ద బీరవల్లి ,రావినూతల గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్ల కు వెళ్లి పరిశీలించుట జరిగినది. లబ్ధిదారులను వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్ద బీరవల్లి కార్యదర్శి రాము, రావినూతల ఇంచార్జి కార్యదర్శి డి వినోద్, పంచాయతీ గుమస్తా పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని ఉపనదిలో దొంగలు పడ్డారు.!

## -మీడియా ముసుగులో అక్రమ ఇసుక దందా.!

## -నిషారాత్రిలో అడ్డుఅదుపు లేకుండా ఇసుక రవాణా.!

## -రెవెన్యూ, అధికార పార్టీ నేతలు, ప్రధాన పత్రికల పాత్రికేయులు అక్రమ దందాలో మిలాకత్

## -అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్న కిన్నెరసాని

## -గత నెల రోజులుగా యథేచ్ఛగా సాగుతున్న దందా.!

## -ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి.!




భద్రాద్రి జిల్లా బ్యూరో, జనవరి 06 (భారతశక్తి):ప్రజాస్వామ్యంలో ఫోర్త్ పిల్లర్ గా పిలవబడే మీడియాలో కొందరూ (ప్రధాన పత్రికలు) బూర్గంపాడు మండలంలో అక్రమాలతో రాజ్యమేలుతున్నారు. అవినీతి, అక్రమాలను వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సామాజిక బాధ్యతగా వ్యవహరించాల్సిన జర్నలిస్టులు కోట్లు సంపాదించేలనే లక్ష్యంతో అక్రమాలకు తెరలేపుతూ అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రధాన పత్రికలలో, శాటిలైట్ ఛానెల్ లో వర్కింగ్ జర్నలిస్టులుగా చలామణి అవుతూ, మీడియా అనే ముసుగు వేసుకున్న కొందరూ జర్నలిస్టులు, అధికార పార్టీ నేతలు, మాజీ జెడ్పిటిసి, రెవెన్యూశాఖ సిబ్బంది సహాయంతో గత నెల రోజులుగా సహజ సంపదను అక్రమంగా ఎల్లలు దాటిస్తున్నారు. తిలపాపం తలపిడికెడు అన్న చందంగా మీడియా, అధికార పార్టీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ, రెవెన్యూశాఖ సిబ్బంది కలిసి నిషారాత్రిలో ఇసుకను లారీలతో డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలంలోని సోంపల్లి, బుడ్డగూడెం, ఉప్పుసాక, నాగారం గ్రామాలోని సరిహద్దుల్లో ఉన్న కిన్నెరసాని ఉపనది నుండి అక్రమంగా ఇసుకను భారీ యంత్రాల సహాయంతో టిప్పర్లలో లోడు చేసి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించి లక్షలు తమఖాతాలో వేసుకుంటున్నారు.

::సోంపల్లి గ్రామంలో పాత్రికేయులు అక్రమంగా ర్యాంపు::

బూర్గంపాడు మండల పరిధిలోని కిన్నెసాని పరివాహక ప్రాంతమైన సోంపల్లి గ్రామంలో రెవెన్యూ సిబ్బంది, అధికార పార్టీకి చెందిన నాయకులు, ప్రధాన పత్రికలలో పనిచేసే కొందరూ పాత్రికేయులు కలిసి నెల రోజులుగా అక్రమంగా ఇసుక ర్యాంపు ను ఏర్పాటు చేసుకొని జేసిబి యంత్రాలతో టిప్పర్లల్లో లోడుచేసి నిరంతరాయంగా డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించి లక్షలు గడిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన అధికారులు కంచె చేను మేసిన చందంగా అధికార పార్టీ నాయకులు, ప్రధాన పత్రికలలో పనిచేసే కొందరూ పాత్రికేయులు కలిసి అక్రమ ఇసుక రవాణా చేస్తుంటే చూసే వారు ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు, ప్రజాపాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అవినీతి, అక్రమాలను వెలికితీయాల్సిన ప్రధాన పత్రికల జర్నలిస్టులు కొందరూ మీడియా ముసుగులో అక్రమ ఇసుక దందా చేస్తుంటే స్థానిక ప్రజానీకం ఇండ్లలో దుమ్ము, దూళి, పడి రహదారులు పాడవుతున్నాయనే ఆవేదనను వ్యక్తం చేస్తూ.. బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్థం గాక లోలోపల మదన పడుతున్నారు.

::మాజీ జెడ్పిటిసి అక్రమ ఇసుక దందా..::

బుడ్డగూడెం గ్రామంలో అధికార పార్టీకి చెందిన మాజీ జెడ్పిటిసి,అతని అనుచరులు పట్టపగలే కిన్నెరసాని ఉపనది లో జేసిబి పెట్టి ట్రాక్టర్లు ద్వారా ఇసుకను మైదాన ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల ప్రక్కన డంపు చేసి రాత్రి లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. బుడ్డగూడెం గ్రామస్థులను ప్రసన్నం చేసుకోని, ప్రశ్నించకుండా గిరిజనులకు గోవులను కోనుకోవడాని దానంగా ఇచ్చి యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారు. మాజీ జెడ్పిటిసి చేసే అక్రమ దందాలకు అధికారుల సపోర్టు పుష్కలంగా ఉండడంతో ప్రశ్నించాల్సిన గొంతుకలు మూగబోతున్నాయి. అర్ధరాత్రి 2 రెండు గంటల నుండి అక్రమ ఇసుక టిప్పర్లను బుడ్డగూడెం జంక్షన్ నుండి జింకలగూడెం మీదుగా సీతారమా ప్రాజెక్టు వెంబడి రవాణా చేస్తూ చెక్ పోస్ట్ ను దాటిస్తున్నారు. ప్రధాన పత్రికల పాత్రికేయులు కావడంతో ఎవరూ నోరు మెదపడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు.

::ఒకరిని చూసి మరోకరు ఇసుక దందా.!

మండలంలోని ప్రధాన పత్రికల పాత్రికేయులు చేస్తున్న అక్రమ ఇసుక దందాను చూసి అదే మండలానికి చెందిన శాటిలైట్ ఛానెల్, యుట్యూబ్ ఛానెల్, పిడిఎఫ్ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులు కిన్నెరసాని ఉపనది పరివాహక గ్రామాలైన నాగారం, ఉప్పుసాక ప్రాంతాల్లో అక్రమ ఇసుక దందా తగ్గేదెలా అంటూ వారి పంథాను జులుంపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న బూర్గంపాడు మండల రెవెన్యూ అధికారులు, అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు, మాజీ జెడ్పిటిసి, ప్రధాన పత్రికల జర్నలిస్టులు, శాటిలైట్ ఛానెల్, యూట్యూబ్, పిడిఎఫ్ పత్రికలలో పనిచేసే మీడియా మిత్రులు అడ్డుఅదుపు లేకుండా చేసే అక్రమ ఇసుక దందాను అరికట్టాలని జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులను స్థానిక ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.






# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించండి,

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 06: ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పలు సమస్యలపై జిల్లాలోని ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వాటిపై చర్యలు చేపట్టాలని తెలిపారు. భూ సమస్యలు, రైతు భరోసా, పెన్షన్లు, ఇతర సమస్యలపై అర్జీలను సమర్పించారు. ఈ రోజు (96) దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను వేగవంతం చేయాలని, ఇప్పటికే సర్వే చేసిన వివరాల్లో రూఫ్ వివరాలు, గోడల వివరాలు పరిశీలించాలని అన్నారు.

ఇంతకుముందు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లు, దివ్యంగుల లబ్ధిదారులకు పంపిణీ చేసిన రెండు పడక గదుల ఇళ్లు వివరాలు రేపటి లోగా సమర్పించాలని ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఇండ్ల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.వచ్చే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామాల్లో ముందస్తు ప్రణాలికలు సిద్ధం చేయాలని అన్నారు. గత వేసవి కాలంలోని సమస్యలు దృష్టిలో ఉంచుకొని వచ్చే వేసవి లో త్రాగు నీటి సమస్యలు రాకుండా అద్దె బోర్లు పరిశీలించాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని, మురికి కాల్వల్లోని చెత్తను తొలగించాలని, మురికి కాలువల్లోని నీరు రోడ్ల పైకి రాకుండా చూడాలని తెలిపారు. వేసవిలో మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలన్నారు. ఆస్తి పన్ను వంద శాతం



వసూలు చేయాలనీ తెలిపారు. నర్సరీల్లో మొక్కలను వందశాతం సంరక్షించాలని తెలిపారు. డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహాల్లో నీటి ఎద్దడి రాకుండా చూడాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వారి క్షేత్ర పర్యటనలో అన్ని అంశాలపై సమీక్షించాలని, పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 1981వ బ్యాచ్ ది అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

## నాలుగు దశాబ్దాలకు కలుసుకున్న మిత్రులు

## చిరకాలం కలిసిండాలన్న జడ్జి వేణుగోపాల్



కరీంనగర్, జనవరి 6(భారత శక్తి):ఓనమాలు నేర్వాలని అనుకున్నా కానీ అందనంత ఎదిగావురా నాన్న...అనే పాటను గుర్తుచేసుకుంటూ నాలుగు దశాబ్దాలకు శిశు నుంచి పదవతరగతి వరకు కలిసి చదువుకున్న 1981వ బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం నగరంలోనీ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో రాత్రి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని కంట తడిపెడుతూ ఆలయి బలయి చేసుకొన్నారు. ఎక్కడెక్కడో విదేశాల్లో వేరే రాష్ట్రాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు అందరూ 44 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాల కు వచ్చి , చిన్నప్పటి ఎన్నెన్నో అనుభూతులు , జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ పాఠశాల మొత్తం తిరుగుతూ క్లాస్ రూముల్లో కూర్చుని కాసేపు ఉద్వేగానికి లోనయ్యారు.ఉపాధ్యాయులను తోటి సహచర విద్యార్థిని విద్యార్థులను గుర్తు చేసుకుంటూ వారి ఆనందానికి. అవధుల్లేవు.. కాసేపు ఆటపాటలతో చిన్ననాటి చిలిపి పనులను గుర్తు చేసుకొని ఒకరికొకరు బాగోగోలు తెలుసుకొన్నారు. అనంతరం శ్రీపురం కాలనీ లోని పూర్వ విద్యార్థి ఇంజనీర్ కోల అన్నారెడ్డి నివాసానికి వెళ్లి అక్కడ అందరూ కలిసి చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ సంతోషంలో తెలియాడారు .

సమ్మేళనానికి హైకోర్టు జడ్జి ఈ.వి. వేణుగోపాల్ హాజరై మాట్లాడుతూ 44 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ చిన్నప్పుడు చదువుకున్న చోటికి వచ్చి కలుసుకోవడం ఎంతో సంతోషమైన విషయమని అన్నారు. విద్యార్థులందరూ స్నేహపూర్వక ధోరణిలో చిరకాలం కలిసి ఉండాలని ఆకాంక్షించారు . అనంతరం భోజనాలు ముగించుకొని సాయంత్రం వేళ అందరు వీడ్కోలు చెప్పుకొని వారి వారి ఊర్లకు తిరుగు ప్రయాణమయ్యారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోల అన్నా రెడ్డి , గౌరీశెట్టి రమేష్ , బొల్లం మధు, చాద శ్రీనివాస్, దేవళ్ళ శ్రీధర్ , జనగామ జగత్పాలరావు, సాగి వెంకటరమణారావు , గామినేని రామలింగం , వైద్య దయాసాగర్ , గట్టు రవీందర్ , కొండపల్లి శ్రవణ్ కుమార్ , ప్రకాష్ రావు , పురుమ కృష్ణారెడ్డి , కామారపు చెన్నప్ప , బద్దం రమేష్ , రంగు మహేందర్, సి హెచ్ నగేష్ రెడ్డి , కె.భగవాన్ రెడ్డి , ప్రేమ్ కుమార్ ముందడ , కమల్ కిషోర్ కర్వా , కాచం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాలు ఎట్టకేలకు మోక్షం

## ఏండ్లుగా ఎదుచూస్తున్న కుటుంబాల్లో వెలుగు నింపిన ముఖ్యమంత్రి

## ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం



కరీంనగర్, జనవరి6(భారత శక్తి):గత పదేండ్లుగా పెండింగ్ లో ఉన్న పంచాయితీ రాజ్ కారుణ్య నియామకాలకు మోక్షం లభించింది....రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవెంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ భేటీలో ఎట్టకేలకు కారుణ్య నియామకాలకు ఆమోదం పడింది.

పదేండ్లుగా ఎదురుచూస్తున్న వారి కళ్లలో ఆనందానికి అవధుల్లేవు..నియామకాలు పొందిన వారి వారి కుటుంబంలో వెలుగునింపిన మహనీయుడని కొనియాడుతూ సిఎం, మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబాల చిత్ర పటానికి టీఎన్జీవోల ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.

దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఫైల్ ఆమోదం పొందడంతో అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారు స్వీట్లు పంపిణీ చేస్తూ వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణ్ రావు, నగర అధ్యక్షులు భరద్వాజ్, అభ్యర్థులు రాహుల్ రెడ్డి, భాగ్య, రఘురాం రెడ్డి, ఆదిత్య, సతీష్, అజిత్, నచికేత రెడ్డి, శ్రీరామ్, సౌజన్య, సీమ, షాహెబ్యాజ్ లు పాల్గొన్నారు.


# దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 06 (భారత శక్తి) : ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి .హెచ్. మహేందర్ జి తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో రావాలని పేర్కొన్నారు.ప్రజావాణిలో మొత్తం 49 వినతులు వచ్చాయి. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, సిపిఓ ప్రకాష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుసేని, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, ఎల్డి ఎం జయ ప్రకాష్, డి డబ్ల్యూ ఓ శిరీష, ఎలక్ట్రిసిటీ డి ఈ నాగేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్థంబాన్ని ఢీకొట్టిన కారు, తృటిలో తప్పిన ప్రమాదం

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 06: కామారెడ్డి పట్టణ కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలోని రుక్మిణి కుంట ప్రాంతంలో విద్యుత్ స్థంబాన్ని కారు ఢీకొనడంతో స్థంభంపై మంటలు చెలరేగాయి. విద్యుత్తు స్థంభం విరిగి కారుపై పడింది. అటువైపుగా ఎవరు ఆ సమయంలో రాకపోవడంతో ప్రమాదం తప్పింది. పక్కనే ఉన్న బైకు ధ్వంసమైంది. ప్రమాద సమయంలో కారులో ఇద్దరు ఉన్నారని తెలుస్తోంది. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# సావిత్రిబాయి, జ్యోతిరావు బాపూలే జాతీయ ఐకాన్ అవార్డులు

## - అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ కో- ఆర్డినేటర్ రవీందర్

భారత శక్తి ప్రతినిధి, మంచిర్యాల, జనవరి 06:అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రథమ భారతీయ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి, జ్యోతిరావు బాపూలే జాతీయ ఐకాన్ అవార్డులు ప్రదానోత్సవం చేస్తున్నట్లు ఆర్గనైజేషన్ మంచిర్యాల జిల్లా కన్వీనర్ మట్టె రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సావిత్రిబాయి పూలే 194 వ జయంతి, అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా జాతీయ స్థాయి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు.

ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో గల సామాజిక సేవ చేసే దృక్పథం కలిగిన ప్రతి ఒక్కరికి సకల మర్యాదలతో సన్మానం చేస్తున్నారమని, వారిని హైదరాబాద్ లోని రవీంద్ర భారతి, మెయిన్ హాల్ లో జనవరి 20వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అవార్డు ప్రధాన ఉత్సవం జరుగుతుందని తెలిపారు.

ఈ అవార్డ్స్ కు సంఘ సంస్కర్తలు, సినిమా నటులు, ఉపాధ్యాయులు, రైతులు, విద్యావేత్తలు, ఉద్యమకారులు, కళాకారులు, సాహితీవేత్తలు, న్యాయవాదులు, కులవృత్తులు, టీవీ కళాకారులు, పండితులు, పురోహితులు, జ్యోతిష్కులు, మిమిక్రీ కళాకారులు, పర్యావరణ వేత్తలు, దర్శకులు, ప్రొడ్యూసర్లు, ప్రొఫెసర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, గాయకులు, నాట్య మరియు స్టేజి



కళాకారులు, స్టంట్ మరియు కరాటే మాస్టర్లతో పాటు ఇతర అన్ని కళలు నైపుణ్యం కలిగిన ప్రతి ఒక్కరికి తాము సకల మర్యాదలతో సన్మానం చేసి జాతీయస్థాయి పురస్కారం ఇచ్చుటకు నిర్ణయించినామని రవీందర్ చెప్పారు. అవార్డులకు నిర్దేశిత ఫారం.. తగు డాక్యుమెంట్స్ తో జనవరి 15 వరకు 93475-69095 ఫోన్ నెంబర్ కు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# దేవాలయాలను నిర్వహించుకునే సత్తా హిందువులకు వుంది : కోటేశ్వర శర్మ



భారత శక్తి ప్రతినిధి, విజయవాడ, జనవరి 06:మన ఆలయాలను మన సంప్రదాయం ప్రకారమే నిర్వహించుకుందామని విశ్వ హిందూ పరిషత్ కేంద్రీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి కోటేశ్వరశర్మ అన్నారు. దేవాలయాల వంశపారంపర్య ధర్మకర్తలు, అర్చకులు, అక్కడి భక్తులు కలిసి ఉమ్మడిగా సహకారభావంతో, భక్తితో ఆలయాలు నిర్వహించుకుంటాం. అందులో ప్రభుత్వ జోక్యం ఉండనక్కరలేదని, దానికి అయోధ్య దేవాలయమే ఓ ఉదాహరణ అని వివరించారు. స్వయం ప్రతిపత్తి ఇవ్వాలనే డిమాండ్ తో దేశవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా మొదటగా విజయవాడ సమీపంలోని కేసరపల్లి వద్ద విశ్వహిందూ పరిషత్ ఆదివారం హైందవ శంఖారావం నిర్వహించింది. ఒకరోజులో రెండున్నర లక్షల భక్తులకు దర్శనాలు సాఫీగా అయోధ్యలో జరుగుతుంటే అలాంటి వ్యవస్థను మన ఊళ్ళో మన ప్రజలు, మన భక్తులు కలిసి ఎందుకు ఏర్పాటు చేసుకోలేము? చేసుకోగలమని ధీమా వ్యక్తం చేశారు. దేవాలయాల వంశపారంపర్య ధర్మకర్తలు, అర్చకులు, అక్కడి భక్తులు కలిసి ఉమ్మడిగా సహకారభావంతో, భక్తితో ఆలయాలు నిర్వహించుకుంటామని, అందులో ప్రభుత్వ జోక్యం ఉండనక్కరలేదని తేల్చి చెప్పారు. దేవాలయాలకు ఒకేరకమైన కేంద్రీకృత నిర్వహణా పద్ధతి లేదని, ప్రతీ దేవాలయానికీ స్థానిక ఆచార సంప్రదాయాలు, రీతి రివాజులూ ఉంటాయన్నారు. కాబట్టి స్థానిక పెద్దలతో ధార్మిక ట్రస్టుల ఏర్పాటుతో ఆలయాలను నిర్వహించాలి అనే విహెచ్‌పి కోరుకుంటోందన్నారు. ఆ మేరకు ఒక ముసాయిదాను తయారుచేశామని పేర్కొన్నారు. ప్రతీ దేవాలయానికీ తనదైన ఆగమశాస్త్రం, సంప్రదాయం ఉన్నాయి. ఆ పద్ధతుల్లో గుడులను నిర్వహించాలి. ఆ పద్ధతిలో దేవాలయాల నిర్వహణ స్వతంత్రంగా జరగాలన్నారు. దేవాలయాల నిర్వహణ ఎవరు చేస్తారు విహెచ్‌పియా, ఆర్ఎస్ఎస్ ఆ అని అడుగుతున్నారని, హిందూ సమాజం నిర్వహిస్తుందని, హిందూ సమాజానికి ఆ శక్తి ఉందని స్పష్టం చేశారు. ధనానికి లోటు లేదు. నిర్వహణా సామర్థ్యానికి లోటు లేదు. హిందువుల్లో అన్ని రకాల శక్తియుక్తులు కలిగినవారు ఉన్నారన్నారు. కొన్ని రోజుల క్రితం జీయర్ స్వామీజీ దేవాలయాల విషయంలో నిరహార దీక్ష చేపట్టారని, ఆ రోజు నుంచీ ఆంధ్రలో దేవాలయాలను ప్రభుత్వం పెత్తనం నుంచి వెనక్కు తీసుకోవాలన్న ఉద్యమం మొదలైందన్నారు. ఆరోజు జియ్యరు స్వామి, పెజావర్ స్వామి ప్రారంభించిన దీక్షను హిందూ సమాజం సరిగ్గా అర్థం చేసుకోలేదని, తర్వాత తిరుపతిలో మార్పు చేర్పుల మీద చిన్నజీయర్ స్వామి పెద్ద ఉద్యమం ప్రారంభించారని, ఆ ఉద్యమం సఫలం కాలేదనిపించిందని, అందరూ కలసి చేద్దామనుకున్నా సాధ్యం కాలేదన్నారు. తర్వాత కమలానంద భారతి స్వామీజీ రంగప్రవేశం చేసారు. ఊరూరా జనజాగ్రుతి చేశారని, రథయాత్రతో రాష్ట్రంలో ప్రతీ దేవాలయం గురించి వివరాలు సేకరించారన్నారు. ప్రతీ దేవాలయాల ఆస్తుల వివరాలు, వాటిలో అన్యాక్రాంతం అయిన వివరాలు సేకరించారు. దేవాలయాల్లో ఆస్తుల వివరాలతో బోర్డులు పెట్టించింది ఆయనే అని తెలిపారు. అలా ఈ ఉద్యమానికి ఎప్పుడో పునాది పడింది. విహెచ్‌పి ఆవిర్భావ సమయం నుంచే దేవాలయాల విముక్తి గురించి ఉద్యమాల నిర్మాణం ప్రారంభించిందని తెలిపారు. బ్రిటిష్ ప్రభుత్వం 1959లో తమిళనాడు ఎండోమెంట్స్ చట్టం రూపొందించారని, ఈస్టిండియా కంపెనీ, తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం చేసిన చట్టాల ద్వారా ఆలయాల నిధుల దుర్వినియోగం ప్రారంభమైందని తెలిపారు. ఆ తర్వాత తమిళనాడు, దాని ఆధారంగా ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖలు ఏర్పడ్డాయి. అప్పట్లోనే సుప్రీంకోర్టు ఎండోమెంట్స్ చట్టాలు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టంగా చెప్పాయన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన నిర్మల్ ఉత్సవాలు.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 06: నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్మల్ ఉత్సవాల వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం వేడుకలు ఐదవ తేదీ నుంచి 7వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్, అదనపు కలెక్టర్లు పరిశీలించారు. పాఠశాలల విద్యార్థులు, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, మహిళా స్వయం సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లలోని వస్తువులను పరిశీలించి అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లా చరిత్రను, సంస్కృతి క వారసత్వాన్ని చాటి చెప్పేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నిర్మల్ మహోత్సవాల కార్యక్రమానికి జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, మొహమ్మద్ మొజాం హుస్సేన్, ఇతర వివిధ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ

## నిత్యజీవితంలో ఓ భాగం కావాలి

## యోగా నిపుణులు పొట్లూరి భలేంద్ర




కరీంనగర్, జనవరి 6(భారత శక్తి) :యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ లాంటిదని, అది మనసు, శరీరం మధ్య సామరస్యాన్ని తీసుకురావడంపై దృష్టి పెడుతుందని , ఆరోగ్యకరమైన జీవనానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో ఒక భాగం కావాలని యోగ నిపుణులు, ప్రాంత విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర అన్నారు. సోమవారం మాధవ సేవ సమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ముందుగా యోగా విశిష్టతను తెలియజేసి ఆసనాలు, ప్రాణాయామం ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంఘచాలక్ రమణాచారి, మాధవ సేవ సమితి అధ్యక్షులు యెలంకి హన్మంతరావు, సమితి సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్ పాల్గొన్నారు.

# కడపలో రిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఎంపీడీవో జోహార్ బాబును పరామర్శించిన రాజేంద్రప్రసాద్.

### -లాయర్ పట్టా తో పాటు రౌడీయిజం పట్టా ఏమన్నా పొందారా?... రాజేంద్రప్రసాద్.

### -చంద్రబాబు దయా దాక్షిణ్యాలతోనే వైయస్సార్ పార్టీ వాళ్ళ పదవులు కొనసాగుతున్నాయని గుర్తుంచుకోండి ... రాజేంద్రప్రసాద్ హెచ్చరిక.



తిరుపతి జిల్లా ప్రతినిధి/ కడప, జనవరి 06, భారత శక్తి : ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ సర్పంచుల సంఘం మరియు పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ నాయకులతో కలసి గాలివీడు మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్ఆర్ పార్టీ నాయకుల చేతిలో దాడికి గురై కడప పట్టణంలో రిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఎంపీడీవో జవహర్ బాబును 05.01.2025 ఆదివారం పరామర్శించి ధైర్యం చెప్పి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయమని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని రాజేంద్రప్రసాద్ హామీ ఇచ్చారు. అనంతరం రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఎంపీడీవోలు అంటే పంచాయతీరాజ్ ఛాంబర్ లో ఒక భాగమని అందుకనే ఎంపీడీవో పైన జరిగినటువంటి దాడిని మొత్తం పంచాయతీరాజ్ వ్యవస్థ పైనే జరిగిన దాడిగా భావిస్తూ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని రాబోయే రోజుల్లో ఏ అధికారి కూడా ఇటువంటి పరిస్థితి రాకుండా చట్టాన్ని కఠినంగా అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలియజేశారు. దాడి చేసిన నిందితుడు సుదర్శన్ రెడ్డికి మద్దతుగా బద్వేల్ లో లాయర్లు చేసినటువంటి నిరసనకు సమాధానంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ లాయర్ పట్టా తో పాటు రౌడీయిజం పట్టా ఏమైనా పొందారా మీరు లాయర్లైతే ఎవరినైనా కొడతారా అటువంటివారిని మందలించేది పోయి మద్దతుగా నిలుస్తారా అని సూటిగా ప్రశ్నించారు. ఇటీవల మండల పరిషత్ అధ్యక్షుల, మున్సిపల్ చైర్మన్ ల, నగర మేయర్ ల, జిల్లా పరిషత్ చైర్మన్ ల ,ఉప సర్పంచ్ ల అవిశ్వాస తీర్మాన పదవీ కాలాన్ని రెండు సంవత్సరాలకి కుదించమని క్యాబినెట్లో ప్రతిపాదనలు పెట్టిన మంత్రులని నిలువరించి ఆ ప్రతిపాదనను తిరస్కరించి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఒక గౌరవాన్ని విలువను ఉంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దయాదాక్షిన్యాలతోనే మీ పదవులు నిలబడ్డాయి అన్న సంగతి గుర్తుంచుకోండి అని వైయస్సార్సీపి ప్రజాప్రతినిధులను రాజేంద్రప్రసాద్ హెచరించారు.

:: మీ జగన్ ఇవ్వలేదు.. చంద్రబాబు నాయుడు ఇచ్చారు ::

గత ముఖ్యమంత్రి ఐదు సంవత్సరాలు పాలనలో ఒక్క రూపాయి నిధులు కూడా సర్పంచులకు గాని ఎంపీటీసీలకు గాని జడ్పిటిసిలకు గాని ఇవ్వక పోగా కేంద్రం ఇచ్చిన నిధులు కూడా దొంగలించి దారి మళ్లించారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గారు ఆరు నెలల వ్యవధిలోనే 6500 కోట్ల రూపాయలు గ్రామాల అభివృద్ధికి నిధులు ఇచ్చారని గుర్తించుకోమని వైయస్సార్ పార్టీ ప్రజాప్రతినిధులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొత్తపు ముని రెడ్డి , జల్లు కొండయ్య, సింగంశెట్టి సుబ్బరామయ్య, చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనుంజయ యాదవ్ సర్పంచ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శులు భూమా గోపాల్ రెడ్డి ,పార్థసారధి రెడ్డి, యనమల సుధాకర్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ పంచాయతీ రాజ్ ఛాంబర్ మరియు సర్పంచుల సంఘం నాయకులు చింత కిరణ్ యాదవ్, కుప్పాల సుబ్బయ్య, సంగటి గంగిరెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రభాకర్ రెడ్డి, నాగార్జున ఆచారి, రామాంజనేయ రెడ్డి, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థలో క్విజోన్- 2025 ఫైనల్ పోటీలు

## నగదు పురస్కారం అందించిన శ్రీపాల్ రెడ్డి

కరీంనగర్, జనవరి 6(భారత శక్తి):సిద్ధార్థ విద్యాసంస్థలో పాఠశాల వ్యవస్థాపకులు కీ.శే.లు నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన క్విజిన్ ఫైనల్ పోటీలు ఘనంగా నిర్వహించగా, గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారాలు ఛైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి అందజేశారు. క్విజొన్ – 2025 ఫైనల్ పోటీలు నగరంలోని భగత్ నగర్ లోగల సిద్ధార్థ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డిగారు జ్యోతిప్రజ్వలన గావించి ఆరంభించారు. ఈ పోటీకి ఫైనల్ రౌండ్లో కరీంనగర్ లోని దాదాపు 08 పాఠశాలలు ఎంపికకాగా లారెల్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం, పారామిత విద్యార్థులు ద్వితీయ స్థానం, ఆల్ఫోర్స్ విద్యార్థులు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ సిద్ధార్థ విద్యాసంస్థల వ్యవస్థాపకులు కీ.శే. దాసరి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం ఇష్టమైనటువంటి సాంఘీకశాస్త్రంలో గత ఎనిమిది సంవత్సరాల నుండి ఈ పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఫైనల్ పోటీలో గెలుపొందిన పాఠశాలలకు ప్రథమ బహుమతిగా



రూ.7,001, ద్వితీయ బహుమతిగా రూ. 5,001 మరియు తృతీయ బహుమతిగా రూ. 2,001 లు నగదు పురస్కారాన్ని అంధ జేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 06: నిర్మల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాలో 91.62 శాతం ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి భద్రతా మసోత్సవాల్లో భాగంగా మండల స్థాయి అధికారులు ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కెజిబివి లను సంబంధిత అధికారులంతా ఎప్పటికప్పుడు తానికిచేస్తూ నివేదికలను అందజేయాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 06:నిర్మల్ జిల్లా కేంద్రంలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపల్ క్వార్టర్స్ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.భూమిపూజ చేశారు. రూ. 61 లక్షల నిధులతో భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, సత్య నారాయణ గౌడ్, మెడిసెమ్మ రాజు, సాధం అరవింద్, రాజు, నరేందర్, శంకర్ పతి, కమల్ నయన్, భూపతి రెడ్డి, భాస్కర్, రమేష్, జమాల్, విలాస్, చారి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అతడు దేశానికే హీరో.. నాకు మార్గదర్శి: రిషభ్ పంత్

టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీకి ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్ ఉంటారు. అలాంటి వ్యక్తికి భారత జట్టులో అతడితో కలిసి ఆడినవారు మరింత గౌరవం ఇస్తారు. ధోనీ తమ మార్గదర్శి అని గర్వంగా చెప్పే క్రికెటర్లూ ఉన్నారు. వారిలో టీమ్ఇండియా యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్ ముందుంటాడు. భారత జట్టుకు రెండుసార్లు ప్రపంచ కప్‌ను అందించిన సారథిగా ధోనీ చిరస్థాయిగా నిలిచిపోతాడని ప్రశంసలు కురిపించాడు. ధోనీని రీప్లేస్ చేయడం చాలా కష్టమని.. ఆ దిశగా తాను సాగుతానని వెల్లడించాడు.



"ధోనీ దేశానికి హీరో. వ్యక్తిగతంగా, క్రికెటర్‌గా అతడినుంచి ఎన్నో అంశాలను నేర్చుకున్నా. ధోనీ ఉన్నాడంటే.. జట్టులో ఎంతో నమ్మకం పెరుగుతుంది. నాకేదైనా సమస్య ఉంటే.. అతడితో పంచుకొంటా. దానికి పరిష్కారం కూడా వస్తుంది. వికెట్ కీపర్, ఆటగాడిగా ఓర్పు అత్యంత కీలకమని ధోనీ నాకిచ్చే సలహా. ప్రశాంతంగా ఉంటూ 100 శాతం ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నించాలని చెబుతుంటాడు. నేనెప్పుడూ ధోనీతో నా రికార్డుల విషయాన్ని పోల్చుకోను. క్యాచ్‌లను అందుకోవడం మ్యాచ్‌కు అత్యంత కీలకం. దాని గురించి మరీ ఎక్కువగా ఆలోచించను'' అని పంత్ తెలిపాడు.

గణాంకాలు ఇలా..

ధోనీ టెస్టు కెరీర్‌లో 90 మ్యాచ్‌లు ఆడాడు. మొత్తం 256 క్యాచ్‌లు, 38 స్టంపింగ్స్ చేశాడు. వన్డేల్లో 350 మ్యాచుల్లో 321 క్యాచ్‌లు, 123 స్టంపౌట్‌లు ఉన్నాయి. 98 టీ20లు ఆడిన ధోనీ.. 57 క్యాచ్‌లు అందుకొన్నాడు. 34 స్టంపింగ్స్ చేశాడు. రిషభ్ పంత్ విషయానికొస్తే.. 43 టెస్టుల్లో 149 క్యాచ్‌లు, 15 స్టంపింగ్స్ చేశాడు. ఇక 31 వన్డేల్లో 27 క్యాచ్‌లను పట్టాడు. ఒక్క స్టంపింగ్స్ మాత్రమే చేశాడు. ఇక 76 టీ20ల్లో 38 క్యాచ్‌లు, 11 స్టంపౌట్స్ అతడి ఖాతాలో ఉన్నాయి.




# ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27.. టీమ్ఇండియా షెడ్యూల్ ఇదే

వరుసగా మూడోసారి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ (కు చేరాలకున్న టీమ్ఇండియాకు కంగారులు షాకిచ్చారు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సిరీస్‌ను భారత్ 1-3తో చేజార్చుకుంది. దీంతో టీమ్ఇండియా (%ముఎ ×అఒఋ%) 2023-25 డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు నుంచి అధికారికంగా నిష్క్రమించగా.. ఆస్ట్రేలియా తుది పోరుకు అర్హత సాధించింది. జూన్ 11 నుంచి ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ మైదానంలో దక్షిణాఫ్రికా, ఆసీస్ మధ్య ఫైనల్ జరగనుంది.

ఇక, ఈ ఏడాది జూన్‌లోనే ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ 2025-27 ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో వచ్చే డబ్ల్యూటీసీలో టీమ్ఇండియా మ్యాచ్‌ల షెడ్యూల్ వివరాలు బయటికి వచ్చాయి. ఇందులో భారత్ మొత్తం 18 టెస్టులు ఆడనుంది. స్వదేశంలో 9, విదేశీ గడ్డపై 9 టెస్టుల్లో తలపడనుంది. ఇంగ్లాండ్‌తో 5, వెస్టిండీస్‌తో 2, సౌతాఫ్రికాతో 2, శ్రీలంకతో 2, న్యూజిలాండ్‌తో 2, ఆస్ట్రేలియాతో 5 టెస్టులు ఆడనుంది. ఈ ఏడాది జూన్‌లో ఇంగ్లాండ్ పర్యటనతో టీమ్ఇండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ మొదలవుతుంది. 2027 జనవరి-ఫిబ్రవరిలో స్వదేశంలో జరిగే బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్‌తో భారత జట్టు మ్యాచ్‌లు ముగుస్తాయి.

డబ్ల్యూటీసీ 2025-27.. టీమ్ఇండియా షెడ్యూల్

టీమ్ఇండియా ఇంగ్లాండ్ టూర్: 5 టెస్టులు, జూన్-ఆగస్టు 2025

వెస్టిండీస్ భారత పర్యటన: 2 టెస్టులు, అక్టోబర్ 2025

దక్షిణాఫ్రికా భారత పర్యటన: 2 టెస్టులు, నవంబర్-డిసెంబర్ 2025

టీమ్ఇండియా శ్రీలంక టూర్: 2 టెస్టులు, ఆగస్టు 2026

టీమ్ఇండియా న్యూజిలాండ్ టూర్ : 2 టెస్టులు, అక్టోబర్-డిసెంబర్ 2026

ఆస్ట్రేలియా భారత పర్యటన: 5 టెస్టులు, జనవరి-ఫిబ్రవరి 2027




# ఐర్లాండ్‌తో వన్డే సిరీస్.. హర్మన్‌కు రెస్ట్.. భారత కెప్టెన్‌గా స్మృతి మంధాన

స్వదేశంలో ఐర్లాండ్‌తో ( భారత మహిళా జట్టు మూడు వన్డేల సిరీస్‌ను ఆడనుంది. రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా మైదానం వేదికగా ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈక్రమంలో మహిళా జట్టు సెలక్షన్ కమిటీ స్క్వాడ్‌ను ప్రకటించింది. రెగ్యులర్ సారథి హర్మన్ ప్రీత్ కౌర్, ఫాస్ట్ బౌలర్ రేణుకాసింగ్‌కు మేనేజ్‌మెంట్ విశ్రాంతి ఇచ్చింది. దీంతో జట్టు పగ్గాలను స్మృతి మంధాన (%ూఎతీఙఅ మీఱఅస్త్రుఱఖ%)కు అప్పగించింది. దీప్తి శర్మను వైస్ కెప్టెన్‌గా నియమించింది. 15 మందితో కూడిన స్క్వాడ్‌ను సెలక్షన్ కమిటీ వెల్లడించింది. ఐర్లాండ్ ఇప్పటికే తన జట్టును ప్రకటించింది.

స్క్వాడ్‌లు ఇవే..

భారత్: స్మృతి మంధాన (కెప్టెన్), దీప్తి శర్మ (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, ఉమా ఛెత్రీ (వికెట్ కీపర్), రిచా ఘోష్ (వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, రాఘ్వి బిస్త్, ప్రియా మిశ్రా, తనుజా కాన్వెర్, టిటాస్ సధు, సైమా ఠాకూర్, సయాలి సత్ఘరె

ఐర్లాండ్: గాబీ లూయిస్ (కెప్టెన్), అవా కానింగ్, క్రిస్టినా కౌల్టర్ రీల్లే, అలానా డాల్జెల్, జార్జినా డెంప్సే, సారా ఫోర్బ్స్, జొన్నా లాగ్హరన్, ఏమీ మగైరె, లీహ్ పాల్, ఓర్లా ప్రెండరెగస్ట్, ఉనా రేమండ్, ఫ్రెయా సర్గెట్, రెబెక్కా స్టాకెల్

ఎప్పుడంటే?

తొలి వన్డే: జనవరి 10, ఉదయం 11 గంటలకు

రెండో వన్డే: జనవరి 12, ఉదయం 11 గంటలకు

మూడో వన్డే: జనవరి 15, ఉదయం 11 గంటలకు

# బుమ్రానే అత్యంత క్లిష్టమైన బౌలర్.. మాకు పీడకల మిగిల్చేవాడే: ఖవాజా

ఐదు టెస్టుల బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో ( భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా 32 వికెట్లు తీశాడు. అయితే, సిడ్నీ టెస్టు వేదికగా ఆఖరి మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం బౌలింగ్ చేయలేదు. వెన్ను నొప్పి కారణంగా బుమ్రా (%జీఱంజూతీఙ దీబఎతీఱష్ట్ర%) డగౌట్‌కే పరిమితమయ్యాడు. దీంతో భారత్ నిర్దేశించిన 162 పరుగుల టార్గెట్‌కు ఆసీస్ 4 వికెట్లను కోల్పోయింది. ప్రసిద్ధ్ కృష్ణ 3, సిరాజ్ ఒక వికెట్ తీశారు. బుమ్రా లేకపోవడంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశారు. మొదటి నాలుగు టెస్టుల్లో ఇబ్బందిపడిన ఉస్మాన్ ఖవాజా కూడా సిడ్నీ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 41 పరుగులు చేశాడు. బుమ్రా బౌలింగ్ చేయడం లేదని తెలిసి తమ జట్టు సంతోషపడిందని ఇప్పటికే ట్రావిస్ హెడ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఖవాజా కూడా బుమ్రా ఉండుంటే తమకు పీడకల మిగిల్చేవాడేనని వ్యాఖ్యానించాడు.

"నేను ఈ సిరీస్‌లో ఒక్కసారి మినహా బుమ్రా బౌలింగ్‌లోనే ఔటయ్యా. అదెంతో సిగ్గుగా అనిపించింది. అయితే, కీలకమైన ఐదో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్‌కు రాలేదు. అందుకు దేవుడికి ధన్యవాదాలు చెబుతాం. ఒకవేళ అతడు బౌలింగ్‌కు వచ్చి ఉంటే మాకు పీడకలే మిగిల్చేవాడు. సిడ్నీ పిచ్ మీద బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కోవడం అత్యంత ప్రమాదకరం. అతడు మైదానంలో లేకపోవడంతో.. 'హమ్మయ్య.. మనకు అవకాశాలు ఉన్నాయి' అని అనుకున్నాం. నేను ఇప్పటివరకు ఎదుర్కొన్న బౌలర్లలో బుమ్రానే అత్యంత కఠినమైన పేసర్'' అని ఖవాజా వెల్లడించాడు.

తొమ్మిదిసార్లు అతడికే వికెట్..

జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌కు వచ్చాడంటే ఎంతటి బ్యాటర్‌కైనా



వణుకు పుట్టాల్సిందే. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో ఐదు టెస్టుల్లో ఉస్మాన్ ఖవాజా 10 ఇన్నింగ్స్‌లు ఆడాడు. అందులో తొమ్మిదిసార్లు బుమ్రా (%దీబఎతీఱష్ట్ర%) బౌలింగ్‌లోనే ఔట్ కావడం గమనార్హం. ఆ పదోసారి కూడా బుమ్రా బౌలింగ్ చేయకపోవడంతోనే.. సిరాజ్‌కు దొరికిపోయాడు. ఈ సిరీస్‌లో ఖవాజా 20.44 సగటుతో 184 పరుగులు మాత్రమే చేశాడు.

ఇంగ్లండ్‌తో సిరీస్.. బుమ్రాకు విశ్రాంతి?

ఇంగ్లండ్‌తో స్వదేశంలో భారత్ వన్డే, టీ20 సిరీస్‌ను ఆడనుంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ ఆడే వన్డే సిరీస్ అదే. వెన్ను నొప్పితో బాధపడుతున్న బుమ్రాకు విశ్రాంతి ఇచ్చేయోచనలో మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధమయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే, అతడి గాయం తీవ్రతపై బీసీసీఐ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.



# టెస్టుల్లో '2 టైర్' విధానం.. ఆ దిశగా ఐసీసీ ఛైర్మన్ జై షా అడుగులు

ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్యజరిగిన టెస్టు సిరీస్‌కు విపరీతమైన ప్రేక్షకాదరణ లభించింది. మెల్‌బోర్న్, సిడ్నీల్లో రికార్డు స్థాయిలో ఆటను మ్యాచ్‌ను వీక్షించేందుకు వచ్చారు. ఈ క్రమంలోనే భారత మాజీ క్రికెటర్ రవిశాస్త్రి టెస్టుల్లో 'రెండంచెల' విధానం తీసుకురావాలని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అత్యుత్తమ జట్లు తరచూ తలపడుతూ ఉండాలని.. అప్పుడు టెస్టులకు మరింత ఆదరణ దక్కడం ఖాయమని రవిశాస్త్రి వెల్లడించాడు. ఇప్పుడు ఐసీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జై షా కూడా ఈ విధానంపై ఆసక్తిగా ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ బోర్డులతో జైషా సమావేశం నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌గా ఇప్పుడున్న విధానంపై మాజీ క్రికెటర్లు పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్ని దేశాలు తక్కువ మ్యాచ్‌లు ఆడినా ఫైనల్‌కు వస్తున్నాయని.. అన్ని టీమ్‌లకు సమానంగా టెస్టులను నిర్వహించాలని సూచిస్తున్నారు.

ఏంటీ 2-టైర్ విధానం..

టూ-టైర్ విధానంలో (2 %ఱఅవతీ ఎవర్ జతీఱఎనెవ్%) ప్రదర్శనాపరంగా అత్యుత్తమ జట్లు భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్థాన్ తరచూ ఎక్కువ టెస్టులను ఆడాలి. ఇప్పుడు సంవత్సరానికి ఒక్కోసారి మాత్రమే తమ దేశాల్లో ప్రత్యర్థులతో తలపడుతున్నాయి. అలా కాకుండా తొలి దశలో ఈ ఆరేడు టీమ్‌లు ఒకదానితో మరొకటి ఎక్కువ మ్యాచ్‌లను ఆడతాయి. ఇక రెండో టైర్‌లో మిగిలిన టీమ్‌లు బంగ్లాదేశ్, వెస్టిండీస్, జింబాబ్వే, ఐర్లాండ్ వంటి టీమ్‌లు తమలో తాము తలపడాలి. ఇక్కడ అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఒకటి లేదా రెండు జట్లకు మాత్రమే టైర్ -1 విభాగంలో చోటు కల్పించే అవకాశం ఉంది.

ఇక మా మ్యాచ్‌లు ఎవరు చూస్తారు?

అయితే, టెస్టుల్లో టూ టైర్ విధానంపై 2016లోనే చిన్న జట్ల బోర్డుల నుంచి విముఖత వ్యక్తమైంది. ఇలా చేస్తే తమ క్రికెట్‌కు ఆదరణ తగ్గిపోతుందని.. పెద్ద జట్లతో ఆడినప్పుడే ప్రేక్షకులు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తారనేది ఆయా బోర్డుల వాదన. అప్పుడు బీసీసీఐ (%దీజజ×%) అధ్యక్షుడిగా ఉన్న అనురాగ్ ఠాకూర్ కూడా ఈ విధానాన్ని వ్యతిరేకించారు. "చిన్న దేశాల క్రికెట్‌ను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఆర్థికంగానూ వారికి చాలా నష్టం కలుగుతుంది. ఆయా జట్లను జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉందనేది బీసీసీఐ అభిప్రాయం. అందుకే, ఈ విధానంపై నిర్ణయం తీసుకొనే ముందు చిన్న జట్లను సంప్రదించాలి. వారికి నష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత ఐసీసీపై ఉంది'' అని ఠాకూర్ వెల్లడించారు. ఇప్పుడు ఐసీసీ ఛైర్మన్‌గా జైషా రావడంతో బీసీసీఐ ఎలాంటి అభ్యంతరాలు చెప్పకపోవచ్చని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఎస్‌బీఐ లఖ్‌పతి ఆర్‌డీ.. లక్ష కావాలంటే నెలకు ఎంత కట్టాలి?




డిపాజిట్లను పెంచుకోవడం కోసం ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా'హర్ ఘర్ లఖ్‌పతి' పేరిట రికరింగ్ డిపాజిట్ స్కీమ్‌ను తీసుకొచ్చింది. మీరు ఎంచుకున్న కాలవ్యవధికి నెలనెలా నిర్ణీత మొత్తం డిపాజిట్ చేసుకుంటూ వెళ్లాల్సిఉంటుంది. సాధారణంగా ఆర్‌డీ అనేది మనం కోరుకున్న మొత్తం రూ.500, రూ.1000.. ఇలా డిపాజిట్ చేసుకోవచ్చు. ఎస్‌బీఐ తీసుకొచ్చిన లఖ్‌పతి ఆర్‌డీ అందుకు భిన్నం. రూ.1 లక్ష - తదుపరి లక్ష హెచ్చింపుల్లో చేసే ప్రీకాలిక్యులేటెడ్ రికరింగ్ డిపాజిట్ ఇది. అంటే భవిష్యత్‌లో మీకు రూ.5 లక్షలు, రూ.10 లక్షలు.. ఇలా మీకు ఎంత అవసరం అన్న దానిబట్టి నెలనెలా చెల్లించాల్సి ఉంటుంది.

అర్హులు ఎవరు?

లఖ్‌పతి ఆర్‌డీ పథకాన్ని భారతీయ నివాసితులు వ్యక్తిగతంగా గానీ, జాయింట్‌గా గానీ తెరవొచ్చు.

10 ఏళ్లు పైబడిన మైనర్లు సైతం ఆర్‌డీని తెరవొచ్చు. లేదా తల్లిదండ్రులు/సంరక్షకులు వారి పేరు మీద ఓపెన్ చేయొచ్చు.

మూడేళ్ల నుంచి 10 ఏళ్ల కాలవ్యవధి ఉంటుంది.

నిర్ణీత కాలానికంటే ముందుగానే రూ.5 లక్షల్లోపు విత్‌డ్రా చేస్తే 0.50 శాతం (ప్రిన్సిపల్ అమౌంట్), రూ.5 లక్షలు పైబడి ఉంటే 1 శాతం పెనాల్టీ చెల్లించాలి.

సకాలంలో చెల్లించడంలో విఫలమైతే ప్రతీ రూ.100కు నెలకు రూ.1.50 చొప్పున పెనాల్టీ విధిస్తారు.

వరుసగా ఆరు నెలల పాటు ఇన్‌స్టాల్‌మెంట్లు చెల్లించకపోతే ఆ ఖాతాను మూసివేస్తారు. ఆ మొత్తాన్ని చందాదారుడి బ్యాంక్ అకౌంట్‌కు బదిలీ చేస్తారు.

ఎంత కట్టాలి? వడ్డీ ఎంత?

ఎస్‌బీఐ వెబ్‌సైట్ ప్రకారం.. రూ.లక్ష పొందాలంటే మూడేళ్ల కాలవ్యవధికి సాధారణ పౌరుడు రూ.2,500 చెల్లించాలి. అదే నాలుగేళ్లయితే నెలకు రూ.1810 చొప్పున చెల్లింపు చేస్తూ వెళ్లాల్సి ఉంటుంది. మూడేళ్లకు 6.75 శాతం చొప్పున వడ్డీ లభిస్తుంది. ఎంచుకున్న వ్యవధిని బట్టి వడ్డీ రేట్లలో మార్పు ఉంటుంది. అదే సీనియర్ సిటిజన్ అయితే మూడేళ్ల కాలానికి రూ.2,480 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. వీరికి 7.25 శాతం వడ్డీ చెల్లిస్తారు. అంటే 50 బేసిస్ పాయింట్లు అదనంగా లభిస్తుంది. ఎస్‌బీఐ ఉద్యగులకు మరో 50 బేసిస్ పాయింట్లు (7.75 శాతం) అదనపు వడ్డీ చెల్లిస్తారు.



# ముంచిన వైరస్ భయాలు.. 12 లక్షల కోట్లు ఆవిరి

దలాల్ స్ట్రీట్‌లో మరోసారి వైరస్ గుబులు మొదలైంది. దేశంలో హెచ్‌ఎంపీవీ కేసులు వెలుగు చూసిన వేళ సూచీలు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీలను పడేశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర పతనం అవ్వగా.. నిఫ్టీ 23,550 స్థాయికి చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర క్షీణించి రూ.439 లక్షల కోట్లకు చేరింది.

ఉదయం సెన్సెక్స్ 79,281.65 (క్రితం ముగింపు 79,223.11) పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఉదయం కాసేపు లాభనష్టాల మధ్య చలించింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారుల్లో హెచ్‌ఎంపీవీని గుర్తించినట్లు వార్తలు రావడంతో సూచీల పతనం ప్రారంభమైంది.అనంతరం భారీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 77,781.62 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1258.12 పాయింట్ల నష్టంతో 77,964.99 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 388.70 పాయింట్లు నష్టపోయి 23,616.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 3 పైసలు క్షీణించి 85.82గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో టైటాన్, సన్‌ఫార్మా షేర్లు మినహా మిగిలిన అన్ని కంపెనీల షేర్లూ నష్టాల్లో ముగిశాయి. టాటా స్టీల్, ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 76.30 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2645 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

కారణాలు ఇవే..

చైనాలో వెలుగుచూసిన హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు భారత్‌లోనూ నమోదుకావడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం ఫ్లాట్‌గా సూచీలు ప్రారంభం కాగా.. బెంగళూరులో 2, గుజరాత్‌లో ఒక కేసు నమోదైనట్లు వార్తలు రావడం కలకలం రేపింది. ఈ వార్తలు ప్రధానంగా సూచీలను పడేశాయి.

ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో చైనా సహా మరికొన్ని దేశాలపై టారిఫ్‌ల భయం వెంటాడుతోంది. దీంతో జపాన్ నిక్కీ, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్, ఐటీసీ, టాటా స్టీల్ వంటి అధిక వెయిటేజీ ఉన్న స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీల పతనానికి కారణమయ్యాయి.

దేశీయ ఈక్విటీ మార్కెట్లలో ఎఫ్‌ఐఐల అమ్మకాలు కొనసాగుతుండడం మన మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడికి కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.


# ఉద్యోగాల సృష్టికి సీఐఐ ఏడు సూత్రాల అజెండా

దిల్లీ: దేశంలో యువ జనాభాను సమర్థంగా వినియోగించడానికి, దేశ వృద్ధికి భారీ స్థాయిలో ఉద్యోగాల సృష్టి అవసరమని పరిశ్రమ సంఘం సీఐఐ పేర్కొంది. దేశ భౌగోళిక స్వరూపానికి అనుగుణంగా ఉద్యోగాల సృష్టికి 7 సూత్రాల అజెండాను సీఐఐ సూచించింది. సమీకృత జాతీయ ఉపాధి విధానం, కార్మిక ఆధారిత రంగాలకు తోడ్పాటు, అంతర్జాతీయ మొబిలిటీ అథారిటీ ఏర్పాటు వంటివి ఇందులో ఉన్నాయి. ఉద్యోగాల సృష్టి పెరగడానికి రాబోయే బడ్జెట్‌లో మరిన్ని నిర్ణయాలు తీసుకోవాలని సీఐఐ కోరింది. మనది ఒక యువ దేశమని, ఇక్కడ సగటు వయసు కేవలం 29 ఏళ్లని పేర్కొంది. 2050కు యువ జనాభాలోకి 13.3 కోట్ల మంది వచ్చిచేరనున్నట్లు గుర్తుచేసింది.

# మహా కుంభమేళాకు వెళ్తారా? కాశీని సైతం చూసొచ్చేలా IRCTC ప్యాకేజీ

పయాగ్‌రాజ్‌లో కన్నులపండువగా కొనసాగనున్న మహా కుంభమేళాకు వెళ్లాలనుకొంటున్నారా? అదే సమయంలో కాశీ విశ్వనాథుడిని దర్శనం చేసొచ్చేలా ఏదైనా టూర్ ప్యాకేజీ కోసం ఎదురు చూస్తున్నారా? జనవరి 14న మొదలై మొత్తంగా 45 రోజుల పాటు జరగనున్న ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు సికింద్రాబాద్ నుంచి వెళ్లే యాత్రికుల కోసం %×=జుజ% ప్రత్యేక టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. జనవరి 17, 19, 24, ఫిబ్రవరి 2, 7, 14, 16, 21వ తేదీల్లో ప్రారంభమయ్యే ఆధ్యాత్మిక యాత్రకు సంబంధించిన ప్యాకేజీ వివరాలివే..





ప్రయాణం కొనసాగుతుందిలా..

మొదటి రోజు ఉదయం 9:25 గంటలకు సికింద్రాబాద్ (దానాపూర్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నం: 12791) నుంచి యాత్ర ప్రారంభమవుతుంది. ఆ రాత్రంతా ప్రయాణం ఉంటుంది.

రెండో రోజు మధ్యాహ్నం 1.30గంటలకు వారణాసి చేరుకుంటారు. ముందుగా బుక్ చేసిన హోటల్‌కు చేరుకుంటారు. అదేరోజు సాయంత్రం గంగ హారతి చూస్తారు. రాత్రి భోజనం, బస అక్కడే.

మూడో రోజు ఉదయం అల్పాహారం తీసుకున్నాక వారణాసిలో ప్రసిద్ధ ఆలయాలను (కాశీ విశ్వనాథ ఆలయం, కాలభైరవ్ మందిర్, బిర్లా మందిర్ ) సందర్శించుకోవచ్చు. సాయంత్రం షాపింగ్, మీ వ్యక్తిగత పనులు చూసుకోవచ్చు. రాత్రి భోజనం, బస వారణాసిలోనే.

నాలుగో రోజు టిఫిన్ చేశాక ప్రయాగ్‌రాజ్ బయల్దేరుతారు. మధ్యాహ్నం ప్రయాగ్‌రాజ్ శివార్లలో మిమ్మల్ని వదిలి పెడతారు. అక్కడి నుంచి టెంట్ సిటీకి తీసుకెళ్తారు. ఇక 'మహాకుంభమేళా' టెంట్ సిటీలోనే రాత్రి భోజనం, బస ఉంటుంది.

ఐదో రోజు ఉదయం టిఫిన్ చేశాక చెక్ ఔట్ చేస్తారు. మీ లగేజీని లాకర్ రూమ్‌లో పెట్టేసి.. త్రివేణి సంగమం, కుంభమేళాలో మీరు వెళ్లి పాల్గొనవచ్చు. ఇక సాయంత్రం ప్రత్యేక వాహనాల్లో మిమ్మల్ని ప్రయాగ్‌రాజ్ జంక్షన్‌కు చేరుస్తారు. ఇక అదే రోజు రాత్రి 7.45గంటలకు సికింద్రాబాద్ (12792) ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కుతారు.

ఆరో రోజు రాత్రి 9.30గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటారు.

ఏయే స్టేషన్లలో ఎక్కొచ్చు?

సికింద్రాబాద్, కాజీపేట, మంచిర్యాల, పెద్దపల్లి, రామగుండం, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్షా, సేవాగ్రామ్, నాగ్‌పూర్ రైల్వే స్టేషన్లలో యాత్రికులు ఈ రైలు ఎక్కొచ్చు. యాత్ర ముగించుకున్నాక సికింద్రాబాద్‌లో దిగాల్సి ఉంటుంది. ఈ ట్రిప్ మొత్తం ఐదు రాత్రులు, ఆరు పగళ్లు కొనసాగుతుంది.

ఛార్జీలు ఇలా..

థర్డ్ ఏసీలో ఒక్కో ప్రయాణికుడికి సింగిల్ షేరింగ్‌లో రూ.48,730, ట్విన్ షేరింగ్‌కు రూ.31,610, ట్రిపుల్ షేరింగ్‌కు రూ.29,390 చెల్లించాల్సి ఉంటుంది. అలాగే, 5-11 ఏళ్ల చిన్నారులకు (విత్ బెడ్) రూ.22,890, విత్ అవుట్ బెడ్ అయితే రూ.14,650గా నిర్ణయించారు.

స్లీపర్ క్లాస్‌లో సింగిల్ షేరింగ్‌కు రూ.45,700, ట్విన్ షేరింగ్ రూ.28,570, ట్రిపుల్ షేరింగ్ రూ.26,360 చొప్పున ఉండగా.. 5-11 ఏళ్ల మధ్య చిన్నారులకు విత్ బెడ్‌తో రూ.19,860, అదే విత్ అవుట్ బెడ్ అయితే రూ.11,620 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.

ఇవి గుర్తుంచుకోండి..

ఎంచుకున్న ప్యాకేజీని బట్టి ఈ రైలులో థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్ ప్రయాణం ఉంటుంది.

ప్యాకేజీని బట్టి ప్రయాణానికి ఏసీ గదులు, ప్రత్యేక షేరింగ్ వాహనాలు ఏర్పాటు చేస్తారు.

మూడు రోజులు ఉదయం టిఫిన్, రాత్రి భోజనం ఉంటుంది.

ప్రయాణ బీమా వర్తిస్తుంది.

పర్యటక ప్రదేశంలో ఎక్కడైనా ప్రవేశ రుసుములు ఉంటే యాత్రికులే చెల్లించుకోవాల్సి ఉంటుంది.

ప్యాకేజీకి సంబంధించిన మరిన్ని వివరాలు, బుకింగ్ కోసం ఈ ఐఆర్‌సీటీసీ లింక్ క్లిక్ చేయండి.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.




# పెళ్లికాని జంటలకు ఇకపై నో రూమ్.. ఓయో కొత్త చెక్-ఇన్ పాలసీ

ప్రముఖ హోటల్ అగ్రిగేటర్ ఓయోకీలక నిర్ణయం తీసుకుంది. కొత్త చెక్-ఇన్ పాలసీ తీసుకొచ్చింది. ఈ ఏడాదిలో అమల్లోకి వచ్చే కొత్త మార్గదర్శకాలు పరిచయం చేసింది. అందులో భాగంగా ఇకపై పెళ్లికాని జంటలు రూమ్ బుక్ చేసుకునేందుకు వీలుండదు. ఈ నిబంధనలు తొలుత మేరఠ్ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని కంపెనీ ఆదివారం వెల్లడించింది.

ఓయో సవరించిన పాలసీ ప్రకారం.. ఇకపై పెళ్లికాని జంటలకు రూమ్‌లు ఇవ్వరు. కొత్త చెక్-ఇన్ పాలసీ ఆధారంగా.. ఇకపై ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లోనైనా రూమ్ బుకింగ్ సమయంలో అన్ని జంటలు పెళ్లి చెల్లుబాటు అయ్యే రుజువును సమర్పించాల్సి ఉంటుంది. అంటే కచ్చితంగా పెళ్లిని నిర్ధరించే ఐడీ ప్రూఫ్ చూపించాల్సి ఉంటుంది. ఏదైనా సందర్భంలో ఇలాంటి బుకింగ్‌లను తిరస్కరించే విచక్షణాధికారాన్ని ఓయో తన భాగస్వామి హోటళ్లకు అందించింది. మేరఠ్‌లోని తన భాగస్వామ్య హోటళ్లలో తక్షణమే దీన్ని అమల్లోకి తీసుకురావాలని నిర్దేశించింది. గ్రౌండ్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా కంపెనీ దీన్ని మరిన్ని నగరాలకు విస్తరించే అవకాశం ఉందని సంబంధిత వ్యక్తులు తెలిపారు.

ఓయో సురక్షితమైన, బాధ్యతాయుతమైన ఆతిథ్య పద్ధతులను అమలు చేసేందుకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఓయో నార్త్ ఇండియా రీజియన్ హెడ్ పవాస్ శర్మ అన్నారు. కుటుంబాలు, విద్యార్థులు, ఒంటరిగా ప్రయాణం చేసేవారికి సురక్షితమైన వసతులు అందించే బ్రాండ్‌గా నిలవాలని ఓయో భావిస్తోంది. అందులో భాగంగానే తాజాగా కొత్త చెక్ -ఇన్ పాలసీ తీసుకొచ్చింది.

# సినిమాల్లోకి అకీరా.. రేణూ దేశాయ్ ఆసక్తికర కామెంట్



తన తనయుడు అకీరా నందన్ సినిమాల్లోకి రావడంపై నటి రేణూ దేశాయ్‌తాజాగా స్పందించారు. రాజమహేంద్రవరం వేదికగా జరిగిన ఓ ప్రెస్‌మీట్‌లో ఆవెం ఈ విషయంపై మాట్లాడారు. తన తనయుడి ఎంట్రీ కోసం తాను కూడా ఆశగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. "నేను ఎక్కడికి వెళ్లినా నాకు ఎదురయ్యే ప్రశ్న అకీరా ఎంట్రీ గురించే. అందరి కంటే ఎక్కువగా ఒక తల్లిగా నేను ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నా. కాకపోతే అది పూర్తిగా అతడి నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. తను ఎప్పుడు రావాలనుకుంటే అప్పుడు వస్తాడు" అని తెలిపారు.

సెకండ్ ఇన్నింగ్స్ ఎప్పుడు? అని విలేకరి ప్రశ్నించగా.. "నేను ఎన్నిసార్లు సెకండ్ ఇన్నింగ్స్ ఇవ్వాలి (నవ్వులు). ఇప్పటికే నాలుగైదుసార్లు సెకండ్ ఇన్నింగ్స్ అయిపోయింది. సినిమాల నుంచి చాలాకాలం బ్రేక్ తీసుకున్న తర్వాత 2017లో టీవీలో ఒక డ్యాన్స్ షోకు న్యాయ నిర్ణేతగా చేశా. ఆ తర్వాత టీవీ ఇండస్ట్రీలోనే కొన్ని వర్క్స్ చేశా. రెండేళ్ల క్రితం రవితేజతో ఒక సినిమా చేశా. మధ్యలో డైరెక్షన్ చేశా. ప్రస్తుతం నా చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. కాబట్టి నా వర్క్ అలా కొనసాగుతూనే ఉంది" అని ఆమె నవ్వుతూ బదులిచ్చారు.

రాజమహేంద్రవరం గురించి మాట్లాడుతూ.. "గోదావరి జిల్లాల్లో ఉన్నంత అద్భుతమైన లొకేషన్లు నేను ఎక్కడా చూడలేదు. విజయవాడ - రాజమహేంద్రవరం మధ్య పచ్చని పొలాలు చూసి నా మనసు ఆనందంతో నిండిపోయింది. ఇదొక స్వర్గం. ఈ ప్రాంతంలో ఉండటం ఒక వరం" అని అన్నారు. సినిమా షూటింగ్స్ ఈ ప్రాంతాల్లో జరగాలనే ప్రభుత్వ పెద్దల నిర్ణయానికి ఆమె మద్దతు తెలిపారు. దాదాపు 22 ఏళ్ల తర్వాత ఒక యాడ్ కోసం వర్క్ చేశానని అన్నారు. అందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. యాడ్స్‌లో భాగం కావడాన్ని తాను ఎంతగానో ఇష్టపడుతుంటానని చెప్పారు. సినిమాల్లోకి రావాలని తాను ఎప్పుడూ అనుకోలేదని ఇదంతా విధి రాత అని ఆమె చెప్పారు.

అకీరా ఎంట్రీ గురించి రేణూ దేశాయ్ స్పందించడం కొత్తేమీ కాదు. గతంలోనూ ఆమె ఇదే విషయాన్ని చెప్పారు. మరోవైపు, ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాలనే ఉద్దేశంతో అకీరా ఇప్పటికే న్యూయార్క్‌లోని ఫిల్మ్ స్కూల్‌లో శిక్షణ తీసుకుంటున్న విషయం తెలిసిందే. పియానో కూడా నేర్చుకున్నాడు.

# 'యానిమల్'.. అంగీకరించడానికి అదే కారణం: త్రిప్తి డిమ్రి



%ముంబయి: రణ్‌బీర్ కపూర్ రష్మిక జంటగా నటించిన చిత్రం 'యానిమల్' . ఇందులో జోయా పాత్రలో కనిపించి యువ హృదయాలను కొల్లగొట్టిన నటి త్రిప్తి డిమ్రి (. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. ఆరంభంలో అవకాశాల్లేక కన్నీళ్లు పెట్టుకున్న సందర్భాలు చాలానే ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. తనకు బిగ్గెస్ట్ సక్సెస్ అందించిన 'యానిమల్'లో భాగం కావడంపై ఆమె మాట్లాడారు.

"యానిమల్'ను స్త్రీ ద్వేష చిత్రంగా నేనెప్పుడూ చూడలేదు. సినిమాలకు అలాంటి ట్యాగ్స్ ఇవ్వను. 'కోలా', 'బుల్బుల్' చిత్రాలు చేస్తున్నప్పుడు వాటిని స్త్రీవాద చిత్రాలుగా భావించలేదు. ఆయా కథల్లోని పాత్రకు కనెక్ట్ అయి.. దర్శకులపై నమ్మకం ఉంచి వాటిని ఎంచుకుంటా. ఈ సినిమాలో ఆఫర్ రాగానే దర్శకుడు సందీప్‌ను కలిశా. ఆయన నాకు కథ గురించి ఎక్కువగా చెప్పలేదు. జోయా పాత్ర గురించే వివరించారు.

అప్పటివరకూ నేను కేవలం సున్నితమైన, పాజిటివ్ రోల్స్ మాత్రమే పోషించా. 'యానిమల్'లో నా పాత్ర ఇందుకు భిన్నమైంది. మనసులో మోసం చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ.. దయ, సానుభూతి కనిపించాలని దర్శకుడు చెప్పారు. అది నాకు సవాలుగా అనిపించింది. వెంటనే సినిమాకు ఓకే చెప్పాను" అని త్రిప్తి డిమ్రి తెలిపారు.

గతేడాది వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు త్రిప్తి డిమ్రి. విక్కీ కౌశల్‌తో ఆమె నటించిన 'బ్యాడ్‌న్యూస్' మిశ్రమ స్పందనలకు పరిమితమైంది. 'విక్కీ విద్యా కా వో వాలా వీడియో'లో రాజ్‌కుమార్ రావుకు ఆమె జోడీగా కనిపించారు. ప్రస్తుతం 'ధడక్ 2'లో యాక్ట్ చేస్తున్నారు.

# ధమ ధమ అదరగొట్టు



సినిమాకి కూర్పు: నవీన్ నూలి, ఛాయాగ్రహణం: శామ్‌దత్.

ఈ ఫిబ్రవరిలో 'తండేల్'తో థియేటర్లలో సందడి చేయనున్నారు నాగచైతన్య - సాయిపల్లవి. ఈ ఇద్దరూ జంటగా నటించిన ఈ చిత్రాన్ని చందూ మొండేటి తెరకెక్కించారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించారు. ఈ సినిమా ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ప్రచార పర్వంలో భాగంగా ఈ చిత్ర రెండో గీతాన్ని విడుదల చేశారు. "నమో నమః శివాయ.. ధమ ధమ ధం అదరగొట్టు.. ఢమరుకాన్ని దంచికొట్టు.. అష్ట దిక్కులు అదిరేటట్టు తాండవేశ్వరా.." అంటూ సాగిన ఈ శివ శక్తి గీతానికి దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చగా.. జొన్నవిత్తుల సాహిత్యమందించారు. అనురాగ్ కులకర్ణి, హరిప్రియ సంయుక్తంగా ఆలపించారు. శేఖర్ మాస్టర్ నృత్యరీతులు అందించారు. ఈ పాటను విజువల్‌గా తెరపైకి తీసుకొచ్చిన తీరు.. ఇందులో చైతూ, సాయిపల్లవి వేసిన స్టెప్పులు ఆకర్షణగా నిలిచాయి. "వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ప్రేమకథతో రూపొందిన చిత్రమిది. దేశభక్తి అంశాలకు ప్రాధాన్యత ఉంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ

# సంక్రాంతికి ప్రేమలో పడతారా ?



కథల ఎంపికలో ప్రత్యేకతను చూపించే కథానాయిక నిత్యామేనన్.. తమిళ కథానాయకుడు జయం రవితో కలిసి 'కాదలిక్క నేరమిల్లై' అనే సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రేమకథా చిత్రాన్ని కిరుతిగ ఉదయనిధి తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈ సినిమా పోస్టర్లకు, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా ఈ నెల 14న థియేటర్లలోకి రాబోతున్నట్లు తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది చిత్రబృందం. ''ఎంత వద్దనుకుంటే.. అంతగా ప్రేమలో పడతారు. మరి మీరు కూడా ఈ సంక్రాంతికి ప్రేమలో పడతారా? అయితే సిద్ధంగా ఉండండి" అని వ్యాఖ్యల్ని జోడించింది. రెడ్ జెయింట్ మూవీస్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రంలో యోగిబాబు, లాల్, వినయ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం నిత్య జాబితాలో 'ఇడ్లీ కడై', 'డియర్ ఎక్స్‌సెస్' సినిమాలున్నాయి.

# ఓ మెట్టు పైకి ఎక్కానని నేనెప్పుడూ అనుకోను

సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో వరుస విజయాలతో జోరు చూపిస్తున్నారు. 'ధమాకా', 'బలగం', 'మ్యాడ్', 'టిల్లు స్క్వేర్'.. ఇలా ఇటీవల ఆయన నుంచి వచ్చిన ప్రతి చిత్రం మ్యూజికల్ హిట్టే. ఇప్పుడాయన



నుంచి రానున్న కొత్త సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం'. వెంకటేశ్ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన చిత్రమిది. దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మించారు. ఈనెల 14న థియేటర్లలోకి వస్తోంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు భీమ్స్.

"ఈ సినిమాని నా జీవితంలో జరిగిన ఓ అద్భుతంగా భావిస్తా. నాకు 13ఏళ్ల క్రితం దర్శకుడు అనిల్ రావిపూడితో కలిసి 'పటాస్' చేసే అవకాశం వచ్చింది. కానీ, కొన్ని కారణాల వల్ల అది కుదర్లేదు. అప్పట్నుంచి అనిల్‌తో పని చేయాలని అనుకుంటూనే ఉన్నా. అది ఇన్నేళ్లకు 'సంక్రాంతికి వస్తున్నాం' ద్వారా నెరవేరడం.. అదీ వెంకటేశ్ నటించిన చిత్రం కావడం నాకెంతో ప్రత్యేకం. 'ధమాకా', 'బలగం', 'మ్యాడ్', 'టిల్లు స్క్వేర్'.. ఇలాంటి వరుస విజయాల తర్వాత నాకు వచ్చిన గొప్ప అవకాశమిది".

''కుటుంబమంతా కలిసి హాయిగా నవ్వుతూ చూసే సినిమా ఇది. కళ్లకు.. మనసుకు ఇబ్బంది కలిగించే అంశం దీంట్లో ఒక్కటీ కనిపించదు. ఆద్యంతం అలరించే చక్కటి కథతో.. ఎలాంటి అసభ్యతకు తావు లేకుండా చాలా ప్రశాంతంగా సాగిపోతుంది. అనిల్‌తో కలిసి పని చేయడమంటే.. ఒక ఊర్లో వందల మందితో కలిసి పని చేసినంత సందడిగా, సరదాగా ఉంటుంది. ఓ పనిని చాలా తేలికగా ఎలా చెయొచ్చు.. చాలా అర్థవంతమైన సాహిత్యాన్ని అత్యంత సరళమైన పదాల్లో ఎలా చక్కగా పొందుపరచవచ్చన్నది అనిల్ నుంచి నేర్చుకున్నా".

"ఈ సినిమాకి ముందు వెంకటేశ్‌ను నేను నేరుగా చూసింది కూడా లేదు. అలాంటిది ఆయన చిత్రానికి పని చేస్తున్నానని తెలియగానే చిన్నప్పటి నుంచి చూసిన తన సినిమాలు, పోస్టర్లు కళ్ల ముందు రీల్స్‌లా తిరిగాయి. ఈ చిత్ర విషయంలో నేనెప్పుడూ ఒత్తిడికి గురికాలేదు. అనిల్ రావిపూడి తనకి ఎం కావాలో చాలా స్పష్టంగా చెప్పారు. ఆయన వల్లే ఈ ఆల్బమ్ ఇంత అద్భుతంగా వచ్చింది".

"నేను స్వరపరిచిన పాటను హీరో వెంకటేశ్ స్వయంగా పాడటాన్ని ఓ సంగీత దర్శకుడిగా నాకు దక్కిన గొప్ప అవార్డుగా భావిస్తా. నిజానికి ఆయన పాడిన ఆ "బ్లాక్ బస్టర్ పొంగల్" పాట కోసం నేను తొలుత ఇద్దరు గాయకుల్ని అనుకున్నా. అయితే నేనీ పాటను కంపోజ్ చేయగానే అనిల్ రావిపూడి దీన్ని వెంకటేశ్‌కు పంపించారు. ఆయన అర్ధరాత్రి దాన్ని విని.. డ్యాన్స్ చేస్తూ చాలా ఎంజాయ్ చేశారట. ఆ మరుసటి రోజు ఉదయమే అనిల్‌కు ఫోన్ చేసి ఈ పాటను తానే స్వయంగా పాడాలనుకుంటున్నట్లు చెప్పారు.

# 'డాకు మహారాజ్'పై 'కలర్ ఫొటో' దర్శకుడి పోస్ట్



బాలకృష్ణ ( కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'డాకు మహారాజ్' ఇందులో కీలక పాత్ర పోషించారు 'కలర్ ఫొటో' ( దర్శకుడు సందీప్ రాజ్ (. ఈ విషయాన్ని తాజాగా ఆయన ఎక్స్ వేదికగా తెలియజేశారు. ట్రైలర్‌లో తాను కనిపించిన ఫ్రేమ్‌ను సోషల్‌మీడియాలో షేర్ చేసిన ఆయన ఆనందం వ్యక్తం చేశారు. చిత్రబృందానికి ధన్యవాదాలు చెప్పారు.

"విజయవాడకు చెందిన నేను.. స్కూల్ డేస్‌లో ఉన్నప్పటి నుంచి సినిమాల్లోకి రావాలని ఎన్నో కలలు కన్నాను. బాలయ్య బాబు సినిమాతో ఇప్పుడు నటుడిగా తెరంగేట్రం చేస్తున్నాను. ఎంతో సంతోషంగా ఉంది. నా కల సాకారమయ్యేందుకు సాయం చేసిన బాబీ అన్నకు ఎప్పుడూ రుణపడి ఉంటా. నిర్మాత నాగవంశీకి ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. దీనిపై దర్శకుడు హరీశ్ శంకర్ సరదాగా స్పందించారు. "బిగ్ ఫిల్మ్ కోసం ఫస్ట్ ఆడిషన్ చేసింది ఎవరు బాబు..? (నవ్వులు) సందీప్.. నీ విషయంలో చాలా సంతోషంగా ఉన్నా. అద్భుతమైన విజువల్స్‌తో బాబీ అదరగొట్టేశారు. నట సింహం బాలకృష్ణ ప్రదర్శన వేరే లెవల్. తమన్ బావా.. బాలయ్య అంటే నీకు పూనకాలు వచ్చేస్తాయి కదా'' అని పేర్కొన్నారు.

సుహాస్ హీరోగా నటించిన 'కలర్ ఫొటో'తో దర్శకుడిగా విజయాన్ని అందుకున్నారు సందీప్ రాజ్. ఉత్తమ తెలుగు చిత్రం విభాగంలో ఇది జాతీయ పురస్కారం సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. సందీప్ ప్రస్తుతం.. రాజీవ్ కనకాల తనయుడు రోషన్ హీరోగా 'మోగ్లీ' సినిమా తెరకెక్కిస్తున్నారు.

'డాకు మహారాజ్' విషయానికి వస్తే.. యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది సిద్ధమైంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు.

# అరటి పండుతో కలిపి ఈ ఆహార పదార్థాలను తీసుకోకండి

సూపర్ ఫ్రూట్‌గా పేరొందిన బనానా ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ ఫ్రూట్‌గా పోషకాల గనిగా ప్రజల మన్ననలు పొందింది. అరటి పండు ఫ్రూట్‌గా, కూరగాయగానూ, భోజనం వడ్డించే ఆకుగానూ పలు రకాలుగా సేవలు అందిస్తుంది. అరటి పండులో ఫైబర్, ప్రొటీన్, ఆరోగ్యకర కొవ్వులు, పలు అత్యవసర మినరల్స్, విటమిన్లు ఉంటాయి. అయితే జలుబు, దగ్గుతో బాధపడే వారు, మధుమేహులు అరటి పండు తీసుకోరాదని చెబుతుంటారు.



అయితే అరటి పండును సరైన మోతాదులో మితంగా, తగిన సమయంలో తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అరటి పండును కొన్ని ఆహార పదార్థాలతో కలిపి తీసుకోవడం మాత్రం సరైంది కాదని, అలాంటి అలవాట్లను వదులుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

బనానాను పాలతో కలిపి తీసుకోవడం మేలు చేయదని అరటి పండు సహజంగా ఆమ్లత్వంతో కూడినది కాగా, పాలు స్వీట్ అని ఈ రెండింటిని కలిపి తీసుకుంటే జీర్ణక్రియలో ఇబ్బందులు తలెత్తుతాయని ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ సూర్య భాగవతి తెలిపారు. ఇది సరైన కాంబినేషన్ కాదని పరస్పర విరుద్ధ ఆహారాలను ఒకేసారి కలిపి తీసుకోరాదని అన్నారు. అలాగే అరటి పండును రెడ్ మీట్‌తో పాటు తీసుకోరాదు.

అరటిలో జీర్ణక్రయి సాఫీగా సాగేలా చూసే ప్యూరిన్ ఉంటుందని అయితే రెడ్‌మీట్‌లో ఉండే అధిక ప్రొటీన్ జీర్ణక్రియను నెమ్మదింపచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. రెండూ పరస్పర విరుద్ధ స్వభావాలు కలిగిన ఆహారాలను ఒకేసారి తీసుకుంటే గ్యాస్ సమస్య తలెత్తే అవకాశం ఉంది. ఇక అరటిని బేక్డ్ గూడ్స్ జామ, నిమ్మ, దానిమ్మ, స్ట్రాబెర్రీస్ వంటి సిట్రస్ ఫ్రూట్స్‌తో కలిపి తీసుకోరాదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# చింతపండులో ఇన్ని ఔషధ గుణాలున్నాయా ?

చింతపండు లేని భారతీయ వంటకాల్ని ఊహించడం కష్టం. మనవైన షడ్రుచులలో చింతపండు పులుపునకు ప్రతీక. ఆ పులుపే దాని ఔషధ గుణాలకు కారణం కూడా. చింతపండులోని పైరాజిన్, లిమనీన్ లాంటి పదార్థాలకు అనేక ప్రత్యేకతలు..



మలేరియా: చింతపండు కషాయంతో మలేరియాను ఎదుర్కొనే విధానం సంప్రదాయ వైద్యంలో కనిపిస్తుంది.

పసరికలు: చింతాకులను మరిగించి, ఆ నీరు తాగితే పచ్చకామెర్లు దూరం అవుతాయని నమ్మకం.


మలబద్ధకం: ఈ సమస్యను సరిదిద్దే గుణం చింతపండులో అపారం. ఇది విరేచనకారిగా పనిచేసి కడుపును శుభ్రం చేస్తుంది.

కొలెస్ట్రాల్: చెడు కొవ్వును తగ్గించి, గుండెను పదిలంగా ఉంచే లక్షణం చింతపండుకు ఉంది.

క్యాన్సర్: చింతపండులోని యాంటీఆక్సిడెంట్స్ వల్ల క్యాన్సర్ కారకాలు వృద్ధి చెందవు. ఇంతేనా! చింతపండుతో ఇన్ఫెక్షన్లు దూరం అవుతాయి. ఊపిరి తిత్తులు, కళ్లు, చర్మం ఆరోగ్యంగా ఉంటాయి. నొప్పులు, జ్వరాల నుంచి ఉపశమనం లభిస్తుంది. మోతాదుకు మించకుండా, వంటలో భాగంగా వాడే కాస్తంత చింతపండు%ౌ% ఆరోగ్యపరమైన చింతలన్నిటినీ దూరం చేస్తుంది. కాకపోతే, వైద్యుల సలహా తప్పనిసరి.

# హెల్త్ రిజల్యూషన్స్ కొనసాగించాలంటే వీటిని పాటిస్తే మేలు

న్యూఢిల్లీ : బరువు తగ్గడం నుంచి ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండేందుకు ఏడాది పొడవునా యాక్షన్ ప్లాన్‌తో టార్గెట్ చేరుకోవాలని కొత్త ఏడాది మనలో చాలా మంది న్యూ ఇయర్ లక్ష్యాలుగా నిర్ధేశించుకుంటారు. ఓ వారం పదిరోజులు ఆ ప్రక్రియను ఉత్సాహంగా కొనసాగించి ఆపై క్రమంగా రొటీన్‌లో పడిపోయి ఆరోగ్య లక్ష్యాలను అటకెక్కిస్తుంటారు.



కొద్ది మంది మాత్రం తుదికంటూ ప్రయత్నాలను కొనసాగిస్తూ లక్ష్యాలను చేరుకుంటారు. న్యూ ఇయర్ రిజల్యూషన్స్‌లో ఆరోగ్య లక్ష్యాలే అధికంగా ఎంచుకుంటారని వీటిని చేరుకునేందుకు క్రమశిక్షణతో కూడిన కసరత్తు, మానసిక స్థైర్యం, తుదికంటూ కొనసాగించాలనే పట్టుదల కీలకమని ఫోర్టిస్ హాస్పిటల్స్‌కు చెందిన మెంటల్ హెల్త్, బిహేవియరల్ సైన్సెస్ అసోసియేట్ కన్సల్టెంట్ డాక్టర్ త్రిదీప్ చౌధరి పేర్కొన్నారు.

ఏడాది పొడవునా మీ లక్ష్యాలకు అనుగుణంగా ప్రస్థానం సాగేలా, హెల్త్ గేమ్ నిరంతరాయంగా కొనసాగేలా పలువురు న్యూట్రిషనిస్ట్‌లు, డైటీషియన్స్ టిప్స్ అందిస్తున్నారు. వ్యాయామం, పోషకాహారంతో కూడిన బ్యాలెన్స్డ్ ప్లాన్‌తో ముందుకెళ్లాలని వారు సూచిస్తున్నారు.

# చర్మానికి.. ఇదేం ఖర్మ?

చలికాలం చర్మం పగలడానికి బయటి వాతావరణం ఒక కారణమైతే, చలి కారణంగా తగినన్ని మంచినీళ్లు తీసుకోకపోవడం మరో కారణం. కాలంతో సంబంధం లేకుండా.. రోజూ తప్పకుండా రెండు లీటర్ల నీళ్లు తాగాల్సిందే. ముఖ్యంగా శరీరంలోంచి చెమట బయటికి పోకపోవడం వల్ల కూడా చర్మం రంగు తగ్గినట్టు కనిపిస్తుంది. చర్మ సంరక్షణలో విటమిన్–ఇ కీలకపాత్ర పోషిస్తుంది. బాదం గింజల్లో ఇది ఎక్కువగా ఉంటుంది. నానబెట్టి కానీ, నేరుగా కానీ రోజుకు పది గింజలు తింటే చర్మానికి కొత్త నిగారింపు వస్తుంది. చర్మం కాంతిమంతంగా కనిపించడానికి విటమిన్–డి కూడా తోడ్పడుతుంది. అందుకే, విటమిన్–డి ఫోర్టిఫైడ్ పాలు తాగాలి. అందులోని ప్రొటీన్ కూడా చర్మానికి మేలు చేస్తుంది. దాల్చిన చెక్కకు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు అపారం. పగిలిన చర్మం ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా ఇది కాపాడుతుంది. కాబట్టి, దాల్చిన చెక్క ముక్కను నీళ్లల్లో నానబెట్టి ఆ నీటిని తాగవచ్చు. మజ్జిగలో ఆ పొడి వేసుకునీ తాగొచ్చు.



గెనుసుగడ్డలోని బీటాకెరోటిన్ చర్మం దెబ్బతినకుండా కాపాడుతుంది, యవ్వనంగానూ ఉంచుతుంది. నారింజలో లభించే విటమిన్–సి చర్మంలోని కొలాజెన్‌ను పెంచి, సాగే గుణాన్ని పటిష్ఠం చేస్తుంది. సాల్మన్ చేప, వాల్‌నట్స్, గుమ్మడి, అవిసె గింజల్లో ఉండే ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాలు కూడా చర్మానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా అవిసె గింజలు నానబెట్టి తిన్నా, పొడి రూపంలో తీసుకున్నా చర్మానికి మెరుపు ఖాయం. ఆకుకూరల్లో విటమిన్–ఎతో పాటు ఇ, యాంటీ ఆక్సిడెంట్లు కూడా చర్మాన్ని తాజాగా ఉంచుతాయి. కూరగాయల్లో క్యారెట్, బీట్‌రూట్ ఈ కోవలోనివే. ద్రాక్షలాంటి పండ్లతో పాటు.. సపోట, స్ట్రాబెర్రీ, మల్‌బెర్రీ మంచి యాంటీ ఆక్సిడెంట్లు. చర్మానికి నిత్య యవ్వనాన్ని ఇవ్వడంతో పాటు.. తేమగా ఉంచేందుకు సాయపడతాయి. కాబట్టి చర్మ సమస్యల్ని నిర్లక్ష్యం చేయొద్దు.

# మా బాబు ఆరేండ్లు వచ్చినా ఇంకా పొట్టిగానే ఉన్నాడు.. ఇదేమైనా లోపమా ?

మా బాబు వయసు ఆరేండ్లు. మిగిలిన పిల్లలతో పోలిస్తే చాలా పొట్టిగా ఉంటాడు. మా వైపు కానీ, మా వారి వైపు కానీ అందరూ పొడుగే. ఆ ఒక్క లోపం మినహా, బాబు చురుగ్గానే ఉంటాడు. ఇదేమైనా లోపమా? దీనివల్ల భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉంటాయి?



పిల్లలు పొట్టిగా ఉండటానికి కారణాలు అనేకం. కొంతమంది జన్మతః పొట్టిగానే పుడతారు. అదే క్రమంలో పెరుగుతూ పోతారు. పుట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు తన ఎత్తు, బరువు మొదలైన 'గ్రాఫ్ చార్ట్' బాగానే ఉంటే.. ఆందోళన చెందాల్సిన పన్లేదు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల వల్ల కూడా పిల్లల్లో ఎదుగుదల లోపిస్తుంది. పిట్యూటరీ, థైరాయిడ్ గ్రంథి లోపాలు, జన్యుపరమైన పరిమితుల వల్ల ఇలా జరగొచ్చు. గుండె సమస్యలు, పేగుల రుగ్మతలు కూడా ఎదుగుదలను నిరోధిస్తాయి.

సాధారణంగా తల్లిదండ్రుల ఎత్తును బట్టి పిల్లల సగటు ఎత్తును నిర్ధారిస్తాం. దీన్నే మిడ్ పేరెంటల్ రేంజ్ అంటారు. కొన్నిసార్లు పిల్లలు మొదట్లో పొట్టిగానే ఉన్నా ఆ తర్వాత వేగంగా పెరుగుతారు. ఈ క్రమాన్ని కాన్‌స్టిట్యూషనల్ డిలేగా వ్యవహరిస్తారు. సమగ్ర పరీక్షల తర్వాతే ఈ సమస్యకు కారణం తెలుస్తుంది. ఒకసారి పీడియాట్రిక్ ఎండోక్రైనాలజిస్ట్‌ను సంప్రదించడం ఉత్తమం. పొడుగ్గా లేకపోవడం పెద్ద లోపమేం కాదు, కాకపోతే పిల్లల ఆత్మవిశ్వాసాన్ని కొంత దెబ్బతీస్తుంది.

# ఈ సీజన్‌లో ఇమ్యూనిటీ మెరుగుపడాలంటే..!

న్యూఢిల్లీ : శీతల గాలులతో దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలిపులి పంజాకు ప్రజలు వణుకుతున్నారు. వింటర్‌లో చలి వాతావరణానికి తోడు వైరల్ ఇన్ఫెక్షన్లు, జ్వరం, దగ్గు, జలుబు వెంటాడుతున్నాయి. ఈ సీజన్‌లో ఆరోగ్యంగా ఉండేందుకు రోగనిరోధక వ్యవస్థ బలోపేతంగా ఉండేలా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



ఈ సీజన్‌లో చలికి తోడు కాలుష్యం ఇమ్యూనిటీని దెబ్బతీయడం ద్వారా పలు ఇన్ఫెక్షన్లతో పాటు శ్వాసకోశ వ్యాధుల ముప్పును పెంచుతుంది. ఈ సీజన్‌లో రోగనిరోధక వ్యవస్థ బలోపేతం కోసం పండ్లు, కూరగాయలు, విటమిన్స్, మినరల్స్‌తో కూడిన సమతులాహారం తీసుకోవాలి. విటమిన్ సీ, జింక్, ఐరన్‌తో కూడిన ఆహారాలు మన రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తాయి.

ఇక ఈ సీజన్‌లో పోషకాలను శరీరంలోని కణాలకు చేరవేసి, వ్యర్థాలను బయటకు పంపే వ్యవస్థ సవ్యంగా పనిచేయాలంటే తరచూ తగినంత నీరు తీసుకోవాలి. డీహైడ్రేషన్‌కు గురిచేసే మద్యాన్ని మితంగా తీసుకుంటూ రోజుకు కనీసం 2 లీటర్లు పైగా నీటిని తీసుకోవాలి. ఇక వింటర్‌లో ఇమ్యూనిటీ మెరుగుపడాలంటే ఈ జాగ్రత్తలు పాటించాలి

# పాల ఉత్పత్తులతో కడుపుబ్బరం : ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే..!

న్యూఢిల్లీ : పాలు, పాల ఉత్పత్తులు తీసుకునే కొందరిలో ముఖ్యంగా లాక్టోజ్ పడనివారిలో వీటిని తీసుకున్న వెంటనే కడుపుబ్బరం, వికారం వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. పాలు, పాల ఉత్పత్తులు తీసుకోవడం వల్ల కడుపుబ్బరం వంటి సమస్యలు ఎందుకు తలెత్తుతాయి, వాటి నుంచి ఎలా బయటపడవచ్చనే అంశాలను న్యూట్రిషనిస్ట్ అంజలి ముఖర్జీ వివరించారు.

పాల ఉత్పత్తులతో కడుపుబ్బరం వంటి సమస్యలు తలెత్తే వారు ఆహారం నుంచి డైరీ ఉత్పత్తులను తగ్గించడం లేదా పూర్తిగా మానివేయడం మేలని అంజలి సూచిస్తున్నారు. బాదం పాలు, సోయా పాలు, ఓట్ మిల్క్ వంటి లాక్టోజ్ రహిత పాలను తీసుకోవచ్చని చెబుతున్నారు. యోగర్ట్ వంటి పులిసిన పాల ఉత్పత్తులు, తక్కువ లాక్టోజ్ ఉండే వెన్న వంటి పదార్థాలను తీసుకోవచ్చని, వీటిలో ప్రొబయాటిక్స్ ఆరోగ్యానికి మేలు చేస్తాయని, జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూస్తాయని చెప్పారు.

లాక్టోజ్ పడనివారు డైరీ ఉత్పత్తులను తీసుకునేముందు లాక్టోజ్ సప్లిమెంట్స్ తీసుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయి. లాక్టోజ్ సరిపడకపోవడంతో అంతగా బాధపడని వారు తమ ఆహారంలో పరిమితంగా మిల్క్, డైరీ ఉత్పత్తులను మెల్లిగా తీసుకోవడం ప్రారంభించాలి. శరీరం ఈ ఆహారానికి అలవాటు పడేలా చేస్తే కడుపుబ్బరం, వికారం వంటి సమస్యలను అధిగమించవచ్చు.



Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy